ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
16
శుక్రవారం 25 ఆగస్టు 2017



ప్రైవేటు విద్యా సంస్థల యజమానులు, టీచర్ల మహా ర్యాలీ

- విద్యా సంస్థల బంద్ సక్సెస్
- తమ సంస్థల మనుగడకు భంగం కలిగిస్తున్నారంటూ ఆందోళన

■16లో..

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా..

- నేడు వినాయకచవితి
- ముస్తాబైన మండపాలు.. పందిళ్లు
- కొండెక్కిన పూజా సామగ్రి
- అరటి పండ్లు డజను రూ.100
- పత్రి.. ఫలం.. పది నుంచి రూ.50

వినాయక చవితి వేడుకలకు సర్వం సిద్ధమైంది. పూజా సామగ్రితో మార్కెట్లన్నీ కళకళలాడాయి. వ్యాపారులు వీలైనంత వరకూ ధరలను పెంచి అమ్మడంతో జనం గగ్గోలు పెట్టారు.



పాలకొల్లులో రెల్లి యువజన సేన ఆధ్వర్యంలో 54 అడుగుల వరపుత్ర గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ఇదే అతి పెద్ద విగ్రహమని నిర్వాహకులు చెబుతున్నారు.

అలాగే పట్టణంలోని వినాయక యూత్ ఆధ్వర్యంలో 27 అడుగుల మరో భారీ విగ్రహాన్ని నెలకొల్పారు.

పనులు బాగున్నాయ్..

- 11 మంది బృందం సభ్యుల పర్యటన
- 2 గంటలపాటు నిర్మాణ పనుల పరిశీలన
- 4 గంటలపాటు సుదీర్ఘంగా సమీక్ష
- ఇంజనీరింగ్ సిబ్బంది కొరత.. పనుల తీరు.. పునరావాసంపై చర్చ

కానీ.. వేగం పెంచాలి : పోలవరం ప్రాజెక్టు అథారిటీ కమిటీ

‘పోలవరం ప్రాజెక్టు పనులు సంతృప్తికరంగానే సాగుతున్నాయి. కాని వేగం పెంచాలి. పనుల తీరును బట్టి కాలానుగుణంగా నిధులు విడుదల చేస్తాం. ఈ వారంలోనే వెయ్యి కోట్లు విడుదలైంది. పనుల ఖర్చుకు సంబంధించిన బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం సీబీఏ ద్వారా కేంద్రానికి అందించిన వెంటనే నిధులు మంజూరవుతాయి. మా వద్ద ఏ విధమైన బిల్లులు పెండింగ్‌లో లేవు. అటవీ శాఖపై తరచూ వస్తున్న కేసులపై కేంద్రం సుదీర్ఘ ఆలోచన చేస్తోంది. కేసులు వేయకుండా ఓ నిర్ణయం తీసుకోనుంది.

-: అథారిటీ కమిటీ కమిషనర్ కె.వహరా

(పోలవరం):

◆ ప్రధాన వార్త మెయిన్‌లో.. వివరాలు 15లో



పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అథారిటీ కమిటీ సభ్యులు.. వారికి వివరిస్తున్న కలెక్టర్ కె.భాస్కర్

కాస్త కునుకు తీసే సరికి..

- విశాఖ నుంచి విజయవాడ బస్సులో వెళుతుండగా రూ.40 లక్షల విలువైన బంగారు ఆభరణాలు అపహరణ

■7లో..

ఇంటివారవుదాం

- ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ బీఎల్‌సీలో జిల్లాకు 4,763 ఇళ్లు మంజూరు
- ఏలూరు నగరం సహా ఏడు మునిసిపాలిటీలకు కేటాయింపులు
- మొదలైన లబ్ధిదారుల ఎంపిక
- ఇతర పథకాల్లో చురుగ్గా సాగుతున్న ఇళ్ల నిర్మాణాలు

(ఏలూరు సిటీ):
సొంతింటి కల నెరవేర్చుకునే సమయమిది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గృహ నిర్మాణ పథకాలకు సంబంధించి జిల్లాకు భారీగా కేటాయింపులు చేశారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ బీఎల్‌సీలో 4,763 గృహాలను మంజూరు చేసి లబ్ధిదారుల ఎంపికకు శ్రీకారం చుట్టారు. అలాగే మిగిలిన పథకాలకు సంబంధించిన ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అలాగే గ్రూప్ హౌస్‌ల లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది. వివరాలు 15లో



నీటి విడుదల

ఉభయ గోదావరి జిల్లాలోని మూడు డెల్టాలకు

	క్యూసెక్కుల్లో..
పశ్చిమ డెల్టాకు	4000
సెంట్రల్ డెల్టాకు	2100
తూర్పు డెల్టాకు	4100
సముద్రంలోకి విడుదల చేసిన నీరు :	
2లక్షల 3వేల 540 క్యూసెక్కులు	

పశ్చిమ డెల్టాలోని ప్రధాన కాల్వలు

	క్యూసెక్కుల్లో..
జీవన్నీ కెనాల్‌కు	489
నరసాపురం కెనాల్‌కు	1534
ఉండి కెనాల్‌కు	997
ఏలూరు కెనాల్‌కు	693
అత్తిలి కెనాల్‌కు	239

ప్రాజెక్టు సమాచారం



- నిడదవోలు

పట్టిసీమ ద్వారా 8,150 క్యూసెక్కులు కృష్ణాకు..

పోలవరం : పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి బుధవారం 23 మోటార్ల ద్వారా 8,150 క్యూసెక్కుల గోదావరి జలాలను కుడి కాలువలోకి ఎత్తిపోశారు. పట్టిసీమ పథకం నుంచి ఇటుకల కోట వద్ద ఉన్న డెలివరీ చానల్ ద్వారా ఈ నీటిని కుడి కాలువ ద్వారా కృష్ణా డెల్టాకు తరలించారు. అయితే 24మోటార్లు ఉండగా ఒక మోటార్ బుధవారం చిన్న సాంకేతిక సమస్య కారణంగా నిలిచిపోయింది. దాంతో 23 పంపులు మాత్రమే పని చేశాయి.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

ముఖ్యమంత్రి అర్బన్ హెల్త్ సెంటర్లలో

మెరుగైన వైద్య సేవలు

ఐఎంఏ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మద్దేశ్వరరావు



అర్బన్ హెల్త్ సెంటర్స్. ఇది గత చరిత్ర. అవే ఇప్పుడు ముఖ్యమంత్రి అర్బన్ హెల్త్ సెంటర్లుగా రూపాంతరం చెందాయి. అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం అపోలో ఆసుపత్రుల యాజమాన్యాలకు ఈ హెల్త్ సెంటర్లను అప్పగించాయి. ఇప్పుడు వీటిలో అందిస్తున్న వైద్య సేవలు.. సీనియర్ వైద్య అధికారి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డాక్టర్ మద్దేశ్వరరావు మాటల్లో...

● ఈ సెంటర్‌లలో అందే వైద్య సౌకర్యాలు..?

అన్ని వర్గాల ప్రజలు, పురుషులు, మహిళలు వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం. మొదటిసారి రోగి వచ్చినప్పుడు డేటా అంతా కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తాం. రోగి లక్షణాలు, ఏవేమి మందులు వాడారు, ఏవేమి మందులు వాడుతున్నారనే వివరాలు పొందుపరుస్తాం. దీంతో ఆ రోగి ఎప్పుడు ఆస్పత్రికి వచ్చినా మెరుగైన సేవలు అందించడానికి వీలు కలుగుతుంది.

● రక్త మల మూత్ర పరీక్షల కోసం ల్యాబ్‌లు ఉన్నాయా..?

జిల్లాలో ఉన్న 19 ముఖ్యమంత్రి అర్బన్ హెల్త్ సెంటర్లలో అత్యాధుని ల్యాబ్‌లు ఉన్నాయి. వీటిలో 80 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. ల్యాబ్‌లో పరీక్షల నిర్వహణకు ఎల్లప్పుడూ టెక్నీషియన్ అందుబాటులో ఉంటారు. అన్ని రకాల రక్త పరీక్షలు మలమూత్ర పరీక్షలు నిర్వహిస్తాం. కిడ్నీ, లివర్, బీపీ, షుగర్, తదితర పరీక్షలు నిర్వహిస్తాం. పరీక్షల్లో తేలిన నివేదిక ప్రకారం వ్యాధి నిర్మూలనకు వీలు కలుగుతుంది.

● మందులు అందుబాటులో ఉన్నాయా..?

ఈ హెల్త్ సెంటర్లలో అపోలో యాజమాన్యం అన్నిరకాల వ్యాధులకు అత్యంత నాణ్యమైన మందులను అందుబాటులో ఉంచింది. హై క్వాలిటీ యాంటిబైటిక్స్ అన్ని రకాల ఇంజెక్షన్లు, కుక్కలు కరిచినప్పుడు ర్యాబిస్ వ్యాధి సోకకుండా ఇంజెక్షన్లు, పాముకాటుకు గురైన వారికి మందులు, ఇంజెక్షన్లు ఇస్తున్నాం.

● వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారా..?

గర్భిణులకు 12వారాలకు టీటీ మోతాదు, అనంతరం నాలుగు వారాలకు రెండో మోతాదు. పుట్టిన బిడ్డకు 24 గంటల్లోపు జీరో డోసు ఓపీవీ, బీసీజీ, హెపటైటస్-బీ వ్యాక్సిన్లు వేస్తున్నాం. ఆరు వారాలకు ఓపీవీ-1, రోటావైరస్ వ్యాక్సిన్-1, పెంటావలెంట్ వ్యాక్సిన్-1, ఐపివి-1 వ్యాక్సిన్లు ఇస్తాం.చిన్నారుల వ్యాక్సిన్లు, ఎంఆర్ వ్యాక్సిన్లు అందిస్తాం.

● అర్బన్ హెల్త్ సెంటర్లు పని చేసే సమయం..?

ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు పని చేస్తాయి. ఈ సమయంలో ఎంబీబీఎస్ చదివిన వైద్యనిపుణులు, ఏఎన్ఎంలు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు అందుబాటులో ఉంటారు.

- ఏలూరు టూటౌన్



వర్షాకాలం.. పశువులకు వ్యాధులు ప్రబలే కాలం. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటేనే వ్యాధులను అరికట్టగలం. అప్పుడే అధిక పాల ఉత్పత్తి సాధించగలం. దీంతో ముందస్తు టీకాలు వేసే దిశగా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. పశువులను పెంచే రైతన్నలకు పశు గ్రాసం, దాణా ఇవ్వడంతోపాటు సబ్సిడీతో చేయూతను ఇచ్చే దిశగా ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ముందడుగు వేస్తుంది. జిల్లాలో ఉన్న 6లక్షల పశువుల వివరాలు, పశువులకు అందే సేవలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు చేస్తున్నారు. అయితే వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలి.. **- భీమవరం రూరల్**

వానాకాలం.. వ్యాధుల కాలం..!

పాడి రైతులకు వైద్యుల హెచ్చరిక

పొంచి ఉన్న గాలికుంటు, పొదుగు వాపు

ముందస్తు నివారణకు నేటి నుంచి టీకాలు



వర్షాకాలం వచ్చిందంటే గాలికుంటు వ్యాధి పశువులకు రావడానికి సిద్ధంగా ఉన్నట్టే. వైరస్ ద్వారా వ్యాపించే ఈ వ్యాధి గాలిలో ఉన్న వైరస్‌తో పశువులకు సోకి పశువులు రోగాల బారిన పడేలా చేస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులకు 104నుంచి 106 వరకు జ్వరం రావడం, గిట్టలు మధ్యలో, దవడల మధ్యలో పుండ్లు ఏర్పడడం జరుగుతుంది. దానివల్ల పాల ఉత్పత్తి పడిపోతుంది. ఎద్దులు అయితే పని సామర్థ్యం కూడా తగ్గిపోతుంది.

వ్యాధి నివారణ ఇలా..

వ్యాధి సోకక ముందుగానే పశువులకు నివారణ టీకాలను వేయించాలి. ఈనెల 25 నుంచి సెప్టెంబరు 25వ తేదీ వరకు వ్యాధి నివారణ టీకాలను జిల్లా మొత్తం మీద వేయనున్నారు. గ్రామాల వారీగా పశువైద్యులు బృందాలుగా మారి రోజుకో గ్రామాన్ని ఎంచుకుని పశుశాలలకు వెళ్ళి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తారు.

వ్యాధి రాకుండా జాగ్రత్తలు..

గాలికుంటు వ్యాధి అన్నది వైరస్ ద్వారా వచ్చేది కావున ఒక పశువుకు గాలికుంటు వ్యాధి వస్తే వేరే పశువులను దూరంగా ఉంచాలి. గాలికుంటు వ్యాధి సోకిన పశువుకు దాణా వేసినా, పాలు తీసినా చేతులను పరిశుభ్రం చేసుకున్న తరువాత వేరే పశువుల వద్దకు వెళ్ళాలి.

పరిశుభ్రతతోనే పొదుగు వాపు నివారణ..

ఈ కాలంలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటాయి. అందువల్ల పొదుగు వాపు వ్యాధులు ఎక్కువగా వస్తాయి. వాటిని ముందస్తుగా నివారించాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి. ఎక్కడా రొచ్చుగా ఉన్న ప్రదేశాల్లో పశువులను ఉంచరాదు. పాలు తీసిన తరువాత పొదుగును అయోడిన్‌తో పరిశుభ్రంగా కడిగితే పొదుగు వ్యాధి దాదాపుగా సోకదు. చూడి పశువుకు బలమైన ఆహారం ఉలవలు, జొన్నలు పెట్టడం ద్వారా కూడా పొదుగు వాపు వ్యాధులు దరి చేరవు.

పాల ఉత్పత్తి పెంచడంలో ప్రభుత్వ ప్రోత్సాహం

పశువుల పెంపకం పెంచడంలోను, పాల ఉత్పత్తి పెరిగేలా చేయడంలోను ప్రభుత్వం పశు యజమానులకు ఎన్నో పథకాల ద్వారా ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ప్రధానంగా పచ్చి పశు గ్రాసానికి ప్రాధాన్యం ఇస్తూ గ్రామాల వారీగా ఊరూరా పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్షేత్రాల ద్వారా రైతులకు ఆదాయం రావడంతో పాటు ఆ రైతు పశుగ్రాసం అందుబాటులోకి తీసుకురావడం, చుట్టుపక్క ప్రాంతాల రైతులకు కూడా కేజీ పశుగ్రాసం రూపాయి చొప్పున విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

గత నెలలోనే ఊరూరా పశుగ్రాస క్షేత్రాల్లో జిల్లాలో 1000ఎకరాల వరకు ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అంటే రెండు, మూడు నెలల్లో పశుగ్రాసం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. దాంతో పాటు 70శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా కూడా కనుకుల గడ్డి పెంచేందుకు ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పథకాలన్నింటి ద్వారా పచ్చి పశుగ్రాసం అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

సబ్సిడీపై దాణా..

పాల ఉత్పత్తి పెరగడానికి పచ్చి పశుగ్రాసంతో పాటు దాణా ప్రధానం. అలాంటి దాణాను క్షీర సాగర పథకం ద్వారా సబ్సిడీపై ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. సుమారు రూ.2,300లు రైతు చెల్లిస్తే క్షీర సాగర పథకం ద్వారా 360కేజీల దాణాను రెండు నెలలకు 120కేజీల చొప్పున మూడు పర్యాయాలు అందిస్తారు. దాంతో పాటు 12 మినరల్ మిక్చర్ ప్యాకెట్లు, నట్టల నివారణ మందు, లివర్ మందును కూడా ఈ పథకంలో రైతులకు అందుతుంది. సునందిని పథకంలో లేగ దూడల పెంపకానికి రూ.1400 చెల్లిస్తే లేగదూడలకు సంబంధించిన 270కేజీల దాణాను ఆరు నెలలపాటు అందిస్తారు.

పశువులకు సబ్సిడీపై దాణా అందించినా, ఇతర వ్యాక్సిన్‌లు చేసినా వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. పశువుల వివరాలన్నీ యజమాని పేరుతో సహా ఆన్‌లైన్‌లో పొందుపరిచి ఉన్నాయి.

ఇన్‌చార్జిల పాలనలో పశు వైద్యశాలలు

పశువులకు పూర్తిస్థాయిలో అందని వైద్యం

ప్రభుత్వానికి నివేదించాం : పశు సంవర్ధక శాఖ జేడీ

తణుకు: గ్రామ స్థాయిలో పశువులకు వైద్యం అంతంత మాత్రంగానే ఉంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ పశు వైద్య శాలలకు వైద్యులు లేరు. దీంతో పశువైద్యం అందని ద్రాక్షలా మారింది. జిల్లావ్యాప్తంగా 105 ఆస్పత్రులు ఉన్నాయి. వాటిలో 74 ఆస్పత్రుల్లో వైద్యులు ఉన్నారు. 34 ఆస్పత్రులకు వైద్యులు లేరు. దీంతో ఇన్‌చార్జిలు పాలనలోనే ఆస్పత్రులు నిర్వహిస్తున్నారు. ఇన్‌చార్జిలుగా వ్యవహించే వైద్యులు రెండు ఆస్పత్రుల్లోనూ సేవలందిస్తున్నారు. దీంతో ఆయా ఆసుపత్రిలో ఉన్న పశువులకు వైద్యం చేయడంలో న్యాయం చేయలేకపోతున్నారు. అదీ కాకుండా ప్రతీ ఆస్పత్రిలోనూ వైద్యుల తరువాత ఉండే వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సుమారు 81 వెటర్నరీ అసిస్టెంట్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. పశువులను రక్షించడానికి రైతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుంది. క్షేత్ర స్థాయిలో అమలు చేయడానికి అవసరమైన వైద్యులు ఇతర సిబ్బంది కరువయ్యారు.

జిల్లా వ్యాప్తంగా ఆవులు, గేదెలు 8.5 లక్షలు ఉన్నాయి. వాటిలో పాలిచ్చే పశువులు 4 లక్షలు ఉన్నాయి. వర్షాకాలం కావడంతో పశువులకు వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని ప్రభుత్వాని కోరుతున్నారు.

వైద్యుల కొరత విషయాన్ని ప్రభుత్వానికి నివేదించాం..

వైద్యుల కొరతకు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక పంపించామని పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ విజయమోహన్ చెప్పారు. సిబ్బంది కొరతతో పక్క మండలంలో ఉన్న వైద్యులకు ఇన్‌చార్జిలుగా అప్ప గిస్తున్నాం. ప్రస్తుత సంవత్సరంలో వైద్యుల నియామకానికి చర్యలు చేపడతారని చూస్తున్నాం. నియామకాలు జరిగితే జిల్లాకు కొత్తగా సేకరించిన వైద్యులు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

వ్యాధులు సోకకుండా ఉంటేనే

మంచి పాల దిగుబడి

- పుండరీబాబు, మండల పశు వైద్యాధికారి



పాల ఉత్పత్తి పెరగాలంటే వ్యాధులు సోకకుండా చూసుకోవాలి. ఏదైనా వ్యాధి సోకితే పాల ఉత్పత్తి తగ్గుతుంది. వ్యాధిని నిర్మూలించినా పాల ఉత్పత్తి మాత్రం పెరగదు. అందువలన వ్యాధులు సోకకుండానే ముందస్తు వ్యాక్సిన్‌లు రైతులు పశువులకు వేయించాలి. పరిసరాలు పరిశుభ్రత పై దృష్టి పెట్టాలి. ఈనెల 25 నుంచి గాలికుంటు వ్యాధి వ్యాక్సిన్‌లు వేస్తున్నాం.

అధికారుల వీధి బాగోతం

◆ బాల కార్మిక వికాస సమితి రికార్డులు రోడ్డుపైకి విసిరేసిన కార్మిక శాఖ ◆ అధికారుల మధ్య సమన్వయలోపం

అధికారుల నిర్లక్ష్యానికి, బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట ఈ సంఘటన. ప్రభుత్వ రికార్డులు అధికారులు, సిబ్బంది రోడ్డుపైకి విసిరేశారు. రెండు రోజులుగా ప్రభుత్వ రికార్డులు తడుస్తుంటే అధికారుల తీరును ఏమనాలి. రికార్డుల్లో సమాచారం గల్లంతయితే ఎవరు జవాబుదారీ.. మరీ ఇంత నిర్లక్ష్యమా.. అంటూ ఈ సంఘటన ప్రత్యక్షంగా చూసిన స్థానికులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.. రోడ్డుకెక్కిన రికార్డుల బాల కార్మిక వికాస సమితికి చెందినవి. దీనికి చైర్మన్ సాక్షాత్తూ కలెక్టర్ గారే.. ఈ వీధి భాగోతం కలెక్టరేట్‌కు చేరిందో.. లేదో..!


రోడ్డుపై పడిఉన్న ఫైళ్లు, కంప్యూటర్, కుర్చీలు, బల్లలు

ఏలూరు టూటౌన్:

జిల్లా బాల కార్మిక వికాస సమితి విద్యా శాఖ ఆధీనంలో నడిచేది. అశోక్‌నగర్‌లోని అశోకవర్ధని మునిసిపల్ పాఠశాలలోని ఒక గదిలో సమితి కార్యకలాపాలు నిర్వహించేవారు. 2012లో బాల కార్మిక వికాస సమితిని కార్మిక శాఖకు అప్పగించి డీసీఎల్‌ను పీడీగా నియమించారు. దీనికి కలెక్టర్ చైర్మన్. కాగా సమితి కార్యకలాపాలు మునిసిపల్ పాఠశాల గది నుంచి కార్మిక శాఖ కార్యాలయానికి తరలించడంలో రికార్డులను తీసుకొచ్చారు. సంబంధిత ఫైళ్లు, కంప్యూటర్లను కార్మిక శాఖ సిబ్బంది బయటపడేశారు. ఫైళ్లు, కంప్యూటర్లు, కుర్చీలు, బల్లలు, బీరువా గురువారం వరకు వర్షానికి తడుస్తూనే ఉన్నాయి. రెండు రోజులుగా ప్రభుత్వ రికార్డులు రోడ్డుపై పడిఉండడం గమనార్హం.

2010, 2011, 2012 సంవత్సరాల్లో బాల కార్మిక వికాస సమితికి సుమారు రూ.49 లక్షల నిధులు వచ్చాయి. బాల కార్మికులను వెతికి పట్టుకువచ్చి వారిని పాఠశాలల్లో, వసతి గృహాల్లో చేర్చేందుకు వినియోగించాలి. ఆ నిధులు ఖర్చు చేసిన బాల కార్మిక వికాస సమితి ఫీల్డ్ ఆఫీసర్లు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు, సంబంధిత వివరాలు నమోదు చేయలేదు. కార్మిక శాఖ అధికారులు వివరాలు అడిగినా ఇప్పటివరకు సమర్పించలేదు. దీంతో 2015 నుంచి ఫీల్డు ఆఫీసర్ల గౌరవ వేతనం సైతం నిలుపుదల చేశారు. ఈ విషయమై హైకోర్టులో కేసు నడుస్తోంది. ఈనెల 23న వికాస సమితి సిబ్బంది దస్త్రాలను, ఫైళ్లు, కార్యాలయ సామగ్రి కార్మిక శాఖకు తీసుకువెళ్లడంతో ఇరు శాఖల సిబ్బంది వివాదాల నేపథ్యంలో రోడ్డుపై చేరాయి.

సమితి సిబ్బంది అవినీతికి పాల్పడ్డారు



బాల కార్మిక వికాస సమితి సిబ్బంది రూ.49 లక్షల అవినీతికి పాల్పడ్డారు. వివరాలు ఎన్నిసార్లు అడిగినా ఇవ్వలేదు. తమ కార్యాలయానికి తెచ్చిన ఫైళ్లలోని వివరాలు నాకు చెప్పలేదు. వివరాలు చెప్పకుండా ఫైళ్లను ఎలా స్వీకరిస్తాను. రూ.49 లక్షల వివరాలు ప్రభుత్వానికి తెలపకపోవడం, యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించకపోవడంతో మరలా నిధులు విడుదల కాలేదు. ఈ పరిస్థితుల్లో నేను ఫైళ్లను స్వీకరించలేదు.

ఎం.చిన్నారావు, డిప్యూటీ లేబర్ కమిషనర్

కక్ష సాధిస్తున్నారు



ఎటువంటి అవినీతికి పాల్పడలేదు. ఫైళ్లు, సంబంధిత వస్తువులు, కంప్యూటర్లు తీసుకువచ్చి అప్పగించాలని డీసీఎల్ ఆదేశాలు ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకే రికార్డులన్నీ తీసుకువెళ్లాం. ఫైళ్లు, కంప్యూటర్ బయటపడవేయమని డీసీఎల్ సిబ్బందిని ఆదేశించారు. తమపై డీసీఎల్ వ్యక్తిగత కక్ష పెంచుకుని మమ్మల్ని వేధిస్తున్నారు.

ఎస్.వి.భోగేశ్వరరావు, సీహెచ్.వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అధికారులు

ఐటీఐ ప్రవేశానికి గడువు 28

ఏలూరు అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో ప్రవేశానికి ఈ నెల 28 వరకు గడువు ఉంది. దరఖాస్తులు సంబంధిత ఐటీఐల నుంచి పొందాలని సత్రంపాడు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ డి.భూషణం తెలిపారు. అభ్యర్థులు ప్రవేశం పొందగోరే ఐటీఐలో పూర్తి చేసిన దరఖాస్తులను 28న సాయంత్రం 5 గంటలులోగా అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్‌నెంబరు 08812-230269 నందు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

28 నుంచి ఫార్మేటివ్-2 పరీక్షలు

ఏలూరు అర్బన్: జిల్లాలోని అన్ని యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఈ నెల 28 నుంచి 31 వరకు రెండో ఫార్మేటివ్ టెస్టు (యూనిట్ పరీక్షలు) నిర్వహించాలని డీఈవో ఆర్ఎస్ గంగాభవాని ఆదేశించారు. 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఫార్మేటివ్ ప్రశ్నాపత్రాలను పాఠశాల స్థాయిలోనే తయారు చేసుకోవాలన్నారు. 10వ తరగతికి మాత్రమే ప్రశ్నాపత్రాలను జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ ద్వారా పంపిణీ చేస్తామన్నారు. సంబంధిత కీ సెంటర్ల నుంచి ఈ నెల 26న ప్రశ్నాపత్రాలు తీసుకువెళ్ళాలని సూచించారు. 6 నుంచి 10వ తరగతి వరకు వృత్తి విద్యాకోర్సుల ఫార్మేటివ్ ప్రశ్నాపత్రాలను పాఠశాల స్థాయిలోనే తయారుచేసుకోవాలన్నారు.

కోర్టు విధులు బహిష్కరణ

ఏలూరు క్రైం: హైకోర్టు ఇచ్చిన రోజువారి కేసు విచారణ ఉత్తర్వులను నిరసిస్తూ జిల్లాలోని న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరించారు. జిల్లా బార్ అసోసియేషన్‌ల ఫెడరేషన్ అధ్యక్షుడు అబ్బినేని విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు.

రెగ్యులర్ డీఈవోగా గంగాభవాని?

ఏలూరు అర్బన్: జిల్లా విద్యాశాఖాధికారిగా ప్రస్తుతం ఇన్‌ఛార్జి (ఎఫ్ఏసీ) హోదాలో వ్యవహరిస్తున్న ఆర్ఎస్ గంగాభవాని రెగ్యులర్ డీఈవోగా జిల్లాలోనే నియమితులు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లో పూర్తిస్థాయి డీఈవోలను నెలాఖరులోగా నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్స్ కమిటీ (డీపీసీ) సమావేశం కూడా జరిగింది. డీపీసీ రూపొందించిన జాబితాలో డీఈవో పదోన్నతులకు ఉప విద్యాశాఖాధికారుల (డీవైఈవో) కేడర్ నుంచి గంగాభవాని పేరుంది. తూర్పుగోదావరి జిల్లా అమలాపురం డీవైఈవోగా పనిచేస్తున్న ఆమెను ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇన్‌ఛార్జి బాధ్యతలపై ఇక్కడ డిఈవోగా ప్రభుత్వం నియమించింది. తాజాగా జరగనున్న రెగ్యులర్ డీఈవోల నియామకాల్లో గంగాభవాని ఇక్కడే పూర్తిస్థాయి డీఈవోగా నియమితులవుతారని రాజధాని అమరావతి వర్గాల నుంచి సమాచారం. ఇదే విషయమై గంగాభవాని వివరణ ఇస్తూ రెగ్యులర్ డీఈవోగా తన నియామకంపై అధికారిక సమాచారం లేదన్నారు. జిల్లాలో గంగాభవాని నియామకం జరగకుంటే తూర్పుగోదావరిజిల్లా డీఈవో (ఎఫ్ఏసీ) అబ్రహం ఇక్కడ నియమితులయ్యే అవకాశాలున్నాయి. ఇదిలావుండగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) జిల్లా పివో పోస్టులు నాలుగింటిని భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టారు. డీపీసీ ఆమోదం పొందిన జాబితా నుంచి నలుగురిని ఎస్ఎస్ఏ పీవోలుగా కొద్దిరోజుల్లో నియమించనున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఎస్ఏ పీవో బ్రహ్మానందరెడ్డి జిల్లాలోనే కొనసాగుతారు.

బాలల సంరక్షణకు అనుమతి తప్పనిసరి


బాలికల వివరాలు తెలుసుకుంటున్న సీడబ్ల్యూసీ చైర్మన్

ఏలూరు అర్బన్: సంరక్షణ అవసరమైన బాలల ప్రవేశానికి అనుమతి తప్పనిసరి అని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి) చైర్మన్ టిఎన్.స్నేహన్ స్పష్టం చేశారు. విద్యానగర్‌లోని ఉజ్వల హోమ్‌లో గురువారం సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించారు. సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా 18 ఏళ్లలోపు బాలలకు ప్రవేశాలు ఎందుకు కల్పించారని ప్రశ్నించారు. హోమ్‌లోని 13 మంది బాలికలను వారి ప్రాంతాలకు తరలించేందుకు చైల్డ్ ప్రొటక్షన్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్‌కు సూచనలు చేశారు. ఇద్దరు ఆడపిల్లలను వారి అమ్మమ్మ సర్కస్ చేయిస్తూ జీవనం సాగిస్తున్నట్లు సీడబ్ల్యూసీ సభ్యులు గుర్తించారు. ఈ బాలికలందరినీ చదివించడానికి సీడబ్ల్యూసీ ఆదేశాలు జారీచేసింది. కాగా హోమ్ నిర్వహణ ఆర్థిక భారంగా మారిందని, ఇక నిర్వహించలేమని నిర్వాహకురాలు సుశీల సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. సీడబ్ల్యూసీ సమావేశంలో యు.రాజ్‌కుమార్, సిహెచ్ లక్ష్మీ పాల్గొన్నారు.



మెయిన్ బజార్‌లో వర్షంలోనే తడుస్తూ పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు



మార్కెట్‌లో చవితి సందడి

ఏలూరు రూరల్: చవితి ముసురుగా చెప్పుకునే వర్షం పండుగకు ఒకరోజు ముందుగానే కురిసింది. పండగ పూజా సామగ్రి తడుస్తూనే కొనుగోలు చేశారు. నగరంలో గురువారం సాయంత్రం మార్కెట్ కళకళలాడింది. రామచంద్రరావుపేట, నరసింహరావుపేట, వన్‌టౌన్, మెయిన్‌బజార్, కుండీ సెంటర్, గడియార స్తంభం రోడ్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. పత్రి, పండ్లు, పువ్వులు, పూజకు అవసరమయ్యే పాలవెల్లి, గణపతి మట్టి ప్రతిమలు రెట్టింపు ధరలతో జోరుగా విక్రయాలు సాగాయి. ఇదే సమయంలో జోరున వర్షం కురిసింది. రాత్రి 10 గంటల వరకు పూజా సామగ్రి విక్రయాలు జోరుగా సాగాయి.

బత్తాయి జత రూ.30, యాపిల్ జత రూ.60, నాలుగు మొక్కజొన్న పొత్తులు రూ.40, పత్రికట్ట పది రూపాయలు, పాలవెల్లి 20 నుంచి 50 రూపాయల వరకు పలికాయి. పండుగ సరుకులు కొనుగోలు చేయడానికి జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో సందడిగా కనిపించింది.

చవితి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

ఏలూరుతోపాటు పల్లెల్లో వినాయకచవితికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. యువత మండపాలు, విగ్రహాలు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలంకరణ చేశారు. నగరవాసులు ఎక్కువ మంది మట్టితో తయారుచేసిన విగ్రహాలనే ఏర్పాటు చేస్తున్నారు. కుండీ సెంటర్‌లో 27 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. హేలాపురి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు నిర్వహించనున్నారు. పేరయ్యకోనేరులో జైగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 22 అడుగుల భారీ మట్టి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సత్రంపాడులో లక్ష్మీగణపతి స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సెప్టెంబర్ 2న సిద్ది బుద్ది సమేత శ్రీలక్ష్మీగణపతి కల్యాణం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మెయిన్‌బజార్‌లోని చేపలతూము సెంటర్, అన్ని ప్రాంతాల్లోను గణేష్ ఉత్సవాలు, మండపాలు సిద్ధమయ్యాయి.



పూజా సామగ్రి విక్రయాలతో కిక్కిరిసిన మెయిన్‌బజార్

మద్యం దుకాణాలు తొలగించండి



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

ఏలూరు టూటౌన్: ప్రజలు వద్దంటే మద్యం దుకాణాలు తొలగిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే తొలగించాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జి.విజయలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మద్యం దుకాణాలు తొలగిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ఆచరణలో ఏమీ చేయలేకపోతుందని విమర్శించారు. హనుమాన్‌నగర్‌లో నివాసాల మధ్య మద్యం దుకాణం వెలిసిందన్నారు. దీంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎక్సైజ్ అధికారులు పట్టించుకున్న పాపానలేదన్నారు. అంటే ముఖ్యమంత్రి చెప్పేవన్నీ అబద్దాలని అర్ధమవుతుందన్నారు. ఎక్సైజ్ మంత్రి జిల్లాకు సంబంధించిన వారైనప్పటికీ నివాస ప్రాంతాల్లో మద్యం షాపులను తొలగించడంలో విఫలమయ్యారన్నారు. హనుమాన్‌నగర్‌లో మద్యం షాపు మీదుగానే పాఠశాల, కళాశాలలకు ఆడ పిల్లలు వెళుతుంటారని, మందు బాబులతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పక్కనే సాయిబాబా గుడి కూడా ఉందన్నారు. మద్యం దుకాణం తొలగించాలని ఐద్వా ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేశామన్నారు. ఇప్పటికైనా మద్యం దుకాణం తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్.కె.ఆలీ, పోతురాజు, సత్యనారాయణ, రవీంద్ర, పర్వీన్, అంబికాంబ, పాప, భవాని, కుమారమ్మ పాల్గొన్నారు.



వితంతువులు, దివ్యాంగులకు నగదు పంపిణీ

పేదల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఏలూరు రూరల్: పేదల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని నగరపాలక కో-ఆప్షన్ సభ్యుడు కొల్లేపల్లి రాజు, ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్ అన్నారు. పవరుపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ కుటుంబ లబ్ది పథకంలో అర్హులైన 91 మంది దివ్యాంగులకు రూ.15 లక్షలు గురువారం అందజేశారు. ఎమ్మెల్యే బడేటి బుజ్జి మేనల్లుడు ఎస్‌వి.రంగారావు లబ్దిదారులకు అర్హత పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అమరావతి అశోక్‌బాబు, కార్పొరేటర్లు బి.బాలాజీ, నెరుసు గంగరాజు, రాయి విమలాదేవి, నాయకులు రాగతి అప్పన్న, ఎంపిటిసి తంగిరాల సురేష్, కో-ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్ పాల్గొన్నారు.



పోలీసులు గుర్తించిన వీధి బాలలు

ఇద్దరు వీధి బాలల గుర్తింపు

ఏలూరు క్రైం: విద్యాబుద్దులు నేర్వాల్సిన బాలలు వీధుల వెంబడి ఆకతాయిలుగా తిరగడంతో దేశ భవిష్యత్ నాశనం అవుతుందని గుర్తించి బాలలకు నిర్బంధ విద్యను ప్రవేశపెట్టారు. అయినప్పటికి అక్కడక్కడ వీధిబాలలు ఉండడంతో పోలీసు శాఖను కూడా భాగస్వామ్యం చేసి ఇలాంటి బాలలను గుర్తించి చైల్డ్‌లైన్‌కు తరలించే బాధ్యతలను అప్పగించారు. ఎస్పీ ఎం.రవిప్రకాష్ ఆదేశాల మేరకు పోలీసుశాఖ ప్రవేశపెట్టిన ముష్కన్ ఆపరేషన్‌లో భాగంగా నగర సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్‌ఐ కె.రామారావు గురువారం రాత్రి ఇద్దరు వీధి బాలలను గుర్తించారు. బిర్లాభవన్ సెంటర్ వద్ద ఉన్న వెంకటాపురం పంచాయతీకి చెందిన వనుమా సంతోష్ (11), బూసి దినేష్ (12) చదువు సంధ్య లేకుండా తిరుగుతున్నట్టుగా గుర్తించి వారిని ఏలూరులో ఉన్న చైల్డ్‌లైన్‌కు తరలించారు.

గోరఖ్‌పూర్ దుర్ఘటనకు ప్రభుత్వ వైఫల్యమే కారణం

మెడికల్ సేల్స్, రిప్రజంటేటివ్స్ యూనియన్ నాయకులు



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మెడికల్ రిప్రజంటేటివ్‌లు

ఏలూరు ఫైర్‌స్టేషన్: గోరఖ్‌పూర్‌లో ఆక్సిజన్ అందక చిన్నారులు చనిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని ఏపీ మెడికల్ సేల్స్ అండ్ రిప్రజంటేటివ్స్ యూనియన్ నాయకులు వీఎన్.ప్రసాద్ ఆరోపించారు. యూనియన్ కార్యాలయంలో గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. చిన్న పిల్లల వైద్య నిపుణులు పీఏఆర్ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ గోరఖ్‌పూర్‌లో ఏటా మెదడువాపు వ్యాధితో పిల్లలు మృత్యువాత పడుతుంటారన్నారు. దీని నివారణకు పూర్తిస్థాయి మందులు లేవన్నారు. పిల్లలు చనిపోయిన ఆసుపత్రి యాజమాన్యం ఆక్సిజన్ సరఫరా చేసే కంపెనీకి రూ.60 లక్షలు బాకీ పడిందని, అందుకే ఆక్సిజన్ సరఫరాకాలేదన్నారు. దీంతో పిల్లలు చనిపోవడానికి కారణమైందన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎన్.రమేష్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వం వైద్య రంగాన్ని నిర్వీర్యం చేయడం వలనే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు లాభాలే ధ్యేయంగా మానవతా విలువలు లేకుండా పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.కిషోర్, ఐ.వి.సుధాకర్, జి.శివ, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.సుందరయ్య, ఎలక్ట్రిసిటి యూనియన్ నాయకులు శ్రీనివాస్, యూటీఎఫ్ నాయకులు ధనుంజయరావు, కెవిపిఎస్ నాయకులు పి.వి.రామకృష్ణ, కృష్ణారావు పాల్గొన్నారు.

పెట్టుబడిదారుల ప్రవేశం ప్రమాదకరం

ఏలూరు ఫైర్‌స్టేషన్: రాజకీయాల్లోకి పెట్టుబడిదారులు ప్రవేశిస్తున్నారని, ఇది దేశానికి ఎంతో ప్రమాదకరమని మాల మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు అలగ రవికుమార్ అన్నారు. నరసింహారావుపేటలోని మాల మహాసేన కార్యాలయంలో గురువారం కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ ఆదర్శనాయకులనే అసెంబ్లీ, పార్లమెంటులకు పంపాలన్నారు. పెట్టుబడిదారులు ప్రవేశించడం పట్ల దళితులకు భద్రత కరువైందన్నారు. తమ పార్టీ వ్యక్తులను బట్టి కాక ఆదర్శవంతులకే ఓటు వేసి అసెంబ్లీకి పంపిస్తామన్నారు. త్వరలో ఎస్సీ,ఎస్టీ, బీసి, మైనార్టీలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. 2019 ఎన్నికల్లో క్రియాశీల పాత్ర మాల మహాసేన పోషిస్తుందన్నారు. అనంతరం ఏలూరు మండల కార్యదర్శిగా ఎలికే సాదు లివింగ్‌స్టన్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి వెంకటేశ్వరరావు, యూత్ రాష్ట్ర అధ్యక్షులు మత్తే బాబీ, జిల్లా అధ్యక్షుడు గుంపుల శ్యాం, మీడియా కో-ఆర్డినేటర్ కోట రాజు, పెదపాడు అధ్యక్షుడు నలమిల్లి శంకర్, సిటీ అధ్యక్షుడు పలిపే మ్యారియో, ఎరికపాటి విజయ్, గుంపుల సత్యకృష్ణ, గొల్ల కిరణ్, గుమ్మాపు చందు, విక్టర్ పాల్గొన్నారు.



లివింగ్‌స్టన్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న రవికుమార్

ఎక్సైజ్ దాడుల్లో ముగ్గురు అరెస్ట్

ఏలూరు క్రైం: ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ వై.బి.భాస్కర్‌రావు ఆదేశాల మేరకు జిల్లాలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. తాడేపల్లిగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సీతారామపురంకు చెందిన మడకా సత్యనారాయణ, కొవ్వూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మోడుగుంట గ్రామానికి చెందిన కరంకి ఏడుకొండలు, భీమవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కోనపోతుగుంట గ్రామానికి చెందిన బండి రాధాకృష్ణ అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా వారిని అరెస్టు చేశారు. మొత్తం 20 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. కొవ్వూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని తిరుమల వైన్ షాపు నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించడంతో ఆ షాపుపై కేసు నమోదు చేశారు.

పేదరికం లేకపోవడమే అభివృద్ధి : ఆర్ఎస్ఆర్

ఏలూరు రూరల్: దేశంలో పేదరికం లేకుండా చేసిన రోజే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్సీ రాము సూర్యారావు పేర్కొన్నారు. గ్జేవియర్‌నగర్‌లో గురువారం ఏపీ సోషల్ సర్వీస్ సెంటర్‌లో ఫౌండేషన్ ఫర్ రూరల్‌ఎడ్యుకేషన్ అండ్ ఎకనామికల్ సొసైటీ అధ్యక్షుడు నేతల రమేష్‌బాబు అధ్యక్షతన షష్టైనబుల్ డవలప్‌మెంట్ గోల్స్ అజెండా 2030 అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో సుస్థిర అభివృద్ధి జరిగిననాడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. మిలీనియం షష్టైనబుల్ డవలప్‌మెంట్ గోల్స్‌లో భాగంగా పేదరికాన్ని నిర్మూలించడం, ఆకలి నిర్మూలన, ఆహార భద్రత, పౌష్టికాహార పెంపుదల, సుస్థిర వ్యవసాయం, అన్ని వయస్సుల వారికి ఆరోగ్యవంతమైన జీవితం, సంక్షేమం, సమాన విద్య, స్త్రీ, పురుష సమానత్వం సాధించినప్పుడే ఇది సాధ్యపడుతుందన్నారు. పీపుల్స్ మోనిటరింగ్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎ.ముత్యాలరాజు మాట్లాడుతూ 2030 ఏడాదికి భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలన్నారు. నేతల రమేష్‌బాబు, కె.హెరాల్డ్‌బాబు, యాపిల్ శివకృష్ణ, ఐకా రాజు, సేవ్‌మిషన్ డైరెక్టర్ నికోల, స్పర్జన్ మానసిక వికాస కేంద్రం నిర్వాహకులు బి.నాగేశ్వరరావు, ఉప్పే రాజారావు, చిట్టిబాబు, ఎం.అబ్బులు, ఎం.గిరిబాబు, కె.కార్తీక్, పళ్ళెం ప్రసాద్, ఎం.చంద్రబెనర్జి పాల్గొన్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలతో...

మట్టి గణపతికి జై.. జై..

విగ్రహాల పంపిణీ


వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ, మేయర్

ఏలూరు రూరల్: వినాయకచవితి వేడుకల్లో ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ సూచించారు. కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి ఆధ్వర్యంలో బీఎస్‌కే ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఇంటింటికి మట్టి వినాయక విగ్రహాలను గురువారం పంపిణీ చేశారు. మేయర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కో-ఆప్షన్ సభ్యుడు ఎస్‌ఎంఆర్ పెదబాబు, చోడే వెంకటరత్నం, గుడివాడ రామచంద్రకిషోర్, పి.పార్థసారథి, కోమర్తి గోపి పాల్గొన్నారు.

ఆరో డివిజన్‌లో..

ఏడు గోలీల సెంటర్‌లో మార్కెట్ యార్డు కమిటీ వైస్ చైర్మన్ లింగిశెట్టి శశికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ నూర్జహాన్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు మాగంటి రాంజీ వినాయక ప్రతిమలను అందజేశారు. ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్, కార్పొరేటర్లు మారం హనుమంతరావు, జిజ్జువరపు ప్రతాప్, తులసీరామ్ పాల్గొన్నారు.

నగర బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో..

పర్యావరణాన్ని పరిరక్షించడానికి, నీరు కలుషితం కాకుండా ఉండడానికి భక్తులందరూ వినాయకచవితికి మట్టి విగ్రహాలను వినియోగించాలని బీసీ మహిళా సంఘం నగర అధ్యక్షురాలు బచ్చు పద్మావతి పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం రెండు వేల వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. నగర కార్యదర్శి బి.కనకదుర్గ, జాయింట్ సెక్రటరి మెతికి రాఘవ, యాదవ సంఘం నాయకులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, మల్లిపూడి రాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో..

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కస్తూరిబా నగర పాలక సంస్థ పాఠశాలలో విద్యార్థులకు గణపతి మట్టి ప్రతిమలు, మొక్కలు పంపిణీ చేశారు. క్లబ్ అసిస్టెంట్ జిల్లా గవర్నర్ గుడిపాటి లలిత, నగర అధ్యక్షుడు కొట్టు మనోజ్, సెక్రటరి రవితేజ, క్లబ్ సభ్యులు, హెచ్‌ఎం జి.సునీత, పీఈటీ మాధవిలత, సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం సెయింట్ థెరిస్సా డిగ్రీ కళాశాల వద్ద గణపతి మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి కె.జయశ్రీ, డి.హేమసుందర్ పాల్గొన్నారు. మర్చంట్ చాంబర్, చామర్తి కృష్ణారావు, సూర్యగ్రూపు సౌజన్యంతో అగ్రహారంలోని కళ్యాణ మండపం వద్ద ఐదు వేలు గణేష్ ప్రతిమలు, వెయ్యి తులసి మొక్కలు, వెయ్యి పూల మొక్కలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నేరెళ్ళ రాజేంద్ర, సభ్యులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో చవితి వేడుకలు

ఏలూరు అర్బన్: శ్రీభారతి పబ్లిక్‌స్కూలులో గురువారం వినాయక చవితి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమల తయారీపై పోటీ నిర్వహించారు. వినాయక విగ్రహాలను బొమ్మల కొలువులో ప్రదర్శించి పూజలు చేశారు. చైర్మన్ అన్నపనేని రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్ శ్రీచైతన్య టెక్నోస్కూలులో చవితి సంబరాలను ప్రిన్సిపాల్ కెఎస్‌ఎస్ మాధవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివిధ రూపాల్లో వినాయకుడిని ప్రదర్శించారు. విద్యార్థులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానం
దేవాదాయ - ధర్మాదాయ శాఖ
రాట్నాలకుంట, పెదవేగి మండలం, ప.గో.జిల్లా, ఫోన్ : 08812-274445

టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన షెడ్లు-11, కాలక్షేప మండపము ఇచ్చుటకు

శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానమునకు సంబంధించిన షెడ్లు11, కాలక్షేప మండపము నందు భక్తులు భోజనాది కార్యక్రమములు జరుపు సందర్భమున అవసరమైన షామియానా సామాగ్రి సప్లయి చేసే లాగున అనగా ఒక సంవత్సరకాలమునకు లీజుకు (లైసెన్స్‌కు) ఇచ్చుటకు ది. 4.9.2017వ తేదిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షములో బహిరంగ వేలం ద్వారా జరపుటకు నిర్ణయించడమైనది. కావున ఆశక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాను.

వ.నెం	వివరములు	ధరావత్తు	లీజు కాలపరిమితి	సమయము
1	భక్తులకు అద్దెకు ఇచ్చుటకు వసతిషెడ్లు-11 కాలక్షేప మండపము నందు టిప్‌టాప్ సామాన్లు అద్దెకు ఇచ్చేకొనుటకు లైసెన్సు పొందుటకు	రూ. 50,000/-	29.9.2017 నుండి 28.9.2018 (1సంవత్సరము)	మధ్యాహ్నం 3-00గంటల నుండి

మిగిలిన పాట వివరములకు రాట్నాలకుంట దేవస్థానం ఆఫీసు పనిచేయు వేళలో సంప్రదించగలరు.

రాట్నాలకుంట
తేది : 23.8.2017

రాయలవిజయ వెంకట భాస్కరరావు
చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, దేవాదాయ - ధర్మాదాయ శాఖ
శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానం
రాట్నాలకుంట గ్రామం, పెదవేగి మండలం, ప.గో.జిల్లా, ఫోన్ : 08812-274445

సీల్డు టెండర్లు కొరకు ప్రకటన

శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి దేవస్థానం రాట్నాలకుంట నకు సంబంధించిన ఈ క్రింది తెలిపిన ఐటమ్ లకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం	ఐటమ్ వివరములు	సీల్డు టెండర్లు	కాలపరిమితి	ధరావత్తు రూ.
1	లడ్డూ పులిహోర ప్రసాదములకు కవర్లు సప్లైచేయు హక్కునకు	సీల్డు టెండరు	01.09.2017 నుండి 31.08.2018 వరకు	5,000/-
2	దసరా నవరాత్రి ఉత్సవములకు లైటింగ్ వేయుటకు	సీల్డు టెండరు	21.09.2017 నుండి 30.09.2017 వరకు	5,000/-

సీల్డు టెండర్లు దాఖలుచేయు తేది : 31.08.2017 మధ్యాహ్నం గం.02-00ల నుండి మధ్యాహ్నం గం.03-00ల వరకూ టెండర్లు తెరుచు తేది : 31.08.2017 మధ్యాహ్నం గం. 03.30ని.లకు తెరువబడును. అందు తక్కువ మొత్తము కోడ్ చేసిన వారికి దేవస్థానం వారికి సంతృప్తికరముగా ఉన్నచో ఖరారు చేయబడును. టెండరు షెడ్యూల్లు దేవస్థానం ఆఫీసువద్ద పొందగలరు. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు వేళలో అడిగి తెలుసుకొనవలెను.

రాయలవిజయ వెంకట భాస్కరరావు
చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

రాట్నాలకుంట
తేది : 21.8.2017

శ్రీ అమ్మవారి సేవలో

యమ్. అరుణకుమార్
కార్యనిర్వహణాధికారి

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	35	25
భీమవరం	35	26
తణుకు	35	26
తాడేపల్లిగూడెం	35	26
నరసాపురం	34	26
పాలకొల్లు	35	26
నిడదవోలు	35	26
కొవ్వూరు	35	26
జంగారెడ్డిగూడెం	36	26

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	14
రాణి చిన్నయమ్మారావు సదనం	28
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	6
ఆండాళ్ సదనం	3
పద్మావతి సదనం	3
ధర్మ అప్పరాయ సదనం	108
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	84.00
లైవ్ రిటైల్	99.00
విత్ స్కిన్	139.00
స్కిన్ లెస్	163.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	29,680
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	27,310
వెండి (కేజీ)	39,929

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

ఇలాగైతే.. సాగు చేయలేం!



వ్యవసాయ విద్యుత్ వేళలపై రైతుల అసహనం

రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరా వద్దంటున్న రైతులు

విష పురుగుల బారిన పడుతున్నామని ఆవేదన

తాడేపల్లిగూడెం రూరల్: మెట్ట ప్రాంత వ్యవసాయానికి ఆధారం విద్యుత్తు. ఆ విద్యుత్తు అందరికీ వీలైన సమయంలో కాకుండా రైతులు పడుకునే సమయంలో, రాత్రిపూట ఇవ్వడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో వ్యవసాయానికి ఇచ్చే ఏడు గంటల విద్యుత్తును రెండు షిప్ట్‌లుగా 4-11, 11-6 పనివేళల్లో అందించేవారు. కానీ ప్రస్తుతం ఆ సమయాల్లో మార్పుచేయడం పట్ల రైతులకు తీవ్ర అసౌకర్యంగా ఉందని వాపోతున్నారు. గతంలో మాదిరిగా కాకుండా గత వారం రోజుల నుంచి ఉదయం4-6గంటలు, 8-1 గంటలు ఒక షిప్ట్‌గా, మధ్యాహ్నం 1గంట నుంచి 8 గంటల వరకూ రెండో షిప్ట్ ఇస్తున్నారు. దీంతో రైతులు తమకు పాతపద్ధతిలో విద్యుత్ అందించాలని కోరుతున్నారు. ఈ సమయంలో విద్యుత్ ఇవ్వడం వల్ల తెల్లవారుజామున 3గంటలకే రైతులు పొలం గట్లు బాట పట్టాలని, రాత్రి 8గంటలు దాటే వరకూ పొలంలోనే ఉండాల్సి వస్తుందని వాపోతున్నారు. దీంతో విషపురుగుల బారిన పడుతున్నామని భయపడుతున్నారు. కానీ విద్యుత్తు అధికారులు మాత్రం ఈ పనివేళలు ఉన్నతాధికారులు ఆదేశించారని మార్చడం తమవల్ల కాదని చెబుతున్నారు.

రెండు షిప్ట్‌ల్లో సమయం వృథా

విద్యుత్ అధికారులు ఇచ్చే రెండు షిప్ట్‌లు ఇబ్బందికరంగానే ఉంటున్నాయని మొదటి షిప్ట్ తెల్లవారుజామున 4గంటల నుంచి 6గంటల వరకూ ఇవ్వడం వల్ల తమకు ఉపయోగం ఉండదని దీంతో ఆ రెండుగంటలు వ్యర్థమవుతుందని తెలిపారు. అదీ కాకుండా రాత్రి 6-8గంటల మధ్య ఇచ్చే విద్యుత్తు లోడు ఎక్కవ పెరిగి మోటార్‌లు ట్రిప్ అయిపోతున్నాయని రైతులు చెబుతున్నారు.

ఉద్యమిస్తాం

సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు, కొమ్ముగూడెం



విద్యుత్ పనివేళల్లో పాత పద్ధతిలో ఇవ్వకుంటే ఉద్యమించేందుకు కూడా వెనకాడబోం. దీనిపై ఇప్పటికే విద్యుత్తు అధికారులకు ఫిర్యాదుచేశాం. ప్రస్తుతం ఇస్తున్న విద్యుత్తు వేళల వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాం. మా సొసైటీ పరిధిలో మినరల్ మిక్చర్ తయారుచేసేందుకు కూడా సరిగా సమయం ఉండడంలేదు. వచ్చిన మిక్చర్‌ను సబ్సీడిపై రైతులకు అందిస్తాం. దీంతో పశువులకు సరిగా దానా అందడంలేదు.

వచ్చే రోజులు ఎలా...

వట్టికూటి అబ్బు, రైతు, కొమ్ముగూడెం



ప్రస్తుతం వ్యవసాయానికి తక్కువ నీరు అవసరమవుతుంది. కారణం వర్షాలు. కానీ వర్షాలు లేని సమయంలో విద్యుత్ ఎక్కువ అవసరం ఏర్పడుతుంది. అప్పుడు ఇంకెంత ఇబ్బంది పెడతారోనని ఆందోళనలో రైతులు ఉన్నారు. వ్యవసాయానికి కావాల్సిన నీరు సరిగా అందడంలేదు. ఏడుగంటల సమయంలో రెండు గంటలు పోతుంది. మిగిలేది అయిదుగంటలే.

ట్రాన్స్‌కో నుంచే సమయాలు మార్చారు

ఎస్.జనార్ధనరావు, డీఈ



విద్యుత్ పనివేళల్లో మార్పులు ట్రాన్స్‌కో నుంచే వచ్చాయి. ఉదయం సమయంలో విద్యుత్ ఇవ్వడంలో ఓవర్‌లోడ్ అవుతుందని విద్యుత్ ఇచ్చే సమయాల్లో మార్పులు చేయమని ఆదేశించారు. దీంతో క్షేత్ర స్థాయిలో అలా సమయాల్లో మార్పుచేసి ఇవ్వాల్సి వస్తుంది. వారు అనుమతిస్తే పాత పద్ధతిలోనే మేం విద్యుత్ అందిస్తాం.

రీజనల్ మీట్‌కు 50మంది జేఎన్వీ విద్యార్థులు

పెదవేగి: ఎనిమిది జిల్లాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించి జరిగిన (జవహర్ నవోదయ విద్యాలయ) జేఎన్వీ క్లస్టర్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వివిధ అంశాల్లో 50మంది విద్యార్థులు రీజనల్ మీట్‌కు ఎంపిక య్యారని పెదవేగి జవహర్ నవోదయ విద్యాలయ(జేఎన్వీ) ప్రిన్సిపాల్ జి.మల్లికార్జునబాబు తెలిపారు. ఈనెల 26, 27, 28తేదీల్లో నెల్లూరులో ఈ రీజనల్‌స్థాయి పోటీలు జరుగుతాయని ఆయన చెప్పారు. రీజనల్‌స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు మరింత ప్రతిభను కనబర్చి, క్లస్టర్‌కు మరింత వన్నె తేవాలని ఆయన విద్యార్థులను అభినందించారు.



రీజనల్ మీట్‌కు ఎంపికైన విద్యార్థులు



ప్రేమపెళ్లి చేసిన పెద్దలు

పోలీసు స్టేషన్‌కు చేరిన ప్రేమికులు

నల్లజర్ల: నల్లజర్ల మండలం చీపురుగూడెంలో పెద్దల సమక్షంలో ప్రేమ వివాహం జరిగింది. గ్రామానికి చెందిన సురేంద్ర అదే గ్రామానికి చెందిన వాసవీలు రెండు సంవత్సరాల నుంచి ప్రేమించుకున్నారు. వీరి ప్రేమను ఇరు పెద్దలు అంగీకరించకపోవడంతో బుధవారం రాత్రి అనంతపల్లి పోలీసులను ఆశ్రయించారు. అక్కడే ఉన్న నల్లజర్ల మాజీ ఉపసర్పంచ్ రావూరి వెంకట రమణ కల్పించుకుని ఇరు వర్గల పెద్దలను ఒప్పించి గురువారం చీపురుగూడెంలోని చర్చిలో ప్రేమ వివాహం చేశారు.

ఆరోగ్య ఉపకేంద్రాల భవనాలకు ప్రతిపాదనలు పంపండి

కుటుంబ సంక్షేమశాఖ జేడీ డాక్టర్ జయశ్రీ

భీమడోలు : ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణాలకు ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని కుటుంబ సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయశ్రీ సూచించారు. కురెళ్ళగూడెంలోని పలు ఉపకేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కార్యక్రమాల అమలు, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఉపకేంద్రాలకు సొంత భవనాలు, మెరుగైన వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శేషావతారం, సిబ్బంది, ఎంపిహెచ్‌వో లక్ష్మణరావు పాల్గొన్నారు. అలాగే గుండుగొలను ప్రాథమిక వైద్యకేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జయశ్రీ వైద్యకేంద్రంలోని రికార్డులను తనిఖీ చేసి బాలింతలు, రోగులకు అందుతున్న వైద్య చికిత్సలపై ఆరాతీశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు,సమావేశాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ, చిత్రంలో అరెస్టైన నిందితులు, స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

దొంగలు దొరికారు

84 కాసుల బంగారం స్వాధీనం

జంగారెడ్డిగూడెం టౌన్ : పన్నెండు నేరాల్లో నిందితులైన ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్టు డీఎస్పీ సీహెచ్. మురళీ కృష్ణ తెలిపారు. ఈ మేరకు స్థానికంగా గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలకు పాల్పడిన పాత నేరస్తులు ఈతకోట రాజ్‌కుమార్, గరికముక్క అశోక్ కుమార్‌లను పట్టణంలోని బైపాస్ రోడ్డులో అరెస్టు చేశామన్నారు. ఇటీవల జరుగుతున్న చోరీల నేపథ్యంలో ఎస్పీ ఎన్. రవిప్రకాశ్ ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘ ఏర్పాటు చేశామన్నారు. ఈ క్రమంలో రాజ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా 2016 సంవత్సరం జూలై నుంచి ఏలూరులో రెండుచోట్ల, తణుకులో మూడు చోట్ల, కృష్ణా జిల్లా కైకలూరులో ఒకచోట, తాడేపల్లిగూడెంలో ఒకచోట, జంగారెడ్డిగూడెంలో మూడు చోట్ల, ఉండ్రాజవరంలో రెండు చోట్ల పట్టపగలు ఇళ్ళల్లో తాళాలు పగులగొట్టి బంగారు వస్తువులను దొంగిలించినట్టుగా ఒప్పుకున్నాడని తెలిపారు. దొంగిలించిన ఆభరణాలను రాజ్‌కుమార్ స్నేహితుడు అశోక్ కుమార్‌కు ఇవ్వగా రాజమండ్రి మణప్పరం ఫైనాన్స్‌లో 62 కాసులు, రాజమండ్రిలోని బజాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లో 22 కాసులను తాకట్టు పెట్టినట్టు తెలిపారు. వారి నుంచి ఆభరణాలను స్వాధీన పర్చుకున్నట్టు తెలిపారు. ఈ కేసుకు సహకరించిన సీఐ శ్రీనివాస్ యాదవ్, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లక్కవరం ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సులో కలకలం

రూ.40 లక్షల ఆభరణాలు చోరీ

ఏలూరుక్రైం : విశాఖపట్నం నుంచి విజయవాడకు వెళ్తున్న బస్సులో ప్రయాణికుడి వద్ద ఉన్న రూ.40 లక్షల విలువైన బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్టుగా బాధితుడు ఏలూరు రూరల్ పోలీసులకు గురువారం రాత్రి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు రూరల్ సీఐ అడపా నాగమురళీ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎన్.వి.సుభాష్ కేసు నమోదు చేశారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన సంజయ్ జాదవ్‌జీ అనే వ్యాపారి తన తండ్రితో కలిసి తాము తయారు చేసిన బంగారు ఆభరణాల మోడల్స్‌ను వివిధ నగరాల్లోని షాపులకు చూపించి ఆర్డర్లను తీసుకువెళ్తుంటారు. కొన్నింటిని షాపులకు విక్రయిస్తుంటారు. ఈ క్రమంలోనే తమ ప్రాంతం నుంచి వారిద్దరూ రూ.40 లక్షలు విలువైన బంగారు ఆభరణాలను బ్యాగ్‌లో పెట్టుకుని విశాఖపట్నంకు వచ్చారు. అక్కడ స్థానికంగా ఉన్న జ్యూయలరీ షాపులకు వెళ్ళి మోడల్స్‌ను చూపించిన అనంతరం తిరిగి ఈనెల 23వ తేదీ రాత్రి వీరిద్దరూ విజయవాడ వెళ్ళే నిమిత్తం విశాఖపట్నంలో గరుడ ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కారు. గురువారం తెల్లవారుజామున కృష్ణా జిల్లా పొట్టిపాడు టోల్‌గేట్ వద్దకు వచ్చేసరికి నిద్ర నుంచి వారిద్దరూ మేల్కొని చూడగా బ్యాగ్ కన్పించలేదు. అందులోని బంగారు ఆభరణాలతో పాటు తమ వ్యాపార లావాదేవీలు డేటా ఉన్న ల్యాప్‌టాప్ కూడా అపహరణకు గురైందని గుర్తించారు. బస్సు డ్రైవర్ మరో అర్థగంటలో విజయవాడ వెళ్తుందని, అక్కడ ఫిర్యాదు చేయాలని సూచించడంతో వారు విజయవాడ వెళ్ళి ఫిర్యాదు చేశారు. అయితే బస్సు ఆగిన ప్రదేశం ఏలూరు సమీపంలోని ఆశ్రం ఆసుపత్రి కనుక ఆ ప్రాంతంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అక్కడి పోలీసులు సూచించడంతో గురువారం రాత్రి ఏలూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రూరల్ సీఐ అడపా నాగమురళీ ఆధ్వర్యంలో ఎస్ఐ ఎన్.వి.సుభాష్ కేసు నమోదు చేశారు. ఈ కేసును పొట్టిపాడు ప్రాంత స్టేషన్ పరిధికి బదిలీ చేయనున్నట్టు ఎస్ఐ సుభాష్ తెలిపారు.

154 బస్తాల కారం సీజ్

తాడేపల్లిగూడెంలోని ప్రైవేటు ఏసీ గోదాములో విజిలెన్స్ దాడులు

శ్రీవెంకటేశ్వర ట్రేడర్స్‌పై కేసు నమోదు

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

శీతల గిడ్డంగిలో ఉన్న కారం నిల్వలపై విజిలెన్స్‌దాడులు నిర్వహించింది. తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని సుదర్శన్ ప్రైవేటు ఏసీ గోదాములో శ్రీవెంకటేశ్వర ట్రేడర్స్ యజమాని ఉంచిన కారం నిల్వలపై గురువారం విజిలెన్స్ సీఐ ఎస్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. వరంగల్లు నుంచి బస్తాలతో తెచ్చిన కారాన్ని స్థానికంగా ప్యాకెట్లగా మార్చి విక్రయాలు సాగిస్తున్నట్టు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. అదికూడా విజయవాడకు చెందిన విజయ ఏజన్సీ పేరుతో ఉండే ప్యాకెట్లలో కారాన్ని నింపి దానిపైన శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ స్టిక్కర్‌ను అతికించి విక్రయిస్తుండటాన్ని నేరంగా విజిలెన్స్ అధికారులు పరిగణించారు. దాడుల్లో జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కె.వెంకటేశ్వరరావు, ఫుడ్‌సెఫ్టీ ఆఫీసర్ కళ్యాణచక్రవర్తి, విజిలెన్స్ ఏసీటీవో రాజేంద్రప్రసాద్, వీఆర్వో విజయలక్ష్మి దాడుల్లో పాల్గొన్నారు. శ్రీవెంకటేశ్వర ట్రేడర్స్‌కు హోల్‌సేల్ అండ్ రిటైల్ లైసెన్స్ ఉంది. అయితే రీప్యాకింగ్ చేసే వెసులుబాటు లైసెన్స్ లేదని అధికారులు తెలిపారు. ఫలితంగా సుదర్శన్ ఏసీ గోదాముల్లో బస్తాలతో ఉన్న కారాన్ని సీజ్ చేశారు. శ్రీవెంకటేశ్వర ట్రేడర్స్ యజమాని నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. ఏసీ గోదాముల్లో ఉన్న కారానికి సంబంధించి వే బిల్లులతో సహా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. సుదర్శన్ గోదాములో ఉన్న 132 బస్తాలతో పాటు యజమాని ఇంట్లో ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 154 బస్తాల కారం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు సీఐ వెంకటేశ్వరరావు వివరించారు.



తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు



మతిస్థిమితం లేని మహిళ..ఆమెకు జన్మించిన బిడ్డ

అయ్యో పాపం...

కామాంధుడి చేతిలో మోసపోయి నడిరోడ్డుపై ప్రసవించిన మతిస్థిమితం లేని నిర్భాగ్యురాలు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు రక్తం తక్కువగా ఉండటంతో గురువారం రక్తం ఎక్కించారు. ఆసుపత్రి వైద్యులు తల్లీబిడ్డలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. వారి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నట్టు వైద్యులు పేర్కొన్నారు. మతిస్థిమితం లేని ఈ మహిళ తాడేపల్లిగూడెంలోని వ్యాపార కూడళ్ల వద్ద భిక్షాటన చేసేది. మృగాడి దారుణానికి బలై ఆమె గర్భం దాల్చింది. తనకు ఏం జరిగిందో తెలియని అచేతన స్థితిలో తనకు తెలియకుండానే బిడ్డను మోస్తూ పండంటి మగబిడ్డను బుధవారం రోడ్డుపై నడుస్తూనే ప్రసవించింది. తాడేపల్లిగూడెంలోని ఆర్ అండ్‌బీ వసతి గృహం సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇది గమనించిన కొందరు యువకులతో పాటు, ఆర్ఎంపీ డాక్టర్ రాజు, ప్రకాష్, మోహన్‌లు అక్కడికి చేరుకుని ఆమెకు సపర్యలు చేశారు. నడుస్తూ ప్రసవం జరగడంతో ఆ పసిబిడ్డ రోడ్డుపై పడి గాయాలయ్యాయి. వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. 108 వాహనంలో తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

- తాడేపల్లిగూడెం రూరల్



లక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో రోగులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

లక్ష్మీపురంలో వైద్యశిబిరం

జీలుగుమిల్లి : లక్ష్మీపురంలో ఇటీవల జ్వరంతో ఇద్దరు మహిళలు మృతి చెందిన విషయమై 'ఆంధ్ర జ్యోతి'లో గురువారం కథనం కావడంతో వైద్యాధికారులు అప్రమత్తం అయ్యారు. గ్రామంలో వైద్యాధికారి కె.ప్రియదర్శిని ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరాలతో మృతి చెందిన తలారి లీల, కొత్తూరి కుమారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఇంటింటికి తిరిగి గ్రామంలో మరి కొంతమంది జ్వరపీడితులను గుర్తించారు. జ్వరాలతో ఉన్న ఐదుగురి నుంచి రక్తన మూనాలను సేకరించారు. పారిశుధ్యం, దోమల నుంచి రక్షణ, కాచి చల్లార్చిన నీరు తాగటం వంటి విషయాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించినట్టు వైద్యాధికారి తెలిపారు. వైద్య శిబిరంలో సీహెచ్‌వో ఎం.సత్యం నాయుడు, పీహెచ్ఎన్ సంజీవ, హెచ్‌విలు దీనకుమారి, హేమలత, ఇంటిం టా సర్వే జరిపారు. ఆరోగ్య కార్యకర్తలు వెంకటలక్ష్మి, జోగమ్మ, సుభద్ర, ప్రసాద్, రవీంద్రబాబు తదితరులు సర్వేలో పాల్గొన్నారు.

● గుళికలు చల్లుతూ అస్వస్థతకు గురై రైతు మృతి

వసంతవాడ (పెదపాడు) : వసంతవాడకు చెందిన మర్రాపు విశ్వనాథ్ (40) గురువారం తన బావ పొలంలో పొలంలో గుళికలు చల్లుతూ అపస్మారకస్థితిలోకి వెళ్లగా చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ఎన్.వి.సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు. విశ్వనాథ్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

● అనుమానాస్పదంగా ఒకరి మృతి

ఇరగవరం : రేలంగి శివారు ప్రాంతమైన గవర్లపాలెంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందినట్టు ఎస్ఐ గుబ్బల శ్రీనివాస్ తెలిపారు. గవర్లపాలెం గ్రామానికి చెందిన సదరం తులసీరామ్(45) ఉదయం పనికి వెళ్లగా చేలో పాము కరిచిందని స్థానిక రేలంగి పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం తణుకు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.

స్నేహితుడికి టీసీ ఇచ్చారని...

పురుగుల మందు తాగి విద్యార్థి ఆత్మహత్యాయత్నం ● కొవ్వూరులో ఘటన

కొవ్వూరు : స్నేహితుడికి టీసీ ఇచ్చి పంపించడంతో మనస్తాపం చెందిన అతని స్నేహితుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన పట్టణంలో కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి...రాజవరం గ్రామానికి చెందిన మరపట్ల గంగాధర్ స్థానిక బీసీ హాస్టల్‌లో ఉంటూ కొవ్వూరు ప్రభుత్వ బాలురున్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో ఈనెల 23వ తేదీన అసెంబ్లీ జరుగుతున్న సమయంలో పదవ తరగతి విద్యార్థులకు, పీఈటీకి మధ్య వివాదం తలెత్తింది. గంగాధర్‌ను పీఈటీ ఎస్.భాస్కర్ హెయిర్ కటింగ్ చేసుకోలేదేమంటూ చెంపపై కొట్టారని విద్యార్థులు చెబుతున్నారు. ఎందుకు కొడుతున్నారంటూ గంగాధర్ అడ్డుకోపోగా అదుపు తప్పి పీఈటీ కిందకు పడ్డారు. నన్ను కిందకు తోస్తావా.. అంటూ మరలా గంగాధర్‌ను గట్టిగా దండించినట్టు విద్యార్థులు చెబుతున్నారు. ఈ క్రమంలో పీఈటీని గట్టిగా ప్రశ్నించిన గంగాధర్‌ను ఇతర ఉపాధ్యాయుల సహాయంతో అతని తండ్రిని పిలిపించి టీసీ ఇచ్చి పంపించి వేశారు. వసతి గృహంలో తమతో పాటు చదువుకుంటున్న స్నేహితుడికి టీసీ ఇవ్వొద్దని విద్యార్థులంతా ఉపాధ్యాయులను కోరారు. దీనికి నిరాకరించడంతో అదే తరగతిలో చదువుతున్న భీమవరానికి చెందిన బేతా దుర్గాప్రసాద్ మనస్తాపానికి గురై గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పాఠశాల మైదానంలో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమచికిత్స అనంతరం అత్యవసర వైద్యసహాయం కోసం రాజమండ్రి రిఫర్ చేశారు. సమాచారం తెలుసుకున్న పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన దుర్గాప్రసాద్



చికిత్స అందిస్తున్న వైద్య సిబ్బంది

తండ్రి అనుమతితోనే టీసీ ఇచ్చాం : హెచ్‌ఎం

దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.రాంప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో గంగాధర్ ప్రవర్తన బాగాలేదని కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో మిగిలిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గంగాధర్ తండ్రి అనుమతితోనే టీసీ ఇచ్చి పంపించినట్టు తెలిపారు.

ఆది దేవా.. అనుగ్రహించవా..

ఆయన నామంలోని
గకారం జ్ఞానప్రదం,
ణకారం నిర్వాణకరం.
అందుకే ఆయన "గణపతి"!
విఘ్న నిరోధకుడు.. "విఘ్నేశ్వరుడు".
సృష్టిలో ఏదీ తిరస్కరణీయం
కాదనేది గుజ్జురూప సందేశం!
ఆయన నాలుగు చేతులూ
నాలుగు జాతులకూ, నాలుగు దిక్కులకూ,
నాలుగు వేదములకూ, నాలుగు
వర్ణములకూ,
నాలుగు పురుషార్థములకూ
ప్రతీకలు,
ఆయన పరిపూర్ణత్వ పుటీకలు.
ఓంకార రూపంలో ఉండే
ఆయన తొండం
ఆయన "ఆదిదేవుడ"ని
చాటుచెబుతోంది.
వక్రతను
తుండతుండములుగా
ఖండిస్తాడు గనుక
"వక్రతుండుడు"
మూషికం ఆయన
వాహనం..
ఆయనిది గజశరీరం!
అణువులో
అణువుగా..పర్వతంలో
పర్వతంలా వ్యాపించి
ఉంటాననేది ఆయన సందేశం.
ఆయన ఏకదంతం "పరమాత్మ
ఒక్కడే!
అది నేనే..అనే జ్ఞాన ప్రబోధం.
మనది వ్యవసాయ ప్రధాన
దేశం
ఆయన కర్షకుల దైవం.
కనుకనే గరికతో పూజ, ఉండ్రాళ్ల
నివేదన.
ఆయన పెద్ద చెవులు.
ధాన్యాన్ని తూర్పారబట్టే చేటలకు
సంకేతాలు ఆయన బొజ్జ ధాన్యపు గాదె
దానిచుట్టూ ఉండే సర్పాలు
ఎలుకల బారినుంచి ధాన్యాన్ని
రక్షించే రక్షకభటులు.
భాద్రపదశుద్ధ చవితి
ఆయన అవతరణ దినోత్సవం
ఆయను ఆరాధిస్తే, భాద్రపదమాసంలో
ఏనుగు తొండంధారలలో
వర్షాలను కురిపిస్తాడని విశ్వాసం
ఇరవై ఒక్క రకాల పత్రితో పూజ
ప్రకృతి రక్షణకు వజ్రకవచం
ఆ పత్రాలు రుగ్మతల నిర్మూలన ఔషధులు
రసాయనాలు కలిసిన విగ్రహాలు వద్దు..
మట్టి గణపతి విగ్రహాలనే పూజిద్దాం..!
పర్యావరణాన్ని పరిరక్షిద్దాం!

- వీఎస్‌వీ ప్రసాద్,
తణుకు : 8106320576

మట్టి వినాయకుణ్ణి పూజిస్తే భూమాతాను పూజించినట్లే

- భూమి తల్లిని ఎవరు పూజిస్తారో వారికి అష్టఐశ్వర్య భోగభాగ్యాలు
- దర్భముళ్ళ శ్రీనివాస దీక్షితులు, అవధాని, ఫార్మాసిస్టు



భీమవరం క్రైం : మట్టితో చేసిన వినాయకుడిని ఎవరైతే పూజిస్తారో అక్కడ అష్టైశ్వర్య భోగభాగ్యాలతో పాటు కుటుంబమంతా సుఖసంతోషాలతో గడిపే విధంగా వినాయకుని అనుగ్రహం ఉంటుందని అవధాని దర్భముళ్ళ శ్రీనివాసదీక్షితులు అన్నారు. వినాయకచవితి సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేశారు. 30 సంవత్సరాలుగా ఆయన మట్టి వినాయకులను తయారు చేసి పూజిస్తున్నట్టు తెలిపారు. పార్వతీదేవి తన దేహంపై ఉన్న మట్టి నలుసును తీసి వినాయకునిగా తయారు చేసిందని, అందువల్ల వినాయకుడు ఎప్పుడూ మట్టి ఆకారంలో ఉంటే సకల సంతోషాలు కలుగుతాయన్నారు. మట్టితో తయారు చేసిన వినాయకుడిని పూజిస్తే భూమిని పూజించినట్లేనని, వినాయకుడి ప్రతిమను నీటిలో కలపడం వల్ల అది నీరు స్వచ్ఛంగా తయారై జీవులు, వాతావరణం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం రంగులతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను తయారు చేసి వాటిని పూజిస్తున్నారని.. వాటిని నీటిలో కలపడం వల్ల ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయని చెప్పారు. చిన్న విగ్రహమైనా మట్టితో తయారు చేసుకుని పూజించుకుంటే సకల దోషాలు పోతాయని చెప్పారు.

చవితి పందిర్ల సరదా..... తప్పదు నియమాల పరదా



- విగ్రహాల ఏర్పాట్లుకు అనుమతి తప్పని సరి
- అశ్లీన ప్రదర్శనలు నిషేధ
- బలవంతపు చందాలకు పాల్పడితే చర్యలు

నరసాపురం : గణపతి నవరాత్రుల సందడి మొదలైంది. చిన్న, పెద్ద వినాయక చవితి పండుగ ఏర్పాట్లలో పోటీ పడుతున్నారు. ఈసారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా అద్యాత్మిక వాతావరణంలో సాగాలంటే కొన్ని నిబంధనలు, జాగ్రతలు పాటించాలి.. అవి ఏమిటంటే....

- పందిర్ల ఏర్పాటులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమి టీలు జాగ్రతలు తీసుకోవాలి. కనీసం పాదచారులు, ద్విచక్ర వాహనాలు వెళ్లే విధంగా దారి ఏర్పాటు చేసి పందిర్లు నిర్మించుకోవాలి.
- ఇక ఉత్సవ కమిటీలు విధిగా పోలీస్ అనుమతి పొందాలి. ఎన్ని రోజులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారో లిఖితపూరితంగా తెలియ జేయాలి. విగ్రహం సైజు, పందరి వివరాలు వెల్లడించాలి. వలంటీర్లు విధిగా ఉండాలి. పోలీసులు రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహిస్తారు.
- లౌడ్ స్పీకర్లు వినియోగంచరాదు. విద్యుత్ దీపాల ఏర్పాటులో కూడా జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ చౌర్యానికి పాల్పడరాదు.
- మండపాల వద్ద భక్తీ గీతాలే వినిపించాలి. అభ్యంతకరమైన పాటలు వినిపించకూడదు. సాంస్కృతిక కార్యక్రమాలకు విషయానికి వస్తే అశ్లీల నృత్యాలు ప్రదర్శించకూడదు.ఆధ్యాత్మిక కార్యక్రమాలే ఏర్పాటు చేయాలి.
- బలవంతపు చందాలు వసూలు చేయరాదు. భక్తులు, దాతలు ఇచ్చే కానుకల్ని స్వీకరించాలి. బలవంతపు వసూలకు పాల్పడితే పోలీసులు చర్యలు తీసుకునే అవకాశం ఉంది.
- ముగింపు రోజు ఉత్సవాల్లో కూడా జాగ్రత్తలు పాటించాలి. బాణాసంచా కాల్చకూడదు. అశ్లీల నృత్యాలు ప్రదర్శించకూడదు. ప్రతి మండప నిర్వహణ బాధ్యత కమిటీలపైనే ఉంటుంది.ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే దానికి కమిటీలే బాధ్యత వహించాలి.



జంగారెడ్డిగూడెంలో విద్యార్థులు తయారుచేసిన పసుపు వినాయకుడు





చానమిల్లిలో కుంకుడుకాయలతో తయారైన వినాయకుడు



తాడేపల్లిగూడెంలో విగ్రహాలు తయారు చేస్తూ..







తణుకు కొచ్చర్లవారివీధిలో భారీ వినాయకుడు

గణనాయకా.. జయహే..!

లోక నాయకుడు
వినాయకుడు.. ఆదిదేవుడు వినాయకుడు.. ఏ పూజ చేసినా..
ఏ కార్యం తలపెట్టినా మొదటి పూజ ఆయనకే.. విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు .. పిల్లలకు మేధాశక్తిని ,
కోరినవారికి కార్యసిద్ధిని కల్పించే సర్వసిద్ధి ప్రదాయకుడు .. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

మార్కెట్ కళకళ..

వినాయకచవితి అంటే చిన్నా పెద్దా అందరికీ సందడే.. ఒకరోజు ముందు నుంచే హడావుడి మొదలవుతుంది.. పిల్లలంతా పత్రి, పూల కోసం పరుగులు తీస్తుంటారు... మార్కెట్‌లో పూజా సామాగ్రి విక్రయాలతో సందడి నెలకొంది.. పూలు, పత్రి, పాలవెల్లికి అలంకరించే పండ్లు, కాయలు కొనేందుకు వచ్చినవావరితో మార్కెట్ అంతా కళకళలాడింది.. అయితే పూజా సామాగ్రి కొనేవారు మాత్రం ధరలు చూసి అమ్మో అంటున్నారు.. అయినా వినాయకుడి పూజ అంటే అన్నీ కొనాలి కదా..అంటూ ఎవరిస్థాయిని బట్టి వారు కొనుగోలు చేసుకున్నారు.. ఒక కుటుంబ మొత్తం పూజకు అవసరమయ్యేవి కొనాలంటే ఆరువందల రూపాయల దాకా వెచ్చించాల్సి ఉంటుంది...ఇక ధరలు చూస్తే పండ్లు సైజును బట్టి బత్తాయి, యాపిల్ కాయ ఒక్కటి రూ.15 నుంచి 30ల దాకా అమ్మారు.. అలాగే నారింజ, జామ, వెలగ కాయలు ఒక్కటి రూ.10 నుంచి 15 దాకా విక్రయించారు.. అరటిపండ్లు డజను రూ.120 దాకా అమ్మారు.. పూలు ధరలు కూడా ఎక్కువుగానే ఉన్నాయి.. చామంతి పువ్వులు 50 గ్రాములు 20 రూపాయలు, బంతిపువ్వులు 50 గ్రాములు 15 రూపాయలు చొప్పు విక్రయించారు.



ఆచంటలో..



పాలకొల్లులో..



తణుకులో..

పత్రం పూజయామి

21 రకాల పత్రాలతో పూజ

ఆకివీడురూరల్ : ఏ పని తలపెట్టినా విఘ్నాలు తొలగిపోవాలని గణనాధుడైన వినాయకునికి పూజ చేస్తాం. భాద్రపదమాసం చవితి రోజున వినాయక చవితి జరుపుకుంటాం. పూజచేసి స్వామి వద్ద ఉన్న అక్షింతలు వేసుకుని ఆరోజు చంద్రుడుని చూసినా వచ్చే నీలాప నిందలు నుంచి రక్షింపబడతామని నమ్మకం. వినాయకుడిని 21 రకాల పత్రాలతో పూజిస్తే ఎంతో సంతోషిస్తాడని పురాణాలు వెల్లడిస్తున్నాయి. వినాయకుని విగ్రహం కొత్త మట్టితోనే చేయాలి. అనంతరం పూజా మందిరంలో ఆ విగ్రహాన్ని పెట్టి 21 రకాల పత్రాలుతో పూజించాలి.



బృహతీ పత్రం
ములక అని వాడుక భాషలో అంటారు. వంగ ఆకులు మాదిరిగా తెల్లని చారలుండే గుండ్రని పండ్లతో ఉంటాయి.



బిల్వ పత్రం
మారేడు దళం అని పేరు. మూడు ఆకులు ఒకటిగా ఉండి శివునికి చాలా ఇష్టమైనది. మారేడు వృక్షాన్ని మహాలక్ష్మీ అవతారంగా భావిస్తారు.



దూర్వా పత్రం
గరికను దూర్వాపత్రం అంటారు. గరికలో తెల్ల గరిక,నల్ల గరిక ఉంటాయి. ఇవి గణనాధుడికి అత్యంత ప్రీతికరమైనవి.



అపామార్గ పత్రం
ఉత్తరేణి అని పిలుస్తారు. ఆకులు గుండ్రంగా ఉండి, గింజలు ముళ్ల కలిగి ఉంటాయి.



బదరీ పత్రం : రేగు ఆకులు అని పిలుస్తారు. రేగులో జిట్రేగు, గంగరేగు, రేగు అనే మూడు రకాలుంటాయి.



తులసీ పత్రం : తులసి పత్రాలను కేవలం వినాయ క చవితి రోజునే గణనా ధుడికి పూజ చేస్తారు. మిగిలిన రోజులలలో ఆ యన పూజకు ఉపయోగించరు.



చూత పత్రం : శుభకార్యలలో ఉపయోగించే మామిడి ఆకులను చూత పత్రాలు అంటారు. మామి డి తోరణం లేని గృహం పండుగ రోజులలో కానరాదు.



కరవీర పత్రం : గన్నేరు పత్రం అని పిలుస్తారు. తెలుపు, పసుపు,ఎరుపు రంగులలో పువ్వులుంటాయి. శివపూజలో ఈ పువ్వులకు ప్రత్యేకత ఉంది.



మాచీ పత్రం
మాచ పత్రం అనేది వాడుక పదం, చేమంతి జాతికి చెందిన ఈ మొక్క ఆకులు సువాసన భరితంగా ఉంటాయి.



మరికొన్ని పత్రాలు
సీతాఫలంతో పాటు నేరేడు ఆకులతోనూ స్వామి వారిని పూజిస్తారు. వినాయక చవితిరోజు ఈ పత్రాలుతో స్వామి వారిని పూజించి చెరకు, బెల్లం, అటుకులు, ఉండ్రాళ్ళు, కుడు ములు పాయసం నైవేద్యంగా నివేదిస్తే గణనాధుడికి ఎంతో ప్రీతి అని పండితుడు మొవ్వా సుబ్రహ్మణ్య రవి తెలిపారు.



దుత్తూర పత్రం
ఉమ్మెత్త అని పిలుస్తారు. ఇది వంకాయ జాతికి చెందింది. ముళ్ళతో కాయలు ఉంటాయి.



దేవదారు పత్రం : దేవతలకు అత్యంత ప్రీతికరమైన వృక్షం దేవదారు. ఈ ఆకులతో పూజచేస్తే దేవతలు సంతు ష్టులవుతారు.



మరువక పత్రం : దీనిని మరువం అని పిలుస్తా రు. ధవనం, మరువం ఆకులు సువాసన, ఎండిన ఆకులు సైతం సువాసన వెదజల్లుతాయి.



సింధువార పత్రం : వావిల ఆకులు అంటారు. రెండు రకా లుంటాయి. నల్ల వావిల ఎక్కువగా ఉంటుంది. ఐదు ఆకులు కలిగి ఉంటుంది.



దాడిమీపత్రం : దానిమ్మ ఆకులను దాడిమీ పత్రం అంటారు. ఈ వృక్షం ఆకులు, కాయలు, పువ్వులంటే గణనాధుడికి ఎంతో ప్రీతి



విషుకాంతపత్రం : ఇది నీలం తెలుపు పువ్వులుండే చిన్న మొక్క. నీలిరంగు పువ్వులుండే మొక్కను విష్ణుకాంత మొక్కలు అంటారు.



గండలీ పత్రం : లతా దూర్వా అని అంటారు. తీగ మాదిరిగా పాకి కణుపులలో గడ్డి మాదిరి పెరుగుతుంది.



శమీ పత్రం : జమ్మి పత్రినే శమీపత్రి అని అంటారు. శత్రు వినాశని అంటారు.



అశ్వత్థ పత్రం : రావి ఆకులను అశ్వత్థ పత్రమంటారు.



అర్జున పత్రం : మద్ది ఆకులను అర్జునపత్రం అంటారు. అడవులలో పెరుగుతాయి. మర్రి ఆకులను పోలి ఉంటాయి.



అర్క పత్రం : తెల్లజిల్లేడు ఆకులను అర్కపత్రం అంటారు. తెల్లజిల్లేడుతో వినాయక ప్రతిమను పూజిస్తే విశేష ఫలం ఉంటుందని ప్రతీతి.



జాజి పత్రం : సన్నజాజి, మల్లి జాతి మొక్క.. ఈ ఆకులు సువాసన వెదజల్లుతాయి.

What is "Reverse Repo" ?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. **Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. **'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between ________**
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. **What is "Repo"?**
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. **What is "Reverse Repo" ?**
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. **Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. **As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. **When Economic Survey Vol.2 was released?**
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. **Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. **What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. **Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
a) Soft Power: Incredible India 2.0;
b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. **Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. **Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (Eols) till inviting of financial bid. AM consists of which of the following?**
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. **The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. **86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large barrowers?**
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. **The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?**
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. **How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. **When Asset Quality Review (AQR) exercise as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. **CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. **In the abbreviation WALR, the letter W stands for what?**
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. **All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

22. **Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Derivatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. **Who are eligible to issue CPs (Commercial Papers)?**
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. **The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. **Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be _________ .**
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. **The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) d	4) b	7) b	12) a	17) a	22) d
2) b	5) c	8) c	13) d	18) b	23) d
3) c	6) d	9) a	14) b	19) b	24) b
		10) a	15) c	20) b	25) c
		11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఏ/ ఎస్ఎఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఏ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఏసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం


సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్తి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

1) డి	7) ఎ	13) బి	20) డి	27) ఎ	34) సి
2) సి	8) బి	14) సి	21) బి	28) సి	35) సి
3) బి	9) ఎ	15) బి	22) ఎ	29) బి	36) డి
4) సి	10) బి	16) ఎ	23) డి	30) సి	37) డి
5) బి	11) ఎ	17) బి	24) సి	31) సి	38) సి
6) ఎ	12) సి	18) డి	25) సి	32) డి	39) ఎ
		19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com


హుండీ లెక్కింపులో పాల్గొన్న కార్యదర్శి, కమిటీ సభ్యులు

గాంగేశ్వరాలయం హుండీ ఆదాయం రూ. 47 వేలు

కామవరపుకోట : తడికలపూడిలోని గాంగేశ్వరాలయం హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. ఆలయ కార్యదర్శి శంకరరావు మాట్లాడుతూ హుండీ ఆదాయం 47 వేల 780 రూపాయలు వచ్చిందని తెలిపారు. అభివృద్ధి కమిటీ సభ్యులు పెరవలి నాగేశ్వరరావు, అడపా నాగేశ్వరరావు, బళ్ళం కనకరాజు, ప్రసాద్, తదితరుల ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించామన్నారు.

గురుబోధ



విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

ఎన్.సత్యనారాయణ
తెలుగు టీచర్, రావికంపాడు పాఠశాల

విద్యార్థి దశ మానవ జీవితంలో కీలకమైంది. జీవితంలో లక్ష్యాలు నిర్దేశించుకుని ఉన్నతస్థానానికి ఎదిగేందుకు విద్య తొలిమెట్టు. మంచి వ్యక్తిత్వం, సమాజంలో చక్కటి గుర్తింపు పొందేందుకు గురువు బోధనలు ఉపయుక్తం. నీతి, నిజాయతీ, క్రమశిక్షణ, దయాగుణం, మంచి ప్రవర్తన, ఓర్పు, సహనం అనేవి విద్యార్థి దశనుంచి అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం సాధ్యం. అందుకుగాను మేధావుల జీవితాలను, గ్రంథాలను విద్యార్థులు అధ్యయనం చేయాలి.

● కామవరపుకోట

జై గణనాథ..

మార్కెట్‌లో వినాయక చవితి సందడి

చింతలపూడి : వినాయకచవితి పండుగ సందర్భంగా గురువారం మార్కెట్‌లో సందడిగా ఉంది. జోరు వర్షం పడుతున్నప్పటికీ కొనుగోలుదారులతో మార్కెట్ కిటకిటలాడింది. చవితి పందిళ్లలో ఏర్పాటు చేసే విగ్రహాల కోసం విక్రయ కేంద్రాల నుంచి ఆటోలు, వ్యాన్‌ల ద్వారా గ్రామగ్రామాన తరలివెళ్లాయి. మధ్యాహ్నం నుంచి చవితి పూజ కోసం పలు రకాల పండ్లు, పూలు, పత్రి అమ్మకాలు జోరందుకున్నాయి. చింతలపూడిలో 18 చోట్ల పందిళ్ల వేశారు. మెరక వీధిలో 15 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కూరగాయల దుకాణాలు, పూలదుకాణాల్లో కూడా అమ్మకాలు జోరుగా సాగాయి.

లింగపాలెం మండలంలో...

లింగపాలెం : మండలంలో వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి భక్తులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బోగోలు, రంగాపురం, . ధర్మాజీగూడెం, మఠంగూడెం, లింగపాలెం, కొత్తపల్లి, కె. గోకవరం, ములగలంపాడు, బాదరాల, శింగగూడెం, యడవల్లి, కలరాయినగూడెం, యర్రావారిగూడెం, అయ్యప్పరాజుగూడెం తదితర గ్రామాల్లోని ప్రధాన రహదార్ల వద్ద వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు యువకులు టెంట్‌లు, తాటాకు పందిళ్ల వేశారు. వాడవాడలా వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల పాటు జరిగే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు.



లింగపాలెంలో పందిరి వేస్తున్న యువకులు


చింతలపూడిలో పత్రి అమ్మకాలు (ఇన్‌సెట్‌లో) విగ్రహాలు.


మట్టి విగ్రహాలతో విద్యార్థులు

మట్టి గణపతే పర్యావరణ రక్షకుడు

తూర్పుయడవల్లి పాఠశాల హెచ్ఎం భాస్కర్‌కుమార్

కామవరపుకోట : పర్యావరణానికి మేలు చేసేవిధంగా మన పండుగలు జరుపుకోవాల్సిన అవశ్యకత ఉందని తూర్పు యడవల్లి ప్రధానోపాధ్యాయుడు ఏవీఎస్ఎన్ భాస్కర్‌కుమార్ అన్నారు. గురువారం యడవల్లి విద్యార్థులు వినాయక చవితిని పురస్కరించుకుని మట్టితో గణనాథుని విగ్రహాలు తయారు చేసి అలరించారు. ఇదేవిధంగా మండలంలోని అంకాలంపాడు పాఠశాలలో విద్యార్థులు కూడా మట్టితో గణనాథుని విగ్రహాలను తీర్చిదిద్దారు. గ్రామస్థులకు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా వినాయక చవితి జరుపుకుందామంటూ సూచించారు.


మాట్లాడుతున్న ఏవో ముత్యాలరావు

అధిక దిగుబడులు సాధిద్దాం

కామవరపుకోట : వ్యవసాయంలో సరైన సాగు పద్ధతులు అనుసరించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిద్దామని ఏవో డి.ముత్యాలరావు చెప్పారు. గురువారం కళ్ళచెరువులో చంద్రన్న రైతు క్షేత్రం శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు ప్రధానంగా ఆరోగ్యవంతమైన పంటను పండించడం, పొలాన్ని రోజువారీ పరిశీలన చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి వట్టి గంగాధరరావు, ఎంపీటీసీలు పీవీ నాగేశ్వరరావు, ఎస్‌వీవీ సత్యనారాయణ, ఆదర్శ రైతులు వి.శ్రీనివాసరావు, సుబ్బారావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	ఆనందో బ్రహ్మ
శ్రీరత్న	వివేకం
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

వెయ్యి మందికి వినాయకుడి మట్టి ప్రతిమలు పంపిణీ

చింతలపూడి : స్థానిక హయగ్రీవ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి చింతలపూడిలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీని నేర్పించారు. అనంతరం గ్రామంలో వాహనం ద్వారా ప్రతీ ఇంటికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివకుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడకోవడానికి ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. తమ పాఠశాలలో తయారు చేసిన మట్టి విగ్రహాలు 600 మంది విద్యార్థులకు, గ్రామంలో మరో 400 మంది కుటుంబాలకు ఈ విగ్రహాలు పంపిణీ చేశామన్నారు.


గ్రామంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న హయగ్రీవ విద్యార్థులు


యడపల్లి చంద్రన్న క్షేత్రంలో రైతులు, అధికారులు

పొలం గట్లపై కంది పంట వేయాలి

వ్యవసాయాధికారి ప్రదీప్‌కుమార్

చింతలపూడి : వరిపొలాల గట్లపై కంది పంట కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న విత్తనాలను వినియోగించి సాగు చేయాలని వ్యవసాయాధికారి ప్రదీప్‌కుమార్ అన్నారు. గురువారం చింతలపూడి మండలం యండపల్లి గ్రామంలో చంద్రన్న రైతు క్షేత్రం నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు ఇస్తున్న సబ్సిడీ పథకాలు, మెరుగైన సేద్యం, ఆధునిక పద్ధతులు పొలాల ప్రత్యక్ష పర్యవేక్షణ ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయడమే ఈ 'చంద్రన్న అవగాహన' కార్యక్రమం అని అన్నారు. అనంతరం ఒక రైతు పొలంలో వరిపంటను పరిశీలించారు. పొలం గట్లపై రైతులు కంది విత్తనాలను పెట్టి అదనపు ఆదాయం వచ్చేవిధంగా సాగు చేయాలన్నారు. వీటిని దుర్వినియోగం చేయవద్దని హెచ్చరించారు. ఏఈవో శ్రీనివాస్, మోరంపూడి వెంకటేశ్వరరావు, పలువురు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పీఎంపీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

పీఎంపీ మండల అసోసియేషన్ సభ్యులు

చింతలపూడి : పీఎంపీలకు తగిన గుర్తింపు ఇచ్చినందుకు సీఎం చంద్రబాబుకు పీఎంపీ మండల అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. స్థానిక ఎన్‌జీవో హోమ్‌లో గురువారం చింతలపూడి, లింగపాలెం, టి.నరసాపురం మండలాల పీఎంపీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 40 ఏళ్లగా ఈ గుర్తింపు కోసం పీఎంపీలంతా ఎదురుచూస్తున్నారని, రాష్ట్రంలో వేలాదిమంది పీఎంపీలు గ్రామీణ పేదప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి తగిన గుర్తింపు ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడారు. కార్యక్రమంలో సభ్యులు ఎంఎస్ జమా, కార్యదర్శి సత్యనారాయణ, జగన్నాధాచార్యులు, శ్రీనివాసరావు, శర్మ, రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

28 లోపు ఐటీఐ ఎలక్ట్రికల్ ట్రేడ్ కోసం దరఖాస్తులు చేసుకోవాలి

చింతలపూడి : 2017-18 ఐటీఐ ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో చేరేందుకు మూడో విడత కౌన్సెలింగ్‌లో భాగంగా విద్యార్థులు ఈ నెల 28లోపు దరఖాస్తులు చేసుకోవాలని బీవీఎం ఐటీఐ ప్రిన్సిపాల్ ఎ.పవన్‌కుమార్ తెలిపారు. పదో తరగతి అర్హతతో దరఖాస్తు చేసుకుంటే 30న పరిశీలిస్తామని, ఇది చివరి అవకాశంగా భావించి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాంకేతిక విద్యకు అధిక ప్రాధాన్యం ఉందని, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.

28,30న ఉపాధి ఇంటర్వ్యూలు

లింగపాలెం : లింగపాలెం ఎస్‌బీఐ పరిధిలో స్వయం సోపానం ఉపాధికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీ, బీసీ అభ్యర్థులకు ఈనెల 28వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో కృష్ణకుమారి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శింగగూడెం, యడవల్లి, తోటిలకరాయుడు పాలెం గ్రామాల దరఖాస్తుదారులకు జరుగుతాయన్నారు. 30న చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ పరిధిలోని లింగపాలెం, కొత్తపల్లి గ్రామాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులకు బయోమెట్రిక్ విధానంతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున ఆధార్‌కార్డులు తీసుకురావాలని ఆమె తెలిపారు.

గృహ నిర్మాణ ఇసుకకు అనుమతి ఇవ్వండి

చింతలపూడి : ఎన్టీఆర్ గృహనిర్మాణాలకు అవసరమై ఇసుక తరలింపునకు అనుమతి ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. గురువారం చింతలపూడిలో టీడీపీ సమావేశం ఆయన అధ్యక్షత జరిగింది. ఎన్టీఆర్ గృహనిర్మాణాలకు తోటిలక సమీపంలోని తమ్మిలేరు ఏటిగట్టు నుంచి తరలిస్తుంటే అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని కనీసం ఈ గృహనిర్మాణాలకు అధికారులు అనుమతించాలని కోరారు. మండలంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు భవనాల శాఖ వారు రోడ్డు, సిమెంట్ రోడ్డు ఎక్కడెక్కడ వేయాలో పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీడీపీ నాయకులు ఆశీర్వాదం, సీతారామయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, మెహబూబ్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు పాడిరైతుల సన్మానం

దెందులూరు : ఒక రాజకీయ నేతలా కాక, ప్రజా సేవకుడిలా అనునిత్యం ప్రజాసమస్యల పరిష్కారానికి పేదల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చింతమనేని నిజమైన లీడర్ అని కొవ్వలి పాడి రైతులు, గ్రామస్థులు అన్నారు. గురువారం కొవ్వలి గ్రామానికి చెందిన సుమారు 150 మంది పాడి రైతులు, చిన్నసన్నకారు రైతులను ఆదుకునేందుకు రాయితీ ద్వారా పాడి గేదెలను అందించేలా కృషిచేసిన ఎమ్మెల్యేను శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షుడు వెలమాటి అశోకచక్రధరరావు, వడ్లపట్ల పండు, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, ఎంపీటీసీ రజనీకుమారి, సుధాకర్‌రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భారీ వర్షం...


పెదపాడులో వర్షంలో ఇళ్లకు పయనమైన కూలీలు

పెదపాడు/పెదవేగి : ఉరుము, మెరుపు లేకుండా ఒక్కసారిగా కురిసిన కుంభవృష్టి వర్షంతో పెదపాడు, పెదవేగి మండలాల్లో పలు గ్రామాలు తడిసి ముద్దయ్యాయి. ఇటీవల అర కొరగా కురుస్తున్న వర్షాలకు తోడు గురువారం కురిసిన భారీవర్షంతో పల్లపు ప్రాంతాల్లో, రోడ్లపైనా వర్షపునీరు నిలిచిపోయింది. డ్రెయిన్లలో మురుగునీరు పొంగి పొర్లింది. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న చవితి పందిళ్లు తడిసిముద్దయ్యాయి. పండుగ పూజా పత్రి, పూజా సామగ్రి కోసం రోడ్లపైకి వచ్చిన భక్తులు వర్షానికి తడిసిపోయారు. రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన వర్షంతో వ్యవసాయ పనులకు వెళ్లిన కూలీలు వానలోనే ఇళ్లకు తిరుగుపయనమయ్యారు. ప్రైవేటు స్కూళ్ల బంద్ కారణంగా ఇళ్ల వద్దనే ఉన్న చిన్నారులు వర్షంలో కేరింతలు కొడుతూ గడిపారు.


పెదవేగిలో జోరువానలో వెళుతున్న పశువులు

గురు బోధ



క్రమశిక్షణ, ఆసక్తి ఉంటేనే విద్యలో ఉన్నతి సాధ్యం

గారపాటి కనకదుర్గాసునీత,
ఉపాధ్యాయురాలు, దెందులూరు హై స్కూల్

"విద్యార్థుల్లో చిన్న వయసునుంచి ప్రశ్నించే తత్వం, తెలియని విషయాలను తెలుసుకునే ఆసక్తి ఉండాలి. అప్పుడే విద్యలోను చురుగ్గా ఉండగలరు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలు అర్థం కాకపోయినా తల ఊప కుండా అర్థమయ్యేలా ప్రశ్నించి తెలియని విషయాన్ని తెలుసుకోవాలి. దీంతో పాటు విద్యార్థులు అన్ని విషయాలపై పరిజ్ఞానం పెంచుకుని ఎప్పటి హోం మార్కును అప్పుడే పూర్తి చేసుకోవాలి. విద్యార్థులు ఒక లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళి గురువుల మాటను, తల్లిదండ్రుల మాటను గౌరవించి బాగా చదివి అభివృద్ధి చెందాలి."

● దెందులూరు

ప్రోత్సాహకాలతో విద్యార్థులకు మరింత స్ఫూర్తి

- ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్

పెదవేగి : ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం రామశింగవరానికి చెందిన పచ్చిగోళ్ళ శృతి గత ఏడాది జరిగిన పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబర్చడంతో ప్రభుత్వం అందించే ప్రతిభాపురస్కార అవార్డును పొందింది. రూ.20వేల నగదుతోపాటు ప్రశంసాపత్రం, బంగారు పతకాన్ని సీఎం అందించారు. కాగా ఆ విద్యార్థులకు అదనంగా ట్యాబ్‌లను అందిస్తామని ఆనాడు సీఎం చంద్రబాబునాయుడు చెప్పారు. ఈ హామీ మేరకు వచ్చిన ట్యాబ్‌ను ఎమ్మెల్యే ప్రభాకర్ విద్యార్థిని శృతికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాణించే విద్యార్థులను ప్రోత్సహించడం అందరి కర్తవ్యమన్నారు. ప్రోత్సాహకాలతో వారిలో మరింత ఉత్తేజం వస్తుందని, తద్వారా వారి భవిష్యత్ మరింత ఉన్నతంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో ఏం సాధించాలనుకుంటున్నావని విద్యార్థిని శృతిని ఎమ్మెల్యే అడిగారు. దీనిపై తాను ఐఏఎస్ కావాలనుకుంటున్నానని, దీనికోసం ఇప్పటినుంచే కష్టపడి చదువుతున్నానని విద్యార్థిని చెప్పడంతో, ఆశించిన లక్ష్యాన్ని చేరుకుని, భవిష్యత్‌ను బంగారుమయం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రభాకర్, శృతిని అభినందించారు.


విద్యార్థినికి ట్యాబ్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్


దెందులూరు విజయనగేష్ కళాశాలలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న విద్యార్థులు

మట్టి విగ్రహాలనే వినియోగిద్దాం

దెందులూరు : ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలనే వాడాలని, దీనివల్ల పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని దెందులూరు విజయనగేష్ కళాశాల కరస్పాంటెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. గురువారం దెందులూరు విజయనగేష్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి హానిచేసే రంగురంగుల విగ్రహాలు కాకుండా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మట్టి విగ్రహాలను వాడాలంటూ ఉచితంగా పలువురికి అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి రుణాలతో యువత అభివృద్ధికి బాటలు వేసుకోవాలి

● ఎంపీపీ బక్కయ్య సూచన

పెదవేగి : నిరుద్యోగ యువత ఉపాధికి సంబంధించి ప్రభుత్వం స్వయం ఉపాధి సోపానం ద్వారా రుణాలను అందిస్తోందని పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య తెలిపారు. తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకుని, అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న స్వయం ఉపాధి సోపానం అభ్యర్థుల ముఖాముఖిలో గురువారం వేగివాడ గ్రామానికి చెందిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బక్కయ్య మాట్లాడుతూ ప్రజల ఆర్థిక స్వావలంబనను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రుణాలను అందిస్తోందన్నారు. అయితే కొంతమంది లబ్ధిదారులు తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకోకుండా దుర్వినియోగం చేస్తున్నారని చెప్పారు. ఇది ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చుతుందని, అంతేకాక ప్రగతి నిరోధకంగా మారుతుందని ఆయన తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి లబ్ధిదారు తీసుకున్న రుణాన్ని సరైన విధంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ ఇంటర్వ్యూలలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకుడు ఎస్.రవిప్రకాష్, ఈవోఆర్డీ ఎం.బలరామరాజు, కార్యదర్శులు పాల్గొన్నారు.


అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహిస్తున్న దృశ్యం


సహకార బ్యాంకురుణాలను పంపిణీ చేస్తున్న చిత్రం

రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

● ముండూరు సొసైటీ అధ్యక్షుడు రవికుమార్
● 57మందికి రూ.35లక్షలు పంపిణీ

పెదవేగి : పొందిన రుణాన్ని అందరూ అభివృద్ధి చెందడానికి వినియోగించాలని ముండూరు సొసైటీ అధ్యక్షుడు అన్నపనేని రవికుమార్ సూచించారు. పెదవేగి మండలం ముండూరు సహకార సహకార సంఘంనుంచి చిరు వ్యాపారులు, రైతుల అభివృద్ధికి అనుగుణంగా రాయితీ రుణాలను గురువారం అందించారు. తాళ్ళగోకవరం, కె.కన్నాపురం, వేగివాడ, చక్రాయగూడెం గ్రామాలకు చెందిన 57మంది లబ్ధిదారులకు రూ.35 లక్షలు రుణాలుగా అందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది సరైన ఆసరాలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇలా ఎన్నోకుటుంబాలు పేదరికంతో అల్లాడుతున్నాయని, అలాంటివారిని ఆదుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచనల మేరకు పేదలకు రాయితీ రుణాలను అందిస్తున్నామని ఆయన వివరించారు. తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకుని, ఆర్థికాభివృద్ధిని సాధించాలని రవికుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు కొనకళ్ళ గంగారావు, ముండూరు, వేగివాడ ఎంపీటీసీ సభ్యులు బలుసు శ్రీనివాసచౌదరి, బొకినాల రాంబాబు, టీడీపీ నాయకులు నున్నా జానకీరామ్, ఈడ్పుగంటి అనిల్‌కుమార్, కుమారస్వామి, వెంకటరావు, సొసైటీ కార్యదర్శి బీవీఎస్వీ ప్రసాదరావు పాల్గొన్నారు.

హలో.. హలో..

తహసీల్దారు పెదపాడు	
జీజేఎస్‌కుమార్	9491041444
ఎంపీడీవో	
ఎస్. ఆశీర్వాదం	9493742447
మండల వ్యవసాయాధికారి	
గద్దె రమేష్	8886612953
ఏపీఎం (డ్వాక్రా)	
వేణుగోపాల్	949778259
ఎ.ఎస్.ఓ.	
ఈ.ఓ. పెదపాడు	
ఇలియాస్ బేగ్	9440477549
మండల విద్యాశాఖాధికారి	
దేవినేని వెంకటరమణ	9949510531
సబ్ ఇన్‌స్పెక్టర్ పెదపాడు	
కె. రామకృష్ణ	9440796637

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు : 9912392539
పెదపాడు : 9491555163
పెదవేగి : 9440614633


చంద్రన్న రైతు క్షేత్రంతో రైతులకు ప్రయోజనం...

వట్లూరు (పెదపాడు) : పంటల సాగులో రైతులకు సహాయకారిగా, వారికి అవసరమైన మెలకువలు, సాగులో సూచనలతో పాటుగా కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేసేందుకు చంద్రన్న రైతు క్షేత్రం ఎంతగానో ఉపయోగ పడుతుందని పెదపాడు మండల వ్యవసాయాధికారి గద్దె రమేష్ తెలిపారు. పెదపాడు మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వట్లూరు సొసైటీ కార్యాలయ ఆవరణలో చంద్రన్న రైతు క్షేత్రం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులనుద్దేశించి ఏవో రమేష్ మాట్లాడుతూ రైతు పంటల సాగులో చీడపీడలను ఎదుర్కొని సమర్థవంతంగా పంటను పండించేందుకు తగిన సాయాన్ని అందజేస్తామన్నారు. రైతులు కూడా వారు పండించే పంటలు, వాటికి ఏ సమయంలో ఏ ఏ తెగుళ్ళు సంక్రమిస్తాయో తెలుసుకుని, వ్యవసాయాధికారుల సూచనలతో ముందు జాగ్రత్త చర్యలు పాటించినట్లయితే నష్టాలను నివారించుకోవచ్చునన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలోనూ ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని రమేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వట్లూరు పెదచెరువు నీటి సంఘం అధ్యక్షుడు కొమ్మన లక్ష్మణమోహన్ (బుడ్డి), సర్పంచ్ గంచిరీ దేవీకారాణి, గంచిరీ వడ్డీకాసులు, పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



వట్లూరులో జరిగిన చంద్రన్నరైతు క్షేత్రం సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి గద్దె రమేష్

వినాయక చవితి శుభాకాంక్షలు




టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.

మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.



మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.





ఔనా!

ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.


తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



పోలవరంలో ఢిల్లీ బృందం

ప్రాజెక్ట్ నిర్మాణ పనులపై సమీక్ష

ఇంజనీరింగ్ సిబ్బందిని నియమించాలని సూచన

పోలవరం: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంత పనులను పోలవరం అథారిటీ కమిటి క్షుణ్ణంగా పరిశీలించింది. గురువారం ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక కమిటి పట్టిసీమ ఎత్తిపోతల పథకంతో పాటు పోలవరం నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు అథారిటి కమిషనర్ వహరా ఆధ్వర్యంలో మొత్తం 11 మంది సభ్యులు పనులను పరిశీలించారు. వారికి ఈ ఎన్సీఎం. వెంకటేశ్వరరావు పూర్తి వివరాలు తెలిపారు.

పట్టిసీమ ఎత్తిపోతలు ఏడాది కాలంలో పూర్తిచేసి ప్రతీరోజు 8500 క్యూసెక్కుల నీటిని కుడికాలువలోకి తరలిస్తున్నామని, గోదావరి, కృష్ణా అనుసంధానంచేయడం జరిగిందని వివరించారు. అనంతరం పట్టిసీమ డెలివరీ పాయింట్ వద్ద గోదావరి నీరు కుడి కాలువలోకి వెళ్ళే స్పీడు పరిశీలించారు. అక్కడి నుంచి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతానికి చేరుకున్నారు. మధ్యాహ్నం 1 గంట సమయానికి పోలవరం వచ్చిన కమిటీ సభ్యులు రెండు గంటల పాటు స్పిల్‌వే, ఎర్త్ కమ్ రాక్‌పిల్ డ్యాం పరిశీలించారు. ముందుగా ప్రాజెక్టు నమూనా ద్వారా రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ వివరించారు. అక్కడి నుంచి స్పిల్‌వేలో కాంక్రీట్ పనులు, డయా ఫ్రమ్‌వాల్ నిర్మాణ పనులు తెలియజేశారు.



పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలిస్తున్న ఢిల్లీ బృందం, వివరాలు చెబుతున్న కలెక్టర్ భాస్కర్, ఇంజనీరింగ్ అధికారులు

4 గంటల పాటు సుదీర్ఘ సమీక్ష

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై అథారిటి కమిటీ సభ్యులు సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. కమిటి కమిషనర్ వహరా ఆధ్వర్యంలో సభ్యులంతా ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టు పనులు ప్రణాళిక ప్రకారం సాగుతున్నాయా.. జాప్యం ఎందుకు జరుగుతుంది.. అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టులో అవసరమైన ఇంజనీరింగ్ సిబ్బంది పూర్తిస్థాయిలో లేకపోవడం జాప్యానికి ప్రధాన కారణమన్నారు. పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ సిబ్బంది ఉంటే పనుల్లో వేగంతో పాటు నాణ్యత కూడా పెరుగుతుందన్నారు. నిర్వాసితుల సమస్యలు, వారికి అందించిన పునారావాసంపై కూడా చర్చించారు. ఇప్పటివరకు ఎన్ని గ్రామాలు ఖాళీ చేశారు. ఇంకా ఎన్ని ఖాళీ చేయాల్సి ఉంది. ఎంత భూమి ముంపుకుగురవుతుంది. నిర్వాసితులకు పూర్తిస్థాయిలో భూమికి భూమి అందించారా? పునారావాస గ్రామాల్లో గృహాల నిర్మాణంపై ప్రశ్నల వర్షం కురిపించారు.

జలవనరుల శాఖాధికారులు మాట్లాడుతూ స్పిల్‌వేలో కాంక్రీట్ పని నెమ్మదిగా జరుగుతుందన్న విషయంపై ఆ పనిని వేరే కాంట్రాక్ట్ ఏజెన్సీకి కొంత అప్పగించాలని జలవనరుల శాఖాధికారులు తెలుపగా అధి మీ పరిధిలో విషయమని, పని ఏ వేగంతో జరుగుతుందో ముఖ్యం తప్ప మీరు ఏకాంట్రాక్ట్ ఏజెన్సీకి ఇచ్చారు అనేది మీ ఇష్టమన్నారు. ఆర్ అండ్ ఆర్‌పై కలెక్టర్ కె.భాస్కర్, కమిషనర్ రేఖారాణి సమాచారం అందించారు. ఇప్పటివరకు 7 గ్రామాలు ఖాళీ చేసి పునారావాస గ్రామాలకు తరలించామని, ప్రతీ నిర్వాసితుడికి చట్ట ప్రకారం న్యాయం జరుగుతుందన్నారు. భూసేకరణపై రాజమండ్రి భూసేకరణ ప్రత్యేక కలెక్టర్ భానుప్రసాద్ సమాచారం తెలిపారు.

సమీక్షలో కమిటి సభ్యులు మసూద్ హుస్సేన్, అనూస్, పాండియా, బి. బార్గవ, హుస్సేన్ అబ్దుల్లా, చిత్ర, జగన్‌మోహన్ గుప్త , పిపిఎ కార్యదర్శి ఆర్‌కె. గుప్త, సిఈ పరమేశన్, సత్యనారాయణ, గిరిధర్ రెడ్డి, ఎస్ఈ రమేష్ బాబు, ఆర్డీవో లవన్న, డీఎస్పీ రవికుమార్, ట్రాన్స్‌ట్రాయ్ ఎండి చెరుకూరి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

పనులపై సంతృప్తి

పోలవరం ప్రాజెక్టు పనులపై కమిటీ సంతృప్తి వ్యక్తం చేసిందని రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ చెప్పారు. గురువారం పోలవరం వచ్చిన ఆయన మాట్లాడుతూ దేశంలో 18 జాతీయ ప్రాజెక్టులు ఉండగా అత్యంత వేగంగా జరిగే పని పోలవరం అన్నారు. తక్కువ సమయంలో పనులు పూర్తయ్యేవిధంగా ముఖ్యమంత్రి ప్రణాళిక రచించడంతో ఒత్తిడికి గురవుతున్నామని, పనులు మాత్రం చాలా వేగంగా జరుగుతున్నాయన్నారు. అథారిటి కమిటీతో పూర్తిస్థాయిలో ఆర్‌అండ్ ఆర్, భూసేకరణ పనులు జరుగుతున్న తీరుపై చర్చించడం జరుగుతుందన్నారు. పోలవరం పనులపై సీడబ్ల్యూసీ ప్రత్యేక చీఫ్ ఇంజనీర్‌ను నియమించారని, ప్రతీ పని పరిశీలించి కేంద్రానికి పంపడం జరుగుతుందన్నారు. నిధుల విడుదలలో ప్రణాళిక ప్రకారం కాలానికనుగుణంగా విడుదలవుతున్నాయని, మరింత త్వరితంగా విడుదలైతే బాగుంటుందన్నారు. ఇప్పటివరకు జరిగిన పనులకు ఇంకా రూ.5 వేల కోట్లు రావల్సి ఉందన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : ఐజీ



రికార్డులు పరిశీలిస్తున్న ఐజీ విశ్వజిత్

ఏలూరు క్రైం: రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని విశాఖపట్నం కోస్తా రీజియన్ ఐజీ కుమార్ విశ్వజిత్ చెప్పారు. ఏలూరురూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కోస్తా రీజియన్‌లో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, సైబర్ నేరాలు పెరుగుతున్నప్పటికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో వాటిని ఛేదించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఏడాదికి ఏడెనిమిది వేల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, అనేక మంది శాశ్వత వికలాంగులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి యజమానులే ప్రమాదాల్లో మరణించడం వలన వారి కుటుంబాలు వీధిపాలవుతున్నాయన్నారు. ఎక్కువ మంది యువకులు కూడా మరణిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు హైస్పీడ్‌బైక్‌లు ఇస్తున్నారని, తగిన జాగ్రత్తలు తీసుకోకుండా అతివేగంగా వెళ్ళడం వలన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

పశ్చిమగోదావరి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని, మార్చి నుంచి తీసుకున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా 20 శాతం రోడ్డు ప్రమాదాలను తగ్గించగలిగామన్నారు. భవిష్యత్తులో అన్ని శాఖలు సమన్వయంతో రోడ్డు ప్రమాదం తగ్గించడానికి అన్ని రహదారులలో చర్యలు చేపడతామన్నారు. జాతీయ రహదారి విజయవాడ నుంచి గుండుగొలను వరకు ఆరు లైన్లుగా విస్తరణ పనులు చేపట్టి మధ్యలో ఆపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని ఐజి దృష్టికి మీడియా ప్రతినిధులు తీసుకువెళ్ళగా ఆయన స్పందించారు. రోడ్డు సైడు భాగాలను తవ్విన ప్రదేశాల్లో రేడియం రిబ్బన్లను ఏర్పాటు చేయించాలని, అవసరమైన ప్రదేశాల్లో ముందస్తు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించాలని, నేషనల్ హైవే అథారిటీ ప్రతినిధులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని అక్కడే ఉన్న సీఐ అడపా నాగమురళీని ఆదేశించారు. ఏలూరు రూరల్ పరిధిలో 18 కిలోమీటర్లు మేర జాతీయ రహదారిపై రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. కృష్ణా జిల్లాలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకునేవిధంగా అక్కడి ఎస్పీకి ఆదేశాలు జారీ చేస్తామని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు పటిష్టమైన భద్రత ఉందని, ప్రత్యేకించి ఒక సబ్ డివిజన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయనతోపాటు ఎస్పీ ఎం.రవిప్రకాష్, ఏలూరు డీఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు ఉన్నారు. తొలుత ఐజి కుమార్ విశ్వజిత్ ఏలూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకోగా రూరల్ సర్కిల్ పోలీసులు గౌరవ వందనం చేశారు. రూరల్ పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను ఐజీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.



చికిత్స పొందుతున్న పుష్పరాజ్యం, సూర్యారావు

పాస్టర్ దంపతులకు తీవ్రగాయాలు

ఏలూరు క్రైం: మోటారు సైకిల్‌పై వెళ్తున్న పాస్టర్ దంపతులను వెనుక నుంచి లారీ ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం గ్రామానికి చెందిన పంతగాని సూర్యారావు (50), ఆయన భార్య పుష్పరాజ్యం(45) కలిసి మోటారు సైకిల్‌పై గురువారం ఏలూరు బయలుదేరారు. సూర్యారావు పాస్టర్‌గా పనిచేస్తున్నారు. మార్గమధ్యలో గుండుగొలను సెంటర్ వద్ద ఏలూరు రోడ్డులో వారి మోటరు సైకిల్‌ను వెనుక నుంచి (తాడేపల్లిగూడెం వైపు నుంచి) వస్తున్న ఒక లారీ ఢీ కొంది. లారీ చక్రం సూర్యారావు కుడిచేతిపై నుంచి వెళ్ళగా చెయ్యి నుజ్జునుజ్జయ్యింది. పుష్పరాజ్యం కుడికాలు తొడ భాగంపై లారీ చక్రం ఎక్కడంతో కాలు నుజ్జునుజ్జయ్యింది. క్షతగాత్రులను హైవే పెట్రోలింగ్ పోలీసులు హుటాహుటిన ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పుష్పరాజ్యం పరిస్థితి ప్రమాదకరంగా ఉందని వైద్యులు నిర్ధారించారు. ఆసుపత్రి వైద్యులు ఎంఎల్‌సిగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం అందించారు.

ఆస్పత్రి ఉద్యోగిపై చర్యలు

ఏలూరు క్రైం: తోటి ఉద్యోగినితో అసభ్యకరంగా ప్రవర్తించిన ఉద్యోగిపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏలూరు జిల్లా ఆసుపత్రి ట్రామాకేర్‌లో ఎంఎన్‌వోగా ఎం.రాంబాబు పనిచేస్తున్నాడు. థర్డ్‌పార్టీ కాంట్రాక్ట్‌లో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినితో రాంబాబు అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆమె అధికారులకు ఫిర్యాదు చేసింది. ప్రాథమిక విచారణకు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఏవిఆర్ మోహన్ ఆదేశించారు. ఆర్‌ఎంవో డాక్టర్ ఎం.పద్మ, ఏవో వాణి, క్వాలిటీ మేనేజర్ ఝాన్సీ, డాక్టర్ తవ్వా రామ్మోహనరావు విచారించారు. ఆరోపణలు వచ్చిన రాంబాబును విధుల నుంచి తొలగించారు. రాంబాబు గతంలో కూడా రోగి అటెండెంట్‌తో అసభ్యకరంగా ప్రవర్తించడంతో అప్పట్లో కూడా కొద్దినెలలపాటు అతడిని విధుల నుంచి తప్పించారు. మళ్ళీ రాంబాబు మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించాడని అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ సారి అతడిని పూర్తిగా తొలగించనున్నట్లు సమాచారం.

ఇంటివారవుదాం..

ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ బీఎల్‌సీలో జిల్లాకు 4,763 ఇళ్లు మంజూరు

(ఏలూరు సిటీ):

ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్‌కు సంబంధించి బీఎల్‌సీ ఇళ్ల నిర్మాణానికి 2017-18 సంవత్సరానికి సంబంధించి కేటాయింపులు చేశారు. జిల్లావ్యాప్తంగా ఏలూరు నగరంతోపాటు ఏడు మునిసిపాలిటీలకు మొత్తం 4763 ఇళ్లు మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇళ్ళు కేటాయించని రెండు మునిసిపాల్టీలకు సంబంధించి నరసాపురం 470, తాడేపల్లిగూడెంలో 747 ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. వాటికి కూడా త్వరలో ఆమోదం లభించనుంది. వ్యక్తిగతంగా లబ్ధిదారులకు ఇంటి స్థలం ఉంటే బీఎల్‌సీ పథకంలో ఇల్లు నిర్మించుకోవచ్చు. దీనికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల అయ్యాయి. ఒక్కొక్క ఇంటికి రూ.3.50 లక్షలు కేటాయిస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకంలో సమానంగా నిధులు మంజూరుచేస్తున్నాయి. ఎన్టీఆర్ అర్బన్ బీఎల్‌సీ పథకం 2017-18 సంవత్సరానికిగాను ఏలూరు నగరానికి 1,620, నిడదవోలుకు 816, భీమవరం 240, కొవ్వూరు 546, పాలకొల్లు 146, తణుకు 619, జంగారెడ్డిగూడెం 776 ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు కేటాయించిన ఇళ్ళకు లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉంది.

జోరుగా సాగుతున్న ఇళ్ల నిర్మాణం

ఎన్టీఆర్ ఇళ్ల పథకంలో గృహ నిర్మాణాలు ఊపందుకున్నాయి. 2016-17 సంవత్సరానికి జిల్లావ్యాప్తంగా 18,504 ఇళ్ళు కేటాయించారు. ఇందులో ఇప్పటికి 11,572 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇదే పథకంలో 2017-18 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని 15 నియోజకవర్గాలకు కలిపి మొత్తం 17,453 ఇళ్లు మంజూరుచేశారు. నియోజకరర్గానికి ఒక్కొంటికి 1100 చొప్పున ఇళ్లు మంజూరుచేయగా ఏలూరు నియోజకవర్గానికి 450 ఇళ్లు కేటాయించారు. ప్రత్యేక పరిస్థితుల్లో నల్లజర్ల మండలం పోతవరానికి 595, తణుకు మండలం వేల్పూరుకు 1,008 ఇళ్లు కేటాయించారు. జిల్లాలో ఇప్పటికే మూడు వేల ఇళ్ళ నిర్మాణం ప్రారంభమైంది. ఈ పథకంలో ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ.1.50 లక్షలుగా నిర్ణయించారు.

2018-19 సంవత్సరానికి సంబంధించి మొత్తం 15 నియోజకవర్గాలకు సంబంధించి 15,850 ఇళ్లు కేటాయించారు. వీటికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక జరిగింది. ఎన్టీఆర్ గ్రామీణ ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో 2016-17 సంవత్సరానికి 7,240 ఇళ్లు మంజూరు కాగా వీటిలో ఇప్పటికే 1,094 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఇదే పథకంలో 2017-18 సంవత్సరానికి సంబంధించి 6,714 ఇళ్లు మంజూరయ్యాయి. ఈ పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక జరగాల్సి ఉంది. ఈ పథకంలో ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ.2 లక్షలు కేటాయించారు.

టిడ్కో ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఏహెచ్‌పి పథకానికి సంబంధించి 2017-18 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని రెండు మున్సిపాల్టీలు మినహా అన్ని మున్సిపాల్టీలు, ఏలూరు నగరానికి కలిపి మొత్తం 22,222 ఇళ్ళు మంజూరు అయ్యాయి. ఇవి జి+ విధానంలో నిర్మిస్తారు. దీనికి సంబంధించి లబ్ధిదారుల వాటాగా నిర్దేశించిన మొత్తాన్ని చెల్లించవలసి ఉంది. ఈ పథకానికి సంబంధించి ఏలూరు నగరానికి 11,816, నిడదవోలు 1,755, కొవ్వూరు 1,904, తణుకు 2,920, జంగారెడ్డిగూడెం 2107, నరసాపురం 1,720 ఇళ్ళను కేటాయించారు. వీటిని జి+ పథకంలో గ్రూప్ హౌసింగ్‌గా నిర్మిస్తారు. ఇళ్ల నిర్మాణాలు చురుగ్గానే సాగుతున్నాయి.



ప్రైవేట్ పాఠశాలల టీచర్ల ర్యాలీ

బంద్ సక్సెస్

- ఏలూరులో ప్రైవేటు విద్యాసంస్థల మహార్యాలీ
- ప్రత్యేక రక్షణ చట్టం కావాలని డిమాండ్

ఏలూరు అర్బన్ : ప్రైవేటు విద్యాసంస్థల రక్షణకు ప్రభుత్వం చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) డిమాండ్ చేసింది. గురువారం రాష్ట్రశాఖ పిలుపు మేరకు నిర్వహించిన ప్రైవేటు విద్యాసంస్థల బంద్ జిల్లాలో విజయవంతం అయింది. అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను యాజమాన్యాలు స్వచ్ఛందంగా మూసివేశాయి. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఏలూరు చేరుకుని నగరంలో మహార్యాలీ నిర్వహించారు. అపుస్మా జిల్లా అధ్యక్షుడు కోనేరు సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో పిల్లల మధ్య చిన్నచిన్న దుర్ఘటనలు జరిగినప్పుడు సమాజంలోని కొన్ని సంఘాలు దురుద్దేశ స్వప్రయోజనాల కోసం విద్యాసంస్థల మనుగడకు ఆటంకం కలిగిస్తూ చట్టాన్ని తమ చేతిలోకి తీసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలను భూతద్దంలో చూపుతూ పాఠశాల ఆస్తులపైన, యాజమాన్యాలపైన, సిబ్బంది పైన దౌర్జన్యంగా చెలరేగుతూ దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కర్నూలులో విద్యాసంస్థల యజమానులపై విద్యార్థి సంఘాలు చేసిన దాడి అటువంటిదేనని పేర్కొన్నారు. అటువంటి అసాంఘిక శక్తులను ఎదుర్కొనేందుకు ప్రైవేటు విద్యాసంస్థలకు వర్తించేలా ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం జేసీ పులిపాటి కోటేశ్వరరావు, డీఈవో ఆర్‌ఎస్ గంగాభవానిలకు వినతిపత్రాలను అందజేశారు. అపుస్మా ఏలూరు జోన్ అధ్యక్షుడు ఎంఎన్ శ్రీకాంత్ మాట్లాడుతూ మహార్యాలీలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన 5,300 మంది టీచర్లు పాల్గొన్నారని వివరించారు. కార్యక్రమంలో అపుస్మా రాష్ట్ర కోశాధికారి జంగా బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంబీఎస్ శర్మ, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు ఎ.ప్రకాశరావు, పాపారావునాయుడు, ఎంఎస్ఎల్ఎన్ రెడ్డి, గ్జేవియర్, జిల్లా జూనియర్ కళాశాలల సంఘం గౌరవాధ్యక్షుడు ఎంఎస్ఆర్ ఆంజనేయులు, శశి విద్యాసంస్థల డైరెక్టర్ మేకా నరేంద్రకృష్ణ, ఏలూరు జోన్ నాయకులు కె.విజయలక్ష్మి, ఎస్.రాజ్‌కుమార్, తొమ్మిదిజోన్ల అపుస్మా శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.



జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న అపుస్మా నాయకులు



డీఈవోతో మాట్లాడుతున్న ఇస్రో జనరల్ మేనేజర్, తదితరులు

ఇస్రో వారోత్సవాల వేదికగా

సీఆర్ఆర్ కళాశాల

అక్టోబరు 5, 6 తేదీల్లో అంతరిక్షయానం ప్రదర్శనలు, విద్యార్థులకు పరీక్షలు

ఏలూరు అర్బన్ : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఆధ్వర్యంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించేందుకు ఏలూరు సర్ సీఆర్ రెడ్డి కళాశాలను జిల్లాస్థాయి వేదికగా ఎంపిక చేశారు. వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలోని పాఠశాల, కళాశాలల విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించడంతోపాటు సీఆర్‌రెడ్డి కళాశాల ప్రాంగణంలోను, ఆడిటోరియంలోను ప్రత్యేక కార్యక్రమాలను అక్టోబరు 5, 6 తేదీల్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. గురువారం ఇస్రో జనరల్ మేనేజర్ పి.సునీల్, డీజీఎం ఎం.ప్రసాద్, మేనేజర్ విజయ్‌కుమార్, ఇంజనీర్ డి.రవి, ఎం.చైతన్య, కరస్పాండెంట్ యూఎస్ రామ్‌ప్రసాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఆర్‌ఎస్ గంగాభవానిని కలుసుకుని జిల్లాలో వారోత్సవాల నిర్వహణపై చర్చించారు. ఇస్రో జీఎం సునీల్ మాట్లాడుతూ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు అక్టోబరు 4 నుంచి 10వ తేదీ వరకు అన్ని రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 5, 6 తేదీల్లో అంతరిక్షయానం చేసే వ్యోమగాములు, మరమనుషులు, అంతరిక్షయానంలో పలు ఘట్టాలు వంటివి స్కూలు, కళాశాల విద్యార్థులకు ప్రదర్శిస్తారన్నారు.

విద్యార్థులకు 5న పరీక్షలు..

అంతరిక్ష పరిశోధనలపై జిల్లాలోని 300 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్ష నిర్వహించి అందులో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు అక్టోబరు 6న ప్రశంసాపత్రాలు అందజేస్తామని వారు తెలిపారు. అక్టోబరు 5న కళాశాల విద్యార్థులకు ఈ తరహా పరీక్షలు ఉంటాయన్నారు. జిల్లాలో ఇస్రో తలపెట్టిన వారోత్సవాల నిర్వహణకు సహకరించాలని డీఈవోకు విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయి విద్యాధికారులకు ఇస్రో వారోత్సవాల వివరాలను తెలియజేస్తామని డీఈవో హామీ ఇచ్చారు.

డోంట్ డిస్టర్బ్



నిద్రిస్తున్న ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ (ఇన్‌సెట్‌లో) నిద్రలేపుతున్న మరో ఉద్యోగి

జీలుగుమిల్లి ఎంపీడీవో కార్యాలయం నిద్రావస్థలో ఉంది. గురువారం కార్యాలయంలో ఉపాధి ఇంటర్వ్యూలు జరగాల్సి ఉన్నాయి. ఈలోపుగా సూపరింటెండెంట్ కామేశ్వరావు కంప్యూటర్ వద్ద కుర్చీలో కునుకు తీస్తున్నారు. ఫొటో క్లిక్ మనిపించగానే కార్యాలయంలో మరో ఉద్యోగి ఆయనను నిద్రలేపారు. ఇదంతా తెలిసినా తనని కాదన్నట్టు ఆ అధికారి మళ్లీ నిద్రలోకి జారుకున్నారు.

\- జీలుగుమిల్లి



ఇత్తడి హంస రథం రూపొందించిన బాలకృష్ణ

గణనాథుడి హంసరథం

ఇరగవరం : పండుగలలో వినాయకచవితికి ఓ ప్రత్యేకమైన విశిష్టత ఉంటుంది. ఈ పండుగను ఎంతో గొప్పగా నిర్వహించి ప్రత్యేకతను చాటుకోవాలని అందరూ ప్రయత్నించడం సహజం. ఈ నేపథ్యంలోనే ఇరగవరం మండలంలోని రేలంగి గ్రామానికి చెందిన మిరియాల బాలకృష్ణ జిల్లాలో ఎక్కడా లేని విధంగా వినూత్నంగా ఇత్తడి లోహంతో ముందుభాగంలో హంస, వెనుక భాగంలో రథం ఉండేలా హంస వాహనం తయారు చేశారు. నాలుగు నెలల పాటు సుమారు పది మంది కష్టపడి పది లక్షల రూపాయలు వెచ్చించి పూర్తి ఇత్తడితో దీనిని తయారు చేశారు. ఇప్పటికే జిల్లాలో నలుమూలల నుంచి ఈ వాహనంపై గణనాథుడిని ఊరేగింపు నిర్వహించాలని చాలా మంది ముందస్తుగా అడ్వాన్స్‌లు చెల్లించారని ఆయన తెలిపారు.



ములగలంపల్లి- రౌతుగూడెం గ్రామాల మధ్య రహదారిపై నుంచి వెళుతున్న వరదనీరు

రహదారులు జలమయం

గిరిజన గ్రామాల్లో కుండపోత వర్షం

పొంగిపొర్లిన కాలువలు, స్తంభించిన రాకపోకలు

జీలుగుమిల్లి : వర్షంతో పలు రహదారులు జలమయమయ్యాయి. గురువారం మధ్యాహ్నం మండలంలోని గిరిజన గ్రామాల్లో కుండపోతగా వర్షం కురిసింది. దీంతో పలు చోట్ల కాలువలు పొంగి పొర్లాయి. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. ములగలంపల్లి శివారు ఎలకల కాలువ వర్షం నీటికి పొంగి పొర్లింది. దీంతో పదేళ్ల కిందట వచ్చినట్టు వరదనీరు రౌతుగూడెం, ములగలంపల్లి గ్రామాల మధ్య రహదారిపై ప్రవహించింది. సమీపంలో రౌతుగూడెం కాలువ, సంఘం వాగు, అశ్వారావుపేట వాగు పొంగి పొర్లాయి.

బ్యాంక్‌లకు వరుసగా మూడు రోజులు సెలవులు

ఆచంట: ఆగస్టు నెలకు సంబంధించి ఇటీవల బ్యాంక్‌లకు వరుసగా నాలుగు రోజులు సెలవు దినాలు రావడంతో ఖాతాదారులు పలు ఇబ్బందులు పడ్డారు. మరలా ఈ నెల 25, 26, 27 తేదిల్లో వరుసగా మూడు రోజులు బ్యాంక్‌లకు సెలవులు రావడంతో మరలా బ్యాంక్‌లు పనిచేయని పరిస్థితి.

25న వినాయక చవితి, 26న నాల్గవ శనివారం, 27 ఆదివారం వచ్చాయి. దీంతో ఈ మూడు రోజులపాటు బ్యాంక్‌లు పనిచేయకపోవడం వల్ల మరలా నగదు కోసం ఖాతాదారులకు ఇబ్బందులు తప్పవు.

గురు బోధ



లక్ష్యం మీదే దృష్టి పెట్టాలి

జీవీఎస్ సుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం
చెరుకువాడ జడ్పీ హైస్కూల్

" లక్ష్యం లేని సాధన... గురువులేని విద్య ఫలించవు.. అందువల్ల ప్రతి విద్యార్థి తాను జీవితంలో సాధించాల్సిన లక్ష్యాన్ని ఎల్లప్పుడూ గుర్తు చేసుకుంటూ నిరంతర సాధనతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. అందరూ ఏకసంధాగ్రహిలే ఉండరు. అర్ధం కాని దాన్ని బోర్ అని వదిలేయకుండా పలుమార్లు సాధన చేస్తే అదే సులువు అవుతుంది. లెక్కలైనా.. సైన్సయినా.. సోషలైనా ఏ సబ్జెక్టు అయినా వచ్చే వరకూ సాధన చేయాలి. "

● పెనుగొండ

31న పెనుమంత్ర మండల సమావేశం

పెనుమంత్ర: పెనుమంత్ర మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 31న మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కె. సరోజిని అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

హలో .. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఆచంట	: 99891 07578
పెనుగొండ	: 94410 39222
పెనుమంత్ర	: 72879 56822
పోడూరు	: 9948713777

సినిమా గైడ్

ఆచంట :	
కళ్యాణ చక్రవర్తి	లై
వల్లూరు :	
విజయకృష్ణ	జయ జానకి నాయక
పెనుగొండ :	
వినర్వా	డీజే



జిన్నూరు నుంచి గణపతి విగ్రహాలను తీసుకెళ్తున్న ఉత్సవ కమిటీలు



పెనుగొండ కళాశాలలో పంపిణీ చేస్తున్న మట్టి విగ్రహాలు



ఆచంట కచేరీ సెంటర్‌లో ప్రతిమల విక్రయాలు

పూజలకు తరలిన గణనాథులు

పోడూరు: పోడూరు మండలంలో గురువారం వినాయక చవితి పండగ సందడి నెలకొంది. గ్రామాల్లోని ప్రధానవీధుల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు కొబ్బరి ఆకులు, మామిడితోరణాలుతో పందిర్లును అందంగా తీర్చిదిద్దారు. అలాగే వినాయక మట్టి విగ్రహాలును నెలకొల్పి తొమ్మిది రోజులు పాటు గణపతి నవరాత్రి ఉత్సవాలును ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మైకులు ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు పోడూరు పోలీసుల అనుమతి తీసుకొన్నారు. అలాగే ఇళ్లల్లో వినాయక చవితి పండుగ చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. పెనుమదంలో చిన్నారులు గత 8 సంవత్సరాలు క్రితం బాలగణపతి యూత్‌గా ఏర్పడి ఏటా మట్టి గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా మట్టి వినాయకుడుని ప్రతిష్ఠించి ఘనంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించనున్నారు. మండలంలోని అయా గ్రామాలు చవితి పండుగ సందిడితో కళకళలాడు తున్నాయి.

పెనుగొండ: మట్టితో చేసిన వినాయకుని ప్రతిమలతో పూజలే పర్యావరణానికి శ్రేయస్కరమణి పెనుగొండ ఎస్‌వీకేపీ అండ్ డాక్టర్ కెఎస్ రాజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నడింపల్లి సూర్యనారాయణ రాజు అన్నారు. పర్యావరణ పరిరక్షణకు కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు కేవీ సురేష్‌బాబు, టి. దివాకర్, అధ్యాపకులు టి. రమేష్, పీబీవీఎస్ రవికిరన్, డీవీఎస్‌శర్మ పాల్గొన్నారు.

●వినాయక చవితి ఉత్సవాలను పెనుగొండ భాష్యంలో గురువారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. విద్యార్థులు వినాయకుని ప్రతిమలకు పూజలు నిర్వహించి వినాయకులు మాస్కలు ధరించారు. భాష్యం విద్యా సంస్థలు ప్రచురించిన వినాయకుని వ్రత పుస్తకాలను విద్యార్థులకు బహుమతిగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. వెంకట అప్పారావు, చాంప్స్ ఇన్‌చార్జి రాణీ రోజాజీ పాల్గొన్నారు.

ఆచంట: వాడవాడలా వినాయక ప్రతిమలు ఏర్పాటుకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వినాయకుని ప్రతిమలు కొనుగోలు చేసి వివిధ వాహనాల్లో ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా పూజా సామగ్రి వస్తువులకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగిపోయింది. స్థానిక కచేరి సెంటర్ మొత్తం పూజా సామగ్రి దుకాణాలు ఏర్పాటు చేయడంతో కొనుగోలుదారులతో కిటకిటలాడింది. పువ్వులు, బత్తాయి, ఆపిల్, అరటిపండ్లు మొక్కజొన్న పొత్తుల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి.

పెనుమంత్ర: మండలంలో శుక్రవారం నుంచి జరగనున్న వినాయక చవితి ఉత్సవాలకు ఆయా గ్రామాలలో ఉన్న వినాయకుని ఆలయాలను, ఆయా సెంటర్లలో ఏర్పాటు చేస్తున్న వినాయకుని పూజా మండపాలను ఉత్సవ కమిటీలు పందిళ్లు వేసి విద్యుత్ అలంకరణతో ముస్తాబు చేశారు. వినాయకుని విగ్రహాలను శుక్రవారం ఉదయాన్నే ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు జరిపించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో పెనుమంత్ర మార్టేరు, ఆలమూరు, నెగ్గిపూడి జుత్తిగ, తదితర గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలు పలు సెంటర్లలో జరుగనున్నాయి.

తొలగించిన విగ్రహాలు పునః ప్రతిష్ఠించాలి

దళిత సంఘాల నాయకుల డిమాండ్



పెనుగొండ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న దళిత నాయకులు

పెనుగొండ: పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్‌లో తొలగించిన జాతీయ నాయకుల విగ్రహాలను తిరిగి అదే ప్రాంతంలో ప్రతిష్ఠించాల్సిందేనంటూ దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విగ్రహాలు ఏర్పాటులో జరిగిన పెద్దల ఒప్పందంపై దళిత సంఘాల నాయకులతో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో గురువారం పెనుగొండ పంచాయతీ వద్ద పెనుగొండకు చెందిన దళిత నాయకులు, మాల మహానాడు, ఎంఆర్‌పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించి ఏకాభిప్రాయానికి వచ్చారు. ఒప్పందానికి కట్టుబడేలా ముందుగా తొలగించిన విగ్రహాలను అదే ప్రాంతంలో ప్రతిష్ఠించాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడురాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ మాట్లాడుతూ గ్రామంలోని దళిత పేటలకు చెందిన సంఘ నాయకులు నిర్ణయం ప్రకారం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వ యకర్త నన్నేటి పుష్పరాజు, రొక్కాల సురేష్, కడిమి వెంకటేశ్వరరావు, జోషప్, రవి, మెఎరిపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలు బి.హైమావతి దంపతులను సన్మానిస్తున్న సర్పంచ్ నాగబాబు, ఉపసర్పంచ్ విశ్వేశ్వరరావు తదితరులు

హైమవతి విద్యాసేవలు అభినందనీయం

పోడూరు: విద్యార్థులకు ఆటపాటలతో, క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయురాలు బి.హైమవతి అందించిన విద్యాసేవలు అభినందనీయ మని వేడంగి సర్పంచ్ మేకా నాగబాబు అన్నారు. వేడంగి మెయిన్ పాఠశాలలో బదలీ అయిన ఉపాధ్యాయురాలు హైమవతి, శ్రీనివాసరావు దంపతులను గురువారం సర్పంచ్ మేకా నాగబాబు, ఉపసర్పంచ్ బొలిశెట్టి విశ్వేశ్వరరావు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం ఎన్‌వీ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సన్మానసభలో సర్పంచ్ మాట్లాడుతూ ఆమె సత్యసాయిసేవా సమాజం సభ్యురాలుగా సేవా కార్యక్రమాలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ చెల్లబోయిన వెంకటరత్నం, సొసైటీ డైరెక్టర్ కొండేటి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

'సోపానం' ఇంటర్వ్యూలు

పెనుగొండ: ఎంపీడీవో కార్యాలయంలో స్వయం ఉపాధి సోపానం లబ్ధిదారుల ఎంపికకు ములపర్రుకు చెందిన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో పద్మిని తెలిపారు. గురువారం ఇంటర్వ్యూలకు 74 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జూలీ సురేఖ, జడ్పీటీసీ రొంగల రవికుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు సత్తిబాబు, ఉండవల్లి సత్యనారాయణ, చిన్ని, సర్పంచ్‌లు వెలిచేటి బాబూరాజేంద్రప్రసాద్, కడలి మంగాదేవి పాల్గొన్నారు.

ఆచంట: సోపానం పథకంలో లబ్ధిదారుల ఎంపికలో భాగంగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భీమలాపురం ఆంధ్రాబ్యాంక్‌కు సంబంధించి జరిగిన ఇంటర్వ్యూల్లో 80 యూనిట్లుకుగాను సుమారు 160 మంది లబ్ధిదారులు హాజరైనట్లు ఎంపీడీవో ఎస్. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ఇంటర్వ్యూల్లో ఎంపీపీ మేకా పద్మకుమారి, కమిటీ సభ్యులు వల్లూరు సర్పంచ్ బండి హైమావతి, బీరా నర్సింహమూర్తి, బ్యాంక్ మేనేజర్ జి బాలకోటి తదితరులు పాల్గొన్నారు.



కొఠాలపర్రులో క్షేత్ర పరిశీలన

సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలి

పెనుగొండ: పెనుగొండ సాగు ఖర్చులు తగ్గించి, సేంద్రియ, జీవ ఎరువుల వినియోగం పెంపుదల చేయడానికే చంద్రన్న రైతు క్షేత్ర ప్రదర్శన అని ఏవో రాఘవేంద్రరావు అన్నారు. కొఠాలపర్రులో చంద్రన్న రైతు క్షేత్రం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ .అధికారి వి. భాను ప్రకాష్, మార్టేరు డీసీ ఛైర్మన్ గంధం వెంకట్రాజు, రైతులు ఆచంట శ్రీనివాస్, కొవ్వూరి చిట్టి ధర్మారెడ్డి, చలుమూరి శ్రీను, అడ్డగర్ల సత్తిరాజు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దౌర్జన్యం: వైసీపీ

ఆచంట: చంద్రబాబు సర్కార్‌ను బర్తరఫ్ చేయాలని నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కౌరు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆచంటలో స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలో శిల్పా చక్రపాణిరెడ్డిపై టీడీపీ నేతలు దౌర్జన్యం దుర్మార్గమని, ఓటమి భయంతోనే ఇటువంటి దారుణాలకు ఒడిగడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వైట్ల కిషోర్, పార్టీ మండల అధ్యక్షులు ముప్పాళ వెంకటేశ్వరరావు, మండల రైతు విభాగం అధ్యక్షుడు రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టి.డి.పి. ప్రభుత్వ పథకాలు - పేదలకు వరాలు

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

ఉండి ఎమ్మెల్యే కలువపూడి శివ



పాలకోడేరు : ప్రజల అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలను పార్టీలకు అతీతంగా అందరికీ అందిస్తున్నామని, వాటిని ప్రతీఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు అన్నారు. ఉండి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టిస్తున్న ఎమ్మెల్యే శివరామరాజును 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏ పార్టీ చేయనన్ని పనులు నియోజకవర్గంలో చేపట్టామన్నారు. ఇప్పటికే నియోజకవర్గమంతా చంద్రబాబు పిలుపు మేరకు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ సుజలధార ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేశామన్నారు. గ్రామాల్లో పరిశుభ్ర వాతావరణం, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఇంటింటికి మరుగుదొడ్లు,రహదారుల వెంబడి పచ్చని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. ప్రతీఒక్కరూ చదువుకుని ఉజ్వల భవిష్యత్ ఉం డాలనే కాంక్షతో రూ.24 కోట్లతో నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధి, పాఠశాలలకు కావలసిన మౌలిక సదుపాయాలకు బాటలు వేశామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజలు సేద తీరే విధంగా నాలుగు మండలాల్లోను పార్కులు, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టాం. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి గ్రామ ఆదాయాన్ని పెంచే విధంగా డంపింగ్‌యార్డుల నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నాం. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో ముందుకు వెళుతున్నామన్నారు. రాష్ట్రంలో ఐదు నియోజకవర్గాలు స్మార్ట్ నియోజకవర్గాలుగా ఎంపికైతే అందులో ఉండి నియోజకవర్గం ఒక్కటన్నారు. వినాయకచవితి పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని శుభాకాంక్షలు తెలియచేశారు.



కిర్లంపూడి వెళుతున్న బస్సులకు జెండా ఊపుతున్న కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చినిమిల్లి రాయుడు

కాపులను మోసగిస్తున్న టీడీపీ

కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చినిమిల్లి

కిర్లంపూడికి కాపు నాయకులు

వీరవాసరం : కాపుజాతిని అంతం చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తుందని కాపు సామాజిక వర్గాన్ని బీసీలలో చేర్చడంలో నాన్చుడు దోరణితో వ్యవహరిస్తున్నదని కాపుసంఘం జిల్లా అధ్యక్షుడు చినిమిల్లి వెంకటరాయుడు అన్నారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి కాపుసామాజిక వర్గం తగిన గుణపాఠం చెపుతుందన్నారు. గురువారం వీరవాసరం మండలం నుంచి తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు సంఘీభావం తెలియజేసేందుకు వెళుతున్న కాపునాయకుల బస్సుకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కాపు సామాజిక వర్గాన్ని ఆకట్టుకోడానికే కాపులను బీసీల్లో చేరుస్తామని ప్రకటించారని కమిషన్ నివేదిక సాకుతో దీనిని జాప్యం చేస్తున్నారని విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయానికి తీర్మాణం చేసి కేంద్రానికి పంపుతారని ఇది ఎటు తేల్చుకోవటానికి వీలులేని సంఘటనగా ప్రభుత్వం చేస్తున్నదన్నారు. వీరవాసరం మండలం నుంచి వివిధ గ్రామాలకు చెందిన కాపు నాయకులు,కార్యకర్తలు కిర్లంపూడి తరలివెళ్ళారు.మండల కాపుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు మద్దాల సత్యనారాయణమూర్తి యిర్రింకి సుబ్రహ్మణ్యం, చామా వెంకటేశ్వర్రావు, నర్సింహరావు, కూనపరెడ్డి జయరాజు, మద్దాల శ్రీను, బోగిరెడ్డి శ్రీనివాసరావు, తదితరుల ఆధ్వర్యంలో కిర్లంపూడి వెళ్ళారు.

బ్లేడుతో దాడి: ఒకరికి గాయాలు

భీమవరంక్రైం : పట్టణానికి వచ్చిన ఓ వ్యక్తిని మరో వ్యక్తి బ్లేడుతో దాడి చేసి గాయపరిచిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. కాళ్ళ మండలం దొడ్డనపూడి గ్రామానికి చెందిన బుంగా నర్శింహులు పని నిమిత్తం పట్టణానికి వచ్చి బస్టాండ్‌కు వెళ్ళారు. అక్కడ గుర్తు తెలియని వ్యక్తి బ్లేడుతో దాడి చేసి పీక కోయగా తీవ్ర రక్తస్రావం అయింది. స్థానికులు వెంటనే అతడిని ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు భీమవరం ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తెలిపారు. అయితే దీనిపై ఎటువంటి ఫిర్యాదు రాలేదని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

భర్త మోసం చేశాడంటూ ఫిర్యాదు

భీమవరంక్రైం : తన భర్త తనను మోసం చేసి మరొక మహిళను వివాహం చేసుకున్నాడంటూ రెస్ట్‌హౌస్ రోడ్డుకు చెందిన కొల్లా దివ్య వన్‌టౌన్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. దివ్యకు వీరవాసరానికి చెందిన కొల్లా బాపన్ననాయుడు(దొరబాబు)తో2010లో వివాహం జరిగింది అతని కుటుంబసభ్యులు అదనపు కట్నం కోసం వేధించడంతో ఆమె 2015 సంవత్సరంలో వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ కేసును పెద్దల ద్వారా అప్పట్లో రాజీ చేసుకున్నారు. కొన్నినెలల క్రితం దొరబాబు ఇరగవరం మండలం రేలంగి గ్రామానికి చెందిన మరొక మహిళను వివాహం చేసుకోవడంతో ఆ విషయం దివ్యకు తెలిసింది. దీంతో దొరబాబు, అతని కుటుంబసభ్యులు ఐదుగురిపై ఆమె వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ యేసయ్య తెలిపారు.

హామ్ రేడియోపై అవగాహన

భీమవరం ఎడ్యుకేషన్ : అత్యవసర సమయాల్లో కమ్యూనికేషన్ విచ్ఛిన్నమైన సందర్భాల్లో కూడా హామ్ రేడియో సమర్ధవంతమైన సేవలందించిందని, దీనికి హద్దులు లేవని ప్రపంచాన్నంతా ఒకే దేశం ఒకే భాషగా మల్చిందని అకాడమీ ఆఫ్ హామ్ రేడియో ప్రెసిడెంట్ రమేష్‌బాబు అన్నారు. జీవీఐటీ కళాశాల ఈసీఈ డిపార్ట్‌మెంట్, యూత్‌హాస్టల్స్ తాడేరు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు హామ్ రేడియో క్రాష్‌కోర్సు, లైసెన్స్ పొందే విధానం, హామ్ రేడియో పనిచేసే విధానంపై శిక్షణ ఇచ్చారు.భూకంపాలు, సూపర్‌సైక్లోన్స్, సునామీ, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల్లో హామ్‌రేడియో వేలాది ప్రాణాలకు భరోసా ఇచ్చిందని ఉదహరించారు. హామ్ రేడియో లైసెన్స్‌ను ఈసీఈ విద్యార్థులు కలిగి ఉండాలన్నారు.



భీమవరం మార్కెట్‌లో సందడి



తాడేరులో పూజా సామగ్రి విక్రయిస్తున్న దృశ్యం

మార్కెట్‌లో వినాయక చవితి సందడి

భీమవరం రూరల్ : వినాయకచవితి వేడుకలకు ఉపయోగించే పండ్ల ధరలన్నీ అమాంతం పెంచేశారు. అరటి పళ్ళు పెద్దవి డజను రూ.120 అమ్మగా, సమానంగా ఉన్న పళ్ళు రూ.80 ఆపైన కూడా అమ్మారు. వెలక్కాయలు, బత్తాయి, నారింజ, మారేడు కాయ వంటివి ఒక్కొక్కటి రూ.10 చొప్పున అమ్మారు. గతేడాది కంటే ఈ ఏడాది వినాయక పూజాసామాగ్రి అమ్మే చిరువ్యాపారుల సంఖ్య పెరిగింది. చవితి వేడుకలు ఒకరోజు ముందుగానే పట్టణంలో నిర్వహించినట్లుగా కనిపించింది.



వీరవాసరం బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దుకాణాలు

గ్రామాల్లో చవితి వేడుకల ఏర్పాట్లు

వీరవాసరం : గ్రామాల్లో ప్రధాన కూడళ్ళల్లో పందిర్లు నిర్మించారు.విద్యుద్దీలంకరణలు, మామిడితోరణాలు, అరటి చెట్లు అలంకరణ చేశారు. గ్రామ కూడళ్ళల్లో పత్రి దుకాణాలు, పండ్ల దుకాణాలు, మట్టి విగ్రహాల విక్రయం, రంగురంగుల విగ్రహాల విక్రయ దుకాణాలు ఏర్పాటయ్యాయి. పండుగ ఒకరోజు ముందుగానే వచ్చింతా అన్నంత హడావిడి కనిపించింది. గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకచవితి శిబిరాల వద్దకు విగ్రహాలను తరలించేందుకు యువత ఉత్సాహంగా బయలుదేరి విగ్రహాలను తీసుకువచ్చారు. ఇక ప్రతిష్టించి పూజలు చేయడమే తరువాయి.

ధరలు చూస్తే హడల్

భీమవరంటౌన్ : చవితి పండుగ సామాన్య ప్రజలకు భారంగా మారింది.పూజా సామాగ్రి కొనుగోలు చెయ్యాలంటే లెక్కలు వేసుకోవలసి పరిస్థితి నెలకొంది. కొబ్బరికాయ 15 నుంచి 20 నుంచి రూపాయలు, తమలపాకుల మోద 50 రూపాయలకు పైగా అమ్మారు. బత్తాయి. వెలగ, మారేడు, నారింజ, సీతాఫలం జామ వంటి కాయులు ఏదైనా 10 రూపాయలే అమ్మారు. మొక్కజొన్న పొత్తు 10 రూపాయలు ఆపిల్ 20 రూపాయిలు అమ్మారు. పూల ధరలు అయితే మరీదారుణం..20 రూపాయలకు 10 బంతిపువ్వులు ఇచ్చారు.



స్వామివారి ఆలయంలో పూల అలంకరణ దృశ్యం

పంచారామక్షేత్రంలో గణనాథుడికి పూలసేవ

భీమవరం : రంగురంగుల పూలు.. పరిమళాల గుబాళింపు..రకరకాల పూలతో అల్లిన మాలలు స్వామి చెంతకు వెళితే మనసు పులకరిస్తుంది. పంచారామక్షేత్రంలో తొలి పూజలందుకుంటున్న గణనాథుడికి ఎంతో ప్రత్యేకత ఉంది. గణనాథునిపై ఉన్న భక్తితో పట్టణానికి చెందిన మల్లినీడి తిరుమలరావు స్వామివారికి పచ్చిపూలతో అలంకరణ చేయిస్తున్నారు. 13 ఏళ్ళుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.సుమారు రూ.లక్షవరకు ఆయన వెచ్చిస్తున్నారు. తొమ్మిది రోజులు స్వామివారి మందిరాన్ని సర్వాంగ సుందరంగా అలంకరిస్తారు. కడియం నుంచి తీసుకువచ్చిన ప్రత్యేక పూలతో అలంకారం చేస్తున్నారు.

అమిత్‌షా పర్యటన విజయవంతం చేయాలి

వీరవాసరం: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఆంధ్రప్రదేశ్ పర్యటన విజయవంతం చేయటానికి యువమోర్చా, కార్యకర్తలు కృషి చేయాలని మండల యువమోర్చా అధ్యక్షుడు వేంద్ర దివాకర్, మండలశాఖ అధ్యక్షుడు ఆకుల లీలాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా గురువారం సమావేశం నిర్వహించారు. కొల్లి వెంకట్రావు, అడబాల శివ, నర్సింహం, బోగిరెడ్డి బాబ్జి, పుల్లయ్యనాయుడు,ఇళ్ళ లీలా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బేతపూడిలో నేత్రదానం

భీమవరంరూరల్ : బేతపూడి గ్రామం రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న శర్మ మృతి చెందారు. కుటుంబ సభ్యుల అభీష్టం మేరకు నేత్రాల దానం చేశారు. భీమవరం ఏవి రాజు మెమోరియల్ నేత్రదానం సిబ్బంది వచ్చి కార్నియాలను సేకరించారు. వెంప గ్రామంలో ఆయన నివాసం వద్ద శర్మ మృతి పట్ల ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, వీఆర్వో అసోసియేషన్ నాయకులు, సంతాపం తెలియజేశారు.

కాలువలో పెట్టిన మురుగుగొట్టాలు తొలగింపు

వీరవాసరం:వీరవాసరం పశ్చిమకాలువలోకి గట్టువెంబడి ఉన్న కుటుంబాలు ఇళ్ళల్లోని మురుగునీరు గొట్టాలను పెట్టడం వల్ల కలుషిత నీరు కాలువలోనికి చేరుతుందని జనసేన కార్యకర్తలు మీకోసంలో ఫిర్యాదు చేశారు. రెండు నెలల కిందట వీరవాసరంలో మీకోసంలో ఫిర్యాదు అందజేసినప్పటికీ పంచాయతీ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఏలూరులో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు గురువారం పశ్చిమకాలువ గట్టును ఉన్న మురుగునీరు గొట్టాలను ఐఎస్ఎల్ గొట్టాలను పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సమయంలో గొట్టాలను పెట్టిన కుటుంబాలకు చెందిన వారు పంచాయతీ సిబ్బందిపై వాగ్వాదానికి దిగారు. ఫిర్యాదుదారులు కొండ్రెడ్డి గిరీష్, కొల్లా శ్రీను గండి మహేష్, బండారు సత్యకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

నిర్వాహకుడి అరెస్ట్.. విటుడు పరార్

బాధితురాలు ఏలూరు స్వధార్ హోమ్‌కు తరలింపు

భీమవరంక్రైం : గుట్టుచప్పుడు కాకుండా ఓ నివాసంలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాపై పోలీసులు దాడి చేశారు. భీమవరం పట్టణంలోని సుంకరపద్దయ్య వీధిలోని మాతా అపార్ట్‌మెంట్ వెనుక ఈ వ్యవహారానికి సంబంధించి భీమవరం వన్‌టౌన్ సీఐ డి.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన కోరాడ సత్యనారాయణ తన భార్య ఇంట్లో లేని సమయంలో కొంతకాలంగా వ్యభిచారం నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. బయట నుంచి యువతులను ఇంటికి తీసుకువచ్చి వ్యభిచారం చేయిస్తున్నాడు. బుధవారం రాత్రి ఓ యువతిని దూర ప్రాంతం నుంచి తీసుకువచ్చి ఇంట్లో వ్యభిచారం చేయిస్తుండగా పక్కా సమాచారంతో వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వరరావు దాడి చేశారు. ఈ దాడిలో నిర్వాహకుడు సత్యనారాయణతో పాటు బాధితురాలిని అదుపులోకి తీసుకున్నారు.విటుడు పరారయ్యాడు. సత్యనారాయణను బుధవారం కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించింది. బాధితురాలిని ప్రభుత్వాసుపత్రిలో వైద్యం నిర్వహించి ఏలూరు స్వధార్ హోమ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు.



వినాయకుడికి 50కేజీల భారీ లడ్డూ

దేవరపల్లి : వినాయక చవితి సందర్భంగా దేవరపల్లిలోని తాపేశ్వరం భక్తాంజనేయ స్వీట్ షాపు నిర్వాహకులు 50 కేజీల లడ్డూను తయారు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక వినాయకుడి ఆలయంలో అందజేస్తామన్నారు. ఏటా భారీ లడ్డూను తయారు చేసి గణేష్ ఉత్సవాల సందర్భంగా ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని, ఈ ఏడాది కూడా అలాగే అందిస్తున్నామి పేర్కొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తనీయం

కోటి 20లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

ద్వారకాతిరుమల : తాగునీరు ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడానికి ఒక కోటి 20లక్షల రూపాయలతో మండలంలోని ఆరు గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణాలు చేపట్టామని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలో మహదేవపురం, గుణ్ణంపల్లి, పంగిడిగూడెం, హనుమాలగూడెం, వెంకటకృష్ణాపురం, దొరసానిపాడు గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి గురువారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో గ్రామాల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటికే సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టామని, అలాగే బీటీ రోడ్ల నిర్మాణం కూడా చేశామన్నారు. పూర్తిస్థాయిలో గ్రామ ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడుగు, బలహీన వర్గాల వారికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు. అలాగే చంద్రన్న బీమా బడుగు వర్గాల వారికి వరమని అన్నారు. అర్హులైన అందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మహదేవపురం, గుణ్ణంపల్లి, పంగిడిగూడెం ఒక్కొక్క గ్రామానికి 19లక్షల రూపాయలతో 40వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ హెడ్‌ట్యాంకు నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే హనుమాలగూడెం, వెంకటకృష్ణాపురం గ్రామాల్లో 17లక్షల రూపాయలతో 30వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. దొరసానిపాడులో రూ.27లక్షలతో 60వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్, టీడీపీ మండలాధ్యక్షుడు సుంకవల్లి బ్రహ్మయ్య, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని సోంబాబు, జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీరమణి, ఎంపీటీసీలు పాముల నాగేశ్వరరావు, రాయపాటి సోమేశ్వరరావు, దొరసానిపాడు సర్పంచ్ మొగతడకల సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు పోలిన శ్రీను, కారుమంచి మురళీ, లంకా సత్తిపండు, తదితరులు పాల్గొన్నారు.



ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

గురు బోధ



క్రమశిక్షణతో
విద్యనభ్యసించాలి

దేవానందరావు, ఉపాధ్యాయుడు, ద్వారకాతిరుమల పాఠశాల

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి. విద్యార్థులు ఎక్కువగా కష్టపడి ఇష్టంగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకుని విద్యార్థులు విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలతో, విద్యాప్రమాణాలతో విద్యను అందించడం జరుగుతుంది.

● ద్వారకా తిరుమల

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో
అధిక దిగుబడి సాధించాలి

గోపాలపురం : రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని అధిక దిగుబడులు పొందాలని వ్యవసాయాధికారి పి.పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని చిట్యాలలో గురువారం వరి పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ రైతుల పొలాల్లో విచ్చలవిడిగా పురుగు మందులు, రసాయనిక ఎరువులు వాడవద్దన్నారు. వాటి వల్ల భూమి సారాన్ని కోల్పోయి గుల్ల బారిపోతుందన్నారు. పంట దిగుబడి దెబ్బతింటుందన్నారు. పచ్చి రొట్ట తదితర ప్రకృతి ఎరువులతో వ్యవసాయం చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించవచ్చన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రాయితీలపై అందిస్తున్న వ్యవసాయ పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారి ఎ.దేవానందం, ఏఈవో కె.గంగాధరం, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు కందులను పంపిణీ చేస్తున్న ఏవో పి.పవన్‌కుమార్

ఎరువుల వాడకంపై అవగాహన

ద్వారకాతిరుమల : చంద్రన్న రైతుక్షేత్రంలో భాగంగా మండలంలోని ఐఎస్ రాఘవాపురంలో వరి పంట పొలాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ మాట్లాడుతూ వరి పంటలో కాండం తొలిచే పురుగులను గుర్తించామన్నారు. అలాగే అగ్గి తెగులు నివారణకు ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పొలం గట్లపై కంది, ఆముదం, బంతి పూల పంటలను వేసుకోవాలని తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన వ్యవసాయ యంత్ర పరికరాలను సబ్సిడీపై అందజేస్తున్నామని ఆయన తెలిపారు.



బ్యాంకు ముందు నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

బ్యాంక్ వద్ద యువకుల నిరసన

దేవరపల్లి : గౌరిపట్నం ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ తీరును నిరసిస్తూ గ్రామంలోని దళిత యువకులు బ్యాంక్ ఎదుట గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. గౌరిపట్నం సర్పంచ్‌ను అవమానపర్చిన బ్యాంక్ మేనేజర్‌ను తక్షణం సస్పెండ్ చేయాలని ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేరిపో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రాబ్యాంక్ పరిధిలో 28మందికి రుణాలు ఇవ్వాల్సి ఉండగా పది మందికి మాత్రమే ఇస్తానని బ్యాంక్ మేనేజర్ అంటున్నారని, కనీసం 20మందికైనా ఇవ్వమని కోరితే దళితులు దొంగలు అంటూ వ్యాఖ్యానించారన్నారు. ఆయనపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాగా సంఘటన ప్రాంతానికి వచ్చిన ఎస్ఐ బ్యాంక్ మేనేజర్ సౌమ్యరాజన్ మహంతితోనూ, ఆందోళనకారులతోనూ మంతనాలు జరిపారు. బ్యాంక్ మేనేజర్ 28 మందికి రుణాలు ఇస్తానని ఒప్పుకోవడంతో ఆందోళనకారులకు సర్ది చెప్పి ఎస్ఐ ఆందోళన విరమింపజేశారు.

సాయి ఆలయాల్లో భక్తుల పూజలు

ద్వారకాతిరుమల : మండలంలోని ద్వారకాతిరుమల, సిహెచ్.పోతేపల్లి, దొరసానిపాడు, దేవినేనివారిగూడెం గ్రామాల్లో గల సాయిబాబా దేవాలయాల్లో గురువారంను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పూజల తోపాటు సాయిబాబాకు హారతులు ఇచ్చారు. సాయి భక్తులు అధిక సంఖ్యలో సాయిబాబాను దర్శించుకుని తరించారు. మండలంలో ఆయా గ్రామాల్లోని సాయిబాబా ఆలయాల్లోను ప్రత్యేక పూజలు చేశారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

ద్వారకాతిరుమల : మండలంలోని ఎం.నాగులపల్లి గ్రామానికి చెందిన నార్ని రాఘవులు (85) అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఐ.వీర్రాజు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాఘవులు ఈ నెల 21న ఉదయం ఇంటి నుంచి బయలుదేరి భీమడోలు వెళ్లాడు. భీమడోలు నుంచి కొవ్వూరుకు బస్సులో వెళ్లినట్టు తెలిపారు. అయితే కాలువ గట్టుపై ఆయన దుస్తులు దొరకడంతో తాడిపూడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అయితే ఆయన కుమారుడు నార్ని సుబ్బారావు ఆ దుస్తులు తమ తండ్రివి అన్నట్టుగా గుర్తించినట్టు తెలిపారు. అయితే రాఘవులు ఆచూకీ తెలవకపోవడంతో అదృశ్యంగా కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల		
నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	17.00	27.00
50 కేజీల బస్తా..		
	850	1350

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

శ్రీనాథ్	నేనే రాజు నేనే మంత్రి
రామనాథ్	జయ జానకి నాయకా

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	లై

అనంతపల్లి :

అన్నపూర్ణ	లై

మార్కెట్‌లో
చవితి సందడి

గోపాలపురం : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజా సామగ్రి కొనుగోళ్లతో గురువారం మార్కెట్‌లో మంచి గిరాకీ ఏర్పడింది. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న వినాయకుడి ఆలయాల్లో శుక్రవారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అందుకు అవసరమైన పూజా సామగ్రిలో భాగంగా వివిధ రకాల పత్రులు, పువ్వులు, కాయలు, వినాయకుడి విగ్రహాలను దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ప్రకృతి అందించే పండ్లు, పువ్వులతో గణనాథుడిని పూజిస్తే మంచి జరుగుతుందని ఏడాదిలో జరిగే మొట్ట మొదటి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ నివేదిక

నల్లజర్ల : ఉపాధి హామీ పథకంలో భాగంగా నల్లజర్ల మండలంలో 2016-17 సంవత్సరాలకు సంబంధించిన జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం నివేదికలను బహిర్గతం చేసింది. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా వేదికలో మండలంలో మొత్తం రూ.24కోట్ల 58లక్షల 31వేల 205 నిధులతో జరిగిన పనులపై తనిఖీలు చేసినట్టు బృందం పేర్కొంది. రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ టీ నందిని రిపోర్టును తెలియజేశారు. ఎక్కువ శాతం పనులు ఎక్స్‌కవేటర్‌లతోను, బినామీలతో లొకేషన్ మార్పులు చేసినట్టు గుర్తించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జమ్ముల సతీష్, జడ్పీటీసీ కొఠారు అనంతలక్ష్మి, యలమాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నల్లజర్లలో ప్రజావేదిక నిర్వహిస్తున్న దృశ్యం

నిర్మలగిరిలో సైకిల్ స్టాండ్ ప్రారంభం

దేవరపల్లి : నిర్మలగిరిలో ఇటీవల ద్విచక్ర వాహనాల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున్న వాహనాలు నిలిపే ప్రదేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని నిర్మలగిరి పుణ్యక్షేత్ర డైరెక్టర్ రాయప్పను కోరామని దేవరపల్లి ఎస్ఐ పి.వాసు తెలిపారు. గురువారం ఆయన గౌరిపట్నం నిర్మలగిరి పుణ్యక్షేత్రం వద్ద సైకిల్ స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల దొంగతనాలు ఎక్కువయ్యాయని, కొన్ని వాహనాలను మాత్రమే పట్టుకోగలిగామని, వాటిని జాగ్రత్త పరిచే ప్రదేశం ఉంటే దొంగతనాలు జరగకుండా ఉంటాయని పేర్కొన్నారు. గౌరిపట్నంకు చెందిన కుండా విజయ్, వెంకటేశ్వరరావు స్టాండ్ ఏర్పాటుకు అంగీకరించారని తెలిపారు. కార్యక్రమంలో పుణ్య క్షేత్ర డైరెక్టర్ రాయప్ప, కె.వెంకటేశ్వరరావు, కుండా విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు కౌన్సిల్ సమావేశం

జంగారెడ్డిగూడెం: ఈనెల 26న కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించనున్నట్టు జంగారెడ్డిగూడెం నగరపంచాయతీ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశ మందిరంలో ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించనున్నామన్నారు.

రేపు మండల సమావేశం

ఈనెల 26న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో పి.శ్రీదేవి తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశానికి అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలన్నారు.

జై జై గణేశా..

గణేశ్ ఉత్సవాలకు ఆలయాలు, మండపాలు ముస్తాబు



పట్టణంలో చవితి వేడుకలకు సిద్ధం చేసిన విగ్రహాలు..



పూజా సామగ్రి కొనుగోళ్లు

జంగారెడ్డిగూడెం: వినాయక చవితిని ఘనంగా నిర్వహించుకునేందుకు భక్తులు సిద్ధమయ్యారు. ఊరురా.. వీధివీధినా శుక్రవారం గణనాథుడు కొలువుదీరనున్నాడు. మండపాలు, ఉత్సవ పందిళ్లు రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఈ క్రమంలో గురువారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని పూజ, విగ్రహాల సామగ్రి మార్కెట్లు కిటకిటలాడాయి.

• నవరాత్రి వినాయక చవితి వేడుకలకు రంగం సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం ప్రారంభం అయ్యే వినాయక చవితి వేడుకలకు వారం పది రోజుల నుంచే ఏర్పాట్లను ప్రారంభించారు. పట్టణంలో ప్రతీ వీధిలో చవితి పందిళ్లు ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల 5, 7, 9, 11 రోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. దీనికి గాను ఒక నెల రోజుల ముందు నుంచే ఉత్సవ కమిటీలను వేసుకుని ఏర్పాట్లను చూస్తుంటారు.

• భారీ ఏర్పాట్లు

జంగారెడ్డిగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్, ఆటోనగర్, బైపాస్ ఎస్సార్ బంక్ వద్ద, కాకర్ల కాంప్లెక్స్, గంగానమ్మ గుడిసెంటర్, మరికొన్ని ప్రాంతాల్లో ఏటా భారీగా ఉత్సవాలను నిర్వహిస్తారు. భారీ విగ్రహాలను తీసుకువచ్చి ఉత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉత్సవ విగ్రహాలను నిర్మించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. వర్షాలు వచ్చినా, గాలిదుమ్ము వచ్చినా ఉత్సవాలకు ఎటువంటి ఆటంకం కల్గకుండా ఉత్సవ మూర్తి కదల కుండా ఉండేందుకు ప్రత్యేక స్టేజీలు, పందిరను సిద్ధం చేస్తున్నారు.

• జిగేల్ జిగేల్

ప్రతీ ఏటా పట్టణంలో నిర్వహించే భారీ వినాయక ఉత్సవాల్లో జిగేల్ మనిపించే లైటింగ్‌లు ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకునే విధంగా విద్యుత్ కాంతులను వెలిగిస్తుంటారు. బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసే ఉత్సవాలు ఎంతో ఘనంగా ఉంటాయి. బస్టాండ్ నుంచి అటు సౌభాగ్య థియేటర్ వరకు ఉన్న రెండు ప్రధాన రహదారులపై వాహనాలు వెళ్ళేందుకు వీలుగా భారీగా విద్యుత్ అలంకరణలు చేస్తారు. ఉత్సవాలు ముగిసే వరకు కూడా సాయంత్రం చీకటి పడినప్పటి నుంచి విద్యుత్ కాంతులతో ఈ రోడ్డంతా జిగేల్ మంటుంది. అలాగే గంగానమ్మ గుడి సెంటర్, బైపాస్ రోడ్డు ఎస్ఆర్ బంక్ వద్ద ఏర్పాటు చేసే విద్యుత్ కాంతులు ఎంతో ఆకర్షణంగా పండుగ వాతావరణాన్ని సృష్టిస్తాయి. అలాగే పట్టణంలో వీధివీధిలో వెలసి ఉత్సవ విగ్రహాలు, మైక్ సెట్‌లు, విద్యుత్ కాంతులతో అంతా సందడి చేస్తారు. ఇప్పటికే చాలా చోట్ల ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి.

• మార్కెట్ కళకళ

చవితి సందర్భంగా పట్టణంలో భారీ సంఖ్యలో వివిధ రూపాల్లో తయారు చేసిన వినాయకుని విగ్రహాలు గురువారం భారీ సంఖ్యలో అమ్ముడుపోయాయి. పట్టణ పరిసర ప్రాంతాలతో పాటు బయట మండలాలు, జిల్లాల నుంచి ఇక్కడకు వచ్చి విగ్రహాలను కొనుగోలు చేశారు. వీటితో పాటు పూజా సామాగ్రిలు, పండ్లు, పువ్వులు, పత్రులు కూడా మార్కెట్‌లో అమ్మకాలు బాగా జరిగాయి. వీటి ధరలు ఆకాశాన్నంటాయి.

గురు బోధ



సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

దేవప్రియం, ఉపాధ్యాయుడు

సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. విద్యార్థులకు బాల్యం నుంచి విద్యతోపాటు క్రీడలు, సామాజిక సేవ వంటి వాటిపై అవగాహన కల్పించాలి. సమాజంలో అన్ని వర్గాల వారికి విద్యను సమానంగా అందించాల్సి ఉంది. విద్యార్థుల్లో పోటీతత్వం అలవర్చుకోవాలి. సత్ ప్రవర్తన కలిగిన యువకులు దేశానికి ఎంతో అవసరం. యువకులు అన్ని రంగాల్లోరాణించే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులదే.

● జంగారెడ్డిగూడెం టౌన్



మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

మట్టి వినాయకుడి ప్రతిమలు పంపిణీ

జంగారెడ్డిగూడెం: పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా ప్రతీ ఒక్కరూ వినాయకుని మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు చేయాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు కోరారు. సుమారు 800 మట్టి ప్రతిమలను పట్టణంలోని రాజీవ్‌నగర్, డాంగేనగర్, బుట్టాయిగూడెం రోడ్, కొవ్వూరురోడ్ తదితర ప్రాంతాల్లో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిషత్ సభ్యులు కె.కృష్ణకుమార్, కె.జ్యోతి ప్రకాష్, బీజేపీ సభ్యులు వేమూరి శ్రీనివాస్, కొప్పాక శ్రీనివాసరావు, మల్లాది శ్రీను, యుగంధర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

పే అండ్ యూజ్ టాయిలెట్స్ ప్రారంభం

జంగారెడ్డిగూడెం : శ్రీనివాసపురం రోడ్‌లోని మార్కెట్‌లో పే అండ్ యూజ్ టాయిలెట్స్‌ను గురువారం నగరపంచాయతీ ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే ప్రజలకు ఈ టాయ్‌లెట్స్ అట్టూరి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ అట్టూరి రామమోహనరావు, కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరాజు, చింతల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

జంగారెడ్డిగూడెం: పంగిడిగూడెం రోడ్‌లోని రామయ్యపేట-పైడిపాక కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతుల కల్పనకు జంగారెడ్డిగూడెం వారధి స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తున్నదని సంస్థ ఉపాధ్యక్షురాలు స్వాతి కపిల తెలిపారు. గురువారం సంస్థ ప్రతినిధులు పాఠశాలను సందర్శించి అక్కడ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ కేవీఎన్ ధనకుమార్, కపిల హరినాధబాబు, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు చల్లారి మాణిక్యాలరావు, జివ్వాజి ఉమావెంకటేష్, సభ్యులు వబిలిశెట్టి ప్రవీణ్, హెచ్ఎం బిరుదుగడ్డ ఆశిబాబు, ఉపాధ్యాయురాలు వై.తిరుపతమ్మ పాల్గొన్నారు.



ప్రమాదాలు అదుపు చేయడంపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

జంగారెడ్డిగూడెం: అగ్నిప్రమాదాలు సంభవించిన పుడు అప్రమత్తంగా ఉండాలని జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్ర అధికారి కె.శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని సౌభాగ్య థియేటర్‌లో సిబ్బంది, యాజమాన్యానికి అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో థియేటర్ యాజమాన్యం, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

రెండు పోస్టాఫీసులు ప్రారంభం

కుక్కునూరు : కొత్తగా రెండు బ్రాంచ్ పోస్టాఫీసులను ఏలూరు పోస్టల్ సూపరింటెండెంట్ ప్రసాద్ గురువారం ప్రారంభించారు. గణపవరం, సీతారామనగరం గ్రామాల్లో పోస్టాఫీసును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్, సర్పంచ్ కురసం సత్యనారాయణ, పోస్టల్ సిబ్బంది బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మట్టి ప్రతిమలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మట్టి గణేశ్ ప్రతిమల పోటీ

జంగారెడ్డిగూడెం: ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గణేశుల మట్టి విగ్రహాల పోటీ నిర్వహించారు. సుమారు 290 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ పోటీల్లో పాల్గొని మట్టి, పిండి, పసుపు, కూరగాయలు, నవధాన్యాలు, పేపర్, పూలు, చెట్ల బెరడు వంటి కాలుష్యరహిత పదార్థాలతో తయారు చేసిన వివిధ రకాల వినాయకుని విగ్రహాలను పోటీలో ఉంచారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, 13 ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలను ప్రోత్సహించాల్సి అవసరం ఉన్నదన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సుభాష్‌రెడ్డి, సింధూషారెడ్డి, సంగీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మద్దిలో గణేశ్‌కు ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం: చవితిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 8 గంటలకు గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పెన్మెత్స విశ్వనాథరాజు, ఛైర్మన్ యిందుకూరి రంగరాజు తెలిపారు. ఆలయంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరస్వామిని, మద్ది ఆంజనేయస్వామిని దర్శించుకోవాలని భక్తులకు కోరారు.

పాఠశాలకు పుస్తకాలు అందజేత

జంగారెడ్డిగూడెం : విద్యార్థుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తిని కలిగించాలని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ కెవిఎన్ ధనకుమార్ అన్నారు. పైడిపాక-రామయ్యపేట కాలనీలోని పాఠశాలకు గురువారం లైబ్రరీ బుక్స్‌ను రోటరీ సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చల్లారి మాణిక్యాలరావు, కోశాధికారి ఎస్ఆర్ఎంటి రెడ్డి, హెచ్ఎం బి.ఆశిబాబు ఉన్నారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	జయ జానకి నాయక
,, స్క్రీన్-2	అనబెలా
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	లై

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	: 9603519823
,, టౌన్	: 9866666757
కుక్కునూరు	: 9440255016
వేలేరుపాడు	: 9440242054



ప్రమాదంలో మూగ జీవాలు



జాతీయ రహదారికి ఇరుపక్కలా ఉన్న పశువులు

గామన్ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారి జంక్షన్ అసలే ప్రమాదకరం.. వాహన రాకపోకలు పెరిగి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. పలువురు రైతులు ఇవేమీ పట్టించుకోకుండా పశువులను కృష్ణారావు చెరువు వద్ద ప్రమాదకర మలుపునకు రెండు వైపులా కడుతున్నారు. ఒక్కోసారి అవి లేచి రహదారి వైపు రావడంతో అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి పూట చీకటిలో గేదెలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. అవి కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. రహదారికి ఇరుపక్కలా కడుతున్న పశువులను తొలగించాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు విన్నవించినప్పటికి స్థానిక రైతుల్లో మార్పు రావడం లేదు. అధికారులు సైతం హెచ్చరికలు, నోటీసులు జారీ చేసినప్పటికి ఫలితం ఉండడం లేదు. ఇటీవల ఈ జంక్షన్‌లో ఎదురెదురుగా రెండు లారీలు ఢీ కొట్టడంతో భారీ ప్రమాదం జరిగింది. ఇకనైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- కొవ్వూరు టౌన్

గామన్ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారికి ఇరుపక్కలా పశువులను కట్టిన దృశ్యం



గురు బోధ



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నాం

ఎ.ఆంజనేయరాజు,
ఉపాధ్యాయుడు, కొవ్వూరు

"ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి పౌష్టికాహారం, యూనిఫాం, పుస్తకాలు అందజేస్తున్నాం. గత మూడు సంవత్సరాలుగా ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్ సహకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. దూర ప్రాంతాల నుంచి వచ్చే బాలికలకు ప్రభుత్వం ఉచితంగా సైకిళ్లను అందజేస్తుంది. విద్యార్థుల సామర్థ్యం పెంచే విధంగా బోధనోపకరణాల సహాయంతో విద్యను బోధించడం జరుగుతుంది. తల్లిదండ్రులు గమనించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలి."

● కొవ్వూరు



మార్కెట్‌లో చవితి సందడి..!

కొవ్వూరు టౌన్ : వినాయక చవితి పండుగ నేపథ్యంలో గురువారం పూజా సామగ్రి అమ్మకాలతో మార్కెట్ కిటకిటలాడింది. అయితే సామాగ్రి ధరలు భక్తులను బెంబేలెత్తించాయి. పువ్వులు, పత్రి నుంచి ఏది కొనాలన్నా అధిక ధర కారణంగా సామాన్యులు ఆవేదన చెందారు. అయినప్పటికీ శక్తి కొలది వినాయక చవితిని భారీగా నిర్వహించేందుకు ఇంటింటా సన్నద్ధమవుతున్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డుతోపాటు ఆర్డీవో కార్యాలయం వద్ద రోడ్డుకు ఇరుపక్కలా దుకాణాలు ఏర్పాటు చేశారు. ఒక పక్క రంగు రంగుల విగ్రహాలు, మరో పక్క మట్టి గణపతి ప్రతిమల దుకాణాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం నుంచి కురిసిన వర్షానికి చవితి దుకాణదారులు ఇబ్బందులకు గురయ్యారు. పట్టణంలో సుమారు 60కి పైగా చవితి పందిర్లను ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేశాయి. మండలంలోని గ్రామాల్లోనూ వినాయక చవితి మండపాలు భారీగా ఏర్పాటు చేశారు.



వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

మట్టి గణపతికి జై కొడదాం

కొవ్వూరు టౌన్ : మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదామని డాక్టర్ ఎస్ఆర్‌కె హైస్కూల్ కరస్పాండెంట్ ఏఎస్.రవీంద్ర అన్నారు. గురువారం డాక్టర్ ఎస్ఆర్‌కె హైస్కూల్‌లో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణాన్ని మామిడి తోరణాలు, అరటి చెట్లు కట్టి మారేడు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి మట్టి మహా గణపతులను తయారు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.రష్మిత, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్టీసీ సమాచారం..

- ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న రాధారాణి

రోడ్డు పనులకు భూమిపూజ

కొవ్వూరు టౌన్ : పట్టణాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. గురువారం పట్టణంలో 15 లక్షల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునిసిపల్ హైస్కూల్‌లో స్కూల్ డెవలప్‌మెంట్ ఫండ్ రూ.5.40 లక్షలతో 101 మీటర్లు సీసీ రోడ్డు చేపడుతున్నామన్నారు. రూ.3.50 లక్షలతో విద్యార్థులకు సైకిల్ షెడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. 15వ వార్డు బ్రిడ్జిపేటలో రూ.5.50లక్షలతో 80 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ టి.నాగేంద్రకుమార్, కౌన్సిలర్ బి.మేరీ సువార్త, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మురుకొండ రమేష్, కురుకూరి శివరామకృష్ణ, కాంట్రాక్టర్ ఆలీ ఉన్నారు.



మట్టి ప్రతిమలు ప్రదర్శిస్తున్న పిల్లలమర్రి లక్ష్మీనారాయణశర్మ, చారిటబుల్ సభ్యులు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

చర్మకారుల సంక్షేమానికి కృషి చేయాలి

కొవ్వూరు : చర్మకారుల సంక్షేమానికి రాష్ట్రవ్యాప్తంగా మినీ, మెగా లెదర్ పార్కులు ఏర్పాటు చేయాలని చర్మకారుల సంక్షేమ సమితి రాష్ట్రవ్యవస్థాపక అధ్యక్షుడు రేలంగి శ్యామ్ అన్నారు. గురువారం స్థానిక మెయిన్ రోడ్డులోని అల్లూరి సీతారామరాజు జంక్షన్‌లో చర్మకారుల కార్యకరుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో మెగా లెదర్ పార్కులు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎక్సైజ్ మంత్రి జవహర్ ప్రకటనలు చేస్తున్నారు తప్ప ప్రణాళికలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేతి వృత్తులపై జీవనం సాగిస్తున్నా డప్పు, చెప్పు, కళాకారులు ఏ విదమైన పింఛన్‌లు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చర్మకారులకు ప్రత్యేక ప్యాకేజీ విడుదల చేయాలని కోరారు. రోడ్డు పక్కల కుమ్మరి, కమ్మరి, మంగలి, మేదర వంటి చేతి వృత్తులు చేసుకుని జీవనం సాగిస్తున్న వారిని గుర్తించి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. మునిసిపాలిటీల పరిధిలో ఉన్న ఖాళీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించి చేతి వృత్తుల వారికి ఇవ్వాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సనమండ్ర వీరాస్వామి, మేడూరి వెంకట్రావు, ఈశ్వరి, సాంబశివరావు, అప్పలసూరి, కల్యాణి, నేకూరి వెంకటరత్నం పాల్గొన్నారు.

కాకినాడ కార్పొరేషన్‌లో

మంత్రి జవహర్ ప్రచారం

కొవ్వూరు : తూర్పు గోదావరి జిల్లా కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్‌కు త్వరలో జరగనున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి తరపున ఎక్సైజ్ శాఖ మంత్రి కెఎస్.జవహర్ ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్పొరేషన్‌లోని 7, 32, 37 వార్డుల్లో టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా గురువారం ప్రచారం కొనసాగించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేస్తామని అదే స్ఫూర్తితో కాకినాడ కార్పొరేషన్‌ను టీడీపీ కైవసం చేసుకుంటుందని మంత్రి జవహర్ అన్నారు. మంత్రి వెంట జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, బూరుగుపల్లి వీర రాఘవులు, పసలపూడి బోసు, కరుటూరి సతీష్, ముళ్లపూడి భాస్కరరావు, మద్దుకూరి రవి ప్రసాద్ పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

కొవ్వూరు టౌన్ : గణపతి మట్టి విగ్రహాలకే పూజలు చేయాలని ప్రముఖ పండితుడు తుట్టగుంట భైరవమూర్తి అన్నారు. గురువారం పిల్లలమర్రి లక్ష్మీనారాయణ శర్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కార్యదర్శి పిల్లల మురళీకృష్ణ, సోదరుల సహకారంతో వినాయకుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భైవర మూర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులనే పూజించాలన్నారు. రసాయనాలు వినియోగించిన విగ్రహాలను పూర్తిగా నివారించాలన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకుని మట్టి ప్రతిమలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. అనంతరం పలువురికి వినాయకుడి మట్టి ప్రతిమలను పంపినీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పరిమి రాధ, ముప్పరాజు శ్రీనివాస్, చాదుకుమారి గారిని కల్లూరి లక్ష్మీనారాయణ, సలాది సందీప్‌కుమార్, నండూరి రావు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కొవ్వూరు :

గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి

చాగల్లు :

వెంకటకృష్ణ	జయ జానకి నాయక
వెంకట్రామా	లై



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో చంద్రశేఖర్

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

పెరవలి : రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించి పంటలు పండించాలని వ్యవసాయాధికారి టి.చంద్రశేఖర్ అన్నారు. ముక్కామలలో గురువారం నిర్వహించిన చంద్రన్న రైతు క్షేత్రం సమా వేశంలో ఆయన మాట్లాడారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో బద్రి, ఎంపీఈవో రవి, సీఆర్‌పీ లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



తాళ్ళపూడి నుంచి ఏలూరు తరలివెళుతున్న ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు

ప్రైవేటు పాఠశాలలు బంద్

తాళ్ళపూడి : ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలని కోరుతూ మండలంలోని ప్రైవేటు విద్యా సంస్థలు గురు వారం పాఠశాలలను బంద్ చేశారు. ఈ మేరకు ఏలూరులో జరిగిన బంద్‌లో పాల్గొనడానికి బస్సులలో తరలివెళ్ళారు. అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు పాఠశా లలు బంద్ చేసి జిల్లా కేంద్రానికి బయలుదేరారు. వివిధ సంఘాల ముసుగులో అసాంఘిక శక్తులు ప్రైవేటు విద్యా సంస్థలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయని దీనిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేపటామన్నారు. మండలంలోని మాంటిస్సోరీ, సాయివిద్యానికే తన్, తదితర పాఠశాలల కరెస్పాండెంట్‌లు పాఠశాలలను మూసి ఏలూరులో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు.



పాముకాటుకు గురైన బాధితుడికి చికిత్సను అందిస్తున్న వైద్యులు

పాము కాటు - తప్పిన ప్రమాదం

తాళ్ళపూడి : పాము కాటుకు గురైన వెంటనే బాధితుడు చాకచ క్యంగా వ్యవహరించడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. బల్లిపాడుకు చెందిన రైతు వీ.శేషగిరిరావు గురువారం ఉదయం పొలం పనులు చేసుకుంటుండగా ప్రమాదవ శాత్తు పాముకాటుకు గుర య్యాడు. పాము కాటుకు గురైన వెంటనే బాధితుడు చాకచక్యంగా వ్యవ హరించాడు. సమీపంలో ఉన్న రైతులు సకాలంలో తాళ్ళపూడి ప్రాథమిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసురావడంతో వైద్యులు హుటాహుటిన స్పందించి చికిత్సను ప్రారంభించారు. ఏఎస్‌వీ వ్యాక్సిన్ అందించడంతో బాధితుడు కోలుకుంటున్నాడు. సకాలంలో ఆస్పత్రికి తీసుకురావడంతో ప్రమాదం తప్పిందని వైద్యులు కే.చంద్రశేఖర్ తెలిపారు.

ఇంటర్వ్యూలకు అభ్యర్థులు హాజరు

ఉండ్రాజవరం: ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సోపానం ఇంటర్వ్యూలు నిర్వహించారు. వడ్లూరు, సత్యవాడ, కె.సావరం గ్రామాలకు చెందిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అలివేలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కనిపించని 'చెత్తశుద్ధి'



గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే....

చెత్త నుంచి సంపద సేకరణ కేంద్రాల ఏర్పాటుపై నిర్లక్ష్యం

పెరవలి : పల్లెపల్లెకు చెత్త నుంచి సంపద సేకరణ కేంద్రాలు అంటూ అట్టహాసంగా ప్రకటించారు. అయితే కేంద్రాల ఏర్పాటులో పూర్తిగా నిర్లక్ష్యం కనిపిస్తుంది. దీంతో పలు గ్రామాల్లో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛ భారత్‌లో భాగంగా గ్రామాల్లో సేకరించి చెత్తను వర్మికంపోస్టు ప్రొసెసింగ్ యూనిట్ల ద్వారా వేరు చేసి దాని నుంచి గ్రామ పంచాయతీలకు ఆదాయం కల్పించవచ్చుననే ఉద్దేశంతో 'చెత్త నుంచి సంపద సేకరణ' పథకానికి శ్రీకారం చుట్టింది.దీనిలో భాగంగా ప్రతీ గ్రామానికి ఒక డంపింగ్ యార్డు నిర్మించాలని ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు అందాయి. అయితే ఇంత వరకూ ఆ పథకంపై ఎటువంటి కదలిక లేదు. మండలంలో 18 గ్రామాలకు కానూరులో మాత్రమే చెత్త నుంచి సంపద సేకరణ కేంద్రాన్ని నిర్మించారు. అజ్జరంలో దాదాపుగా పూర్తికావచ్చింది. మిగిలిన గ్రామాల్లో స్థల సేకరణ దశలో ఉన్నాయి.అయితే కొన్ని గ్రామాల్లో నిర్మాణం పూర్తయినవి కూడా

నిరూపయోగంగానే ఉన్నాయి. కానూరులో డంపింగ్‌యార్డు నిర్మించి ఏడాదవుతున్నా నిరుపయోగంగా వదిలి వేశారు. అధికారులు ఈ డంపింగ్‌యార్డు నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







గణపతి నవరాత్రి ఉత్సవాలకు భారీ సెట్టింగులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం, పెరవలిలో పూజా సామగ్రి అమ్మకాలు, ఉండ్రాజవరంలో వినాయక ఆలయంవద్ద అలంకరణ దృశ్యం

వినాయక చవితికి ముస్తాబు

వినాయక చవితి వేడుకలకు ముస్తాబైన చాగల్లు

చాగల్లు : గణపతి నవరాత్రి వేడుకలకు చాగల్లు ముస్తాబైంది. రాష్ట్ర స్థాయిలోనే ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతంలో భారీ సెట్టింగులు, దేవతా మూర్తుల రూపాల్లో విద్యుత్ దీపాల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. రాత్రి వేళల్లో ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాల్లో పేరుపొందిన కళాకారులు పాల్గొంటారు. సత్య హరిశ్చంద్ర, కురుక్షేత్రం, గయోపాఖ్యానం, చింతామణి వంటి పౌరాణిక నాటకాలు, సినీ మ్యూజికల్ నైట్ వంటి కార్యక్రమాలు విశేషంగా చెప్పుకోవచ్చును. ఉత్సవాలు సందర్భంగా తొమ్మిది రోజుల పాటు గ్రామంలోని ప్రతి ఇల్లు బంధు మిత్రులతో కళకళలాడుతుంది. చాగల్లు తెలగా సంఘం, వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల్లో పోటాపోటీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సినీ కళాకారులు, రాజకీయ ప్రముఖులకు సన్మాన కార్యక్రమాలు ఉంటాయి.

చాగల్లు తెలగా సంఘం కళావేదికపై శుక్రవారం రాత్రి 8గంటలకు టీవీ ఆర్టిస్టు ఎస్.భారతిచే హరికథ కాలక్షేపం అనంతరం 9గంటలకు ఏలూరు నృత్యాంజలి కళానికేతన్ వారిచే కూచిపూడి జానపద నృత్య ప్రదర్శన కార్యక్రమాలు జరుగుతాయి. వర్తక సంఘం కళా వేదికపై టీవీ కళాకారిణి స్వర్ణలతచే హరికథ కాలక్షేపం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మట్టి గణపయ్యనే పూజిద్దాం

తిరుగుడుమెట్ట(తాళ్ళపూడి) : పర్యావరణ పరి రక్షణకు భకుల్తంతా మట్టి గణపతినే పూజించాలని తిరుగుడుమెట్ట ఎంపీపీయూపీ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు వీటీ.విల్సన్‌రాజు కోరారు. ప్రాథమిక విద్య దశ నుంచి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ విద్యార్థి పాటుపడాలన్నారు. రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాలకు ప్రాముఖ్యతను ఇవ్వకూడదని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను వినియోగించడం, అలాగే ప్లాస్టిక్‌ను వినియోగించడం వల్ల తలెత్తే హానికర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు తల్లిదండ్రులకు తెలియజేసి మట్టి ప్రతిమలను కొను గోలు చేయించాలన్నారు. గురువారం పాఠశాల ఆవ రణలో విద్యార్థులతో మట్టిగణపతి ప్రతిమను తయా రు చేయించారు. మట్టి గణ పతి విగ్రహాలనే పూజిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్ర మంలో జేపీ రామకృష్ణ, జీవీకే రాజు, తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపూడిలో సామగ్రిని కొనుగోలు చేస్తున్న మహిళలు

జోరు వానలోను.. మార్కెట్ కిటకిట..!

తాళ్ళపూడి : జోరుగా కురు స్తున్న వానను సైతం లెక్క చే యకుండా వినాయక చవితి వేడుకకు అవసరమైన సామగ్రి కొనుగోళ్లతో మార్కెట్ కిటకిటలాడింది. ఒక్క రోజు వ్యాపారంలో ఏదో రకంగా సొమ్ము చేసుకోవడానికి దుకాణదారులు వర్షంలో నానా తిప్పలు పడ్డారు. ప్లాస్టిక్ బరకాలు దుకాణాలకు కప్పి మరీ వ్యాపా రాన్ని కొనసాగించారు. గురువారం సామగ్రి కొను గోలు చేయడానికి వచ్చిన జనంతో మార్కెట్ పోటె త్తింది. రసాయనిక రంగులతో కూడిన విగ్రహాలు ప్రజలను ఆకర్షించే విధంగా అమర్చినా ప్రజలు మొగ్గు చూపలేదు. అప్పటికప్పుడు గోదావరి మన్నుతో తయారు చేసిన మట్టి గణపతి ప్రతిమలు కొనుగోలుకే ప్రజలు ప్రాధాన్యమిచ్చారు. పలు రకాలు పండ్లు, పూలు, మట్టి ప్రతిమల అమ్మకాలతో మార్కె ట్‌లో సందడి నెలకొంది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఒక్కసారిగా చేరుకోవడంతో ధరలు అమాంతంగా పెరిగిపోయాయి.

పల్లెపల్లెనా చవితి సందడి...

పెరవలి : పల్లెపల్లెనా చవితి సందడి కనిపించింది.. చవితి ఏర్పాట్లలో గురువారం భక్తులు నిమగ్నమయ్యారు.ప్రతీ గ్రామంలో నాలుగు విగ్రహాలకు తగ్గకుండా స్థానికులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. కాలుష్య నివారణకు మట్టి విగ్రహాలను పూజిం చాలనే నినాదంతో ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలనే కొనుగోలు చేసేలా మొగ్గు చూపారు. పెరవలి, ఖండవల్లి, కానూరు గ్రామాల్లో వినాయక చవితికి కావాల్సిన పూజా సామగ్రి అమ్మకాలు జోరుగా సాగాయి.

ఉండ్రాజవరం: మండలంలో వినాయక చవితి వేడుకలను ఉత్సాహం జరుపుకునేందుకు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక పందిళ్లు వేసి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఉండ్రాజవరం, పాలంగి, మోర్త, వేలివెన్ను తదితర గ్రామాల్లో శుక్రవారం చవితి వేడుకలకు ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయాలు వద్ద విద్యుత్ కాంతులు వెదజల్లేలా కటౌట్లు ఏర్పాటు చేశారు. మండలం కేంద్రమైన ఉండ్రాజవరంలో చవితి సామగ్రి అమ్మకాలు జోరుగా సాగాయి.

గురు బోధ



విద్యార్థులపై దృష్టి ఉండాలి

ఎన్‌వీ రమణారెడ్డి, హెచ్‌ఎం, తాడిపర్రు

విద్యార్థి ప్రవర్తన తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. పాఠశాలకు సక్రమంగా వెళుతున్నాడో లేదో.. ఎంత వరకూ మార్కులు సాధిస్తున్నారు.. చదువులో ఎలా ఉంటున్నాడు.. తదితర అంశాలపై తల్లిదండ్రులకు సమాచారం ఉంటే.. విద్యార్థి భవిష్యత్‌పై పట్టు సాధించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందిస్తున్నారు. ప్రభుత్వ విద్య పట్ల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి. ప్రతీ విద్యార్థిపై ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక పర్యవేక్షణతో విద్యను బోధించాలి. విద్యలో వెనుకబడిన విద్యార్థుల పై దృష్టి కేంద్రీకరించాలి.

● ఉండ్రాజవరం



కిటకిటలాడిన బస్టాండ్

నిడదవోలు : వినాయకచవితి సందర్భంగా గురువారం నిడదవోలు పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్ స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో కిటకిటలాడింది. నిడదవోలు పరిసర ప్రాంతాల్లోని కార్పొరేట్ పాఠశాలలకు శుక్ర, శని ఆదివారాలు సెలవులు కావడంతో విద్యార్థులు స్వగ్రామాలకు తరలి వెళ్లారు. దీనితో పట్టణంలోని బస్టాండ్ రైల్వే స్టేషన్ కిటకిటలాడింది.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 8465083765
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	వివేకం
రాధాకృష్ణ	నేనేరాజు నేనే మంత్రి
గణపతి	జయజానకీ నాయక

చవితి సందడి..



నిడదవోలు : పట్టణంలో చవితి సందడి కనిపించింది. మార్కెట్ అంతా కొనుగోలుదారులతో కిటకిటలాడింది. చవితి సామగ్రి కొనుగోలుకు భక్తజనం పోటెత్తారు. వ్యాపారులు కూడా భారీగా చవితి సామగ్రి ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి కాస్త స్తబ్దుగా ఉన్న మార్కెట్ కాస్తా సాయంత్రానికి వినాయకచవితి పూజా వస్తువుల విక్రయాలతో కళకళలాడింది. దీంతో గురువారం నిడదవోలు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్, గణేష్ చౌక్ కళకళలాడాయి. పత్రి, వినాయక ప్రతిమలు, కొబ్బరికాయలు అరటి పండ్లు, యాపిల్, జామ, దానిమ్మ తదితర రకాలు పండ్లు, చామంతులు,బంతి తదితర రకాల పువ్వుల దుకాణాలు ఏర్పాటు చేశారు. ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు పడుతున్నా మార్కెట్‌లో విక్రయాలు జోరుగా సాగాయి. పూజా సామగ్రి ధరలు పెరగడంతో భక్తులు ఉన్నంతలోనే పూజా సామగ్రిని కొనుగోలు చేశారు. చవితి సందర్భంగా పట్టణంలోని మెయిన్‌రోడ్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సీఐ ఎం.బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎస్‌ఐ జి.సతీష్, సిబ్బంది చర్యలు చేపట్టారు.



మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న తహసీల్దార్

మట్టి గణపతే.. మహా గణపతి...

నిడదవోలు : మట్టి గణపతే మహా గణపతి అని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో గమిని లక్ష్మణరావు అండ్ సన్స్ సౌజన్యంతో గురువారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులకు పెద్ద పీటవేయాలన్నారు. ప్రజలందరు మట్టి వినాయక ప్రతిమలతో పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మట్టి గణపతి విగ్రహాలపై ప్రజలను చైతన్య పరిచేందుకే ఉచిత పంపిణీ చేపట్టామన్నారు.సుమారు వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గమిని వీరన్నబాబు, ఉప్పులూరి రామమోహనరావు, గిద్దా వేణు, జవ్వాది పృధ్వీరాజ్, ఆకుల రామచంద్రరావు, గోపిరెడ్డి శ్రీనివాసరావు, గరగా సాయి శ్రీనివాస్, గాజుల రంగారావు, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న మునిసిపల్, బ్యాంక్ అధికారులు

అర్హులకే రుణాలు : కమిషనర్

నిడదవోలు : అర్హులనే కార్పొరేషన్ రుణాలకు ఎంపిక చేస్తామని కమిషనర్ జి.కృష్ణమోహన్ అన్నారు. నిడదవోలు మునిసిపల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. పట్టణంలోని 28 వార్డుల్లోని ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. సోమవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.



సోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంక్ అధికారులు

210 మందికి సోపాన ఇంటర్వ్యూలు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : నిరుద్యోగ యువత సోపాన రుణాలు వినియోగించుకోవాలని ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు. సమిశ్రగూడెం మండల కార్యాలయంలో ఉపాధి సోపాన పథకం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.మొత్తం 210 మంది ఇంటర్వ్యూలు నిర్వహిం చినట్టు తెలిపారు. కోరుమామిడి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ దరఖాస్తుదారులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్‌ల బ్రాంచ్ మేనేజర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

ఎంఆర్ టీకా తప్పనిసరి : శ్రీకాంత్

తిమ్మరాజుపాలెం (నిడదవోలు రూరల్) : ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధిని తరిమికొట్టేందుకు తప్పనిసరిగా టీకా వేయించాలని డాక్టర్ శ్రీకాంత్ అన్నారు. తిమ్మరాజుపాలెం హృదయాలయంలో మానసిక వికలాంగులకు గురువారం ఎంఆర్ టీకా వేశారు.సెప్టెంబరు 8 వర కు 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసు గల పిల్లలకు టీకా వేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పి.రజనీ ప్రియ, కె శేషు కుమారి,సాగర్, గణేష్ పాల్గొన్నారు.



సింగవరంలో మామిడి మొక్కలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

ఇంటింటా మొక్కలు నాటాలి : తహసీల్దార్

సింగవరం (నిడదవోలు రూరల్) : ఇంటింటా మొక్క ఊరంతా ఆరోగ్యం అని మండల తహసీల్దార్ ఎం.శ్రీని వాస రావు అన్నారు.మండలంలోని సింగవరంలో నరిసింహ రాజు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పండూరి మామిడి చెట్లు గురువారం 100 మొక్కలను పంపిణీ చేశారు.క్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో అడవులు మాయమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కుటుంబ సభ్యులు పెన్మెత్స ప్రవీణ్ వర్మ, సత్యనారాయణ రాజు, క్లబ్ సభ్యులు గాజుల రంగారావు, గోపిరెడ్డి శ్రీను, కొత్తపల్లి నాగేశ్వరరావు, కౌన్సిలర్ మోహన్,ఏవో సత్యనారాయణ పాల్గొన్నారు.

నేడు నరేంద్రకు అవార్డు ప్రధానం



నిడదవోలు : మదర్ థెరిసా నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు నిడదవోలు పట్టణ ఆదరణాలయం వ్యవస్థాపకుడు ఆరవల్లి నరేంద్ర ఎంపికయ్యారు.ఈ మేరకు గురు వారం ఒక ప్రకటన విడుదల చేశారు. సామాజిక సేవ,భాషాభివృద్ధికి పాటుపడుతున్న దుకు అవార్డుకు ఎంపిక చేశారన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం అవార్డు ప్రధానం చేస్తారు.

హెచ్‌పీ డీలర్ల సంఘాధ్యక్షుడిగా విష్ణు



నిడదవోలు : జిల్లాలోని హెచ్‌పీ గ్యాస్ వినియోగదారు లందరికీ మెరుగైన సేవలందించేందుకే జిల్లా హెచ్‌పీ గ్యాస్ డీలర్స్ అసోసియేషన్ ఏర్పడిందని నూతన అధ్యక్షుడు విజయదుర్గా గ్యాస్ ఏజన్సీ అధి నేత సత్తి ఆదివిష్ణు అన్నారు.నిడదవోలులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్యాస్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే అసోసియేషన్ ఏర్పడిందన్నారు.జిల్లాలో మొత్తం 35 ఏజన్సీలు అసోసియేషన్ పరిధిలోకి వస్తాయన్నారు.కార్యదర్శిగా బివిఆర్ఎస్ రవికుమార్,సహాయ కార్యదర్శిగా టీఎస్ కె శ్రావణ్, ట్రెజరర్‌గా ఎన్వీ నరసింహరావు ఎన్నికయ్యారు.



చవితి కాంతులు..

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని గౌడవీధిలో ఉన్న వినాయక ఆలయం వద్ద వినాయక చవితిని పురస్కరించుకుని విద్యుత్ దీపాలంకరణలు చేశారు.

జై గణేశ..

మార్కెట్‌లో వినాయక చవితి సందడి

◆ కొనుగోలుదారులతో కిటకిటలాడిన మెయిన్‌రోడ్ ◆ చుక్కలనంటిన పువ్వులు, పండ్ల ధరలు



కిటకిటలాడుతున్న మార్కెట్

నరసాపురం రూరల్ : మార్కెట్‌లో గురువారం పండుగ సందడి నెలకొంది. శుక్రవారం వినాయక చవితి కావడంతో దుకాణాలు, మెయిన్ రోడ్లు కిటకిటలాడ్డాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ఇదే సందడి కనిపించింది. మెయిన్‌రోడ్‌లోని వైఎస్ విగ్రహం నుంచి కోటిపల్లి వారి వీధి వరకు అధిక సంఖ్యలో చవితి పూజా సామగ్రి విక్రయ దుకాణాలు ఏర్పాటు చేశారు. వినాయక విగ్రహాలతో పాటు పత్రి పండ్ల, పువ్వుల దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో మెయిన్‌రోడ్‌లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. సామగ్రి కొనేందుకు వచ్చిన ప్రజలతో రోడ్లు కిక్కిరిసిపోయాయి. సాయంత్రం రోడ్డుపై నడవలేని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలం లేకపోవడంతో ఎక్కడబడితే అక్కడ ద్విచక్రవాహనాలను నిలిపివేశారు. ఈ కారణంగా మార్కెట్‌కు షాపింగ్‌కు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

చుక్కలనంటిన పండ్లు, పువ్వుల ధరలు..

పువ్వులు, పండ్ల దుకాణాల వద్ద కూడా కొనుగోలుదారులతో సందడి కనిపించింది. మరోవైపు పూజా సామగ్రి ధరలు చుక్కలంటాయి. రూ.100 నోటు లేనిదే పత్రి సామగ్రి, పువ్వులు, పండ్లు విగ్రహం కొనలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో సామాన్యులు కొన్ని రకాల పూజా సామగ్రితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. బత్తాయి, యాపిల్ వంటి పండ్ల ధరలు చుక్కలంటాయి. ఏ ఫలమైనా రూ. 25 పైనే ధర ఉంది. అరటిపండ్లు కూడా డజను రూ. 70 నుంచి రూ. 80వరకు అమ్ముడయ్యాయి. ఇక రూ. 50 లేనిదే పువ్వులు దొరకని పరిస్థితి. బంతి పూల దండను రూ. 40 నుంచి రూ. 50కు విక్రయించారు.



కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు

ఘనంగా కొత్తపల్లి జన్మదిన వేడుక

నరసాపురం : మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. రుస్తుంబాదలోని కొత్తపల్లి నివాసంలో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కొత్తపల్లి కట్ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణంరాజు, మాజీ వీసీ షేక్ బుల్లిమస్తాన్, టీడీపీ నాయకులు గోరు సత్తిబాబు, బళ్ళ వెంకటేశ్వరావు, వైఎస్ బాబులు, వన్నెంరెడ్డి శ్రీను, చెన్నా రమేష్, పోలిశెట్టి మధు, గుగ్గిలపు మురళి, దాసరి శ్రీను, యడ్లపల్లి బాబులు తదితరులు అభినందనలు తెలిపారు.

సీతారాంపురంలో..

మండలంలోని సీతారాంపురం గ్రామంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కలవకొలను తులసీరావు జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఆయనకు పార్టీ శ్రేణులతో పాటు పలువురు లేసు ఎగుమతిదారులు, మెగాస్టార్ అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. అడ్డగళ్ళ బాబు, కోపల్లి శ్రీను, చెన్నంశెట్టి నాగు, దివి సత్యన్, గుగ్గిలపు బుజ్జి, బళ్ల వాసు తదితరులు ఉన్నారు.





మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు

పదివేల మట్టి విగ్రహాలు పంపిణీ

నరసాపురం : రంగురంగుల విగ్రహాలతో తలెత్తే పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించాలనే లక్ష్యంతో గురువారం పట్టణంలో రెండు చోట్ల మట్టితో తయారు చేసిన గణనాథుని విగ్రహాలను పంపిణీ చేశారు. అంబేద్కర్ సెంటర్‌లో ఆదరణ ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు రెండు వేల విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే జానకీరామ్, బండారు పటేల్‌నాయుడు, కాంగ్రెస్ నాయకులు వర్ధనపు ప్రసాద్ విచ్చేశారు. చవితి పూజకు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలని వారు సూచించారు. రంగు విగ్రహాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొప్పాడ రవి, గంధం రామకృష్ణ, దేసి రాజు, కాగితపు వెంకటేశ్వరావు, కంచన రమేష్‌నాయుడు, మెహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలోని వైఎన్ కళాశాల సమీపంలోని రామాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సుమారు ఎనిమిది వేల విగ్రహాలను పంచిపెట్టారు. సంఘం యూత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎక్సైజ్ సీఐ గోపాలకృష్ణ, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అత్మూరి నరసయ్య, గుడివాడ సాయి విచ్చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో యూత్ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కె.బాబ్జి, సతీష్, కె.నవీన్, రమేష్, నాగబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీజెవైఎం పట్టణ నూతన కమిటీ

నరసాపురం టౌన్ : భారతీయ జనతా యువ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా జోస్యుల విశ్వప్రతాప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన బీజేపీ సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా గన్నాబత్తుల ప్రభుదేవ్, పి.అశోక్, ప్రధాన కార్యదర్శిగా దొంగ పద్మారావు, పి.వర్మ, సహాయ కార్యదర్శిలుగా శీలం సుబ్రహ్మణ్యం, జోస్యుల రామకృష్ణ, కోశాధికారిగా కొపర్తి వెంకటరత్నం, సభ్యులుగా ఏలూరు సురేంద్ర, బొడ్డు వెంకటేష్, పెమ్మాడి భవాని, పొన్నాల సాయికృష్ణ, కొప్పర్తి రామసాయి ఎన్నికయ్యారు. ఎన్నిక పరిశీలకులుగా బీజేపీ నాయకులు గునిశెట్టి శ్రీనివాస్, మునికోట వెంకటేశ్వరరావు విచ్చేశారు.



కాకినాడ 23వ డివిజన్‌లో గురువారం బైక్‌పై ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు



సమావేశమైన న్యాయవాదులు

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

నరసాపురం టౌన్ : న్యాయవాదులపై పని ఒత్తిడి తగ్గించాలంటూ గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. కోర్టు ప్రాంగణం వద్ద ఆందోళన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడు పోలిశెట్టి సూరిబాబు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం పెండింగ్‌లో ఉన్న 2012 కేసులను తక్షణం పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం సరికాదన్నారు. దీని వల్ల న్యాయవాదులపై అదనపు పనిభారం పడుతుందన్నారు. న్యాయవాదులు చల్లా దానయ్యనాయుడు, నెక్కంటి క్రాంతికుమార్, కామన బుజ్జీ, ఫణి, వెంకటేశ్వర్లు, శ్రీనువాసమూర్తి, విజయబాబు, బాలాజీ, చక్రవర్తి, పుల్లాజీ పాల్గొన్నారు.



జన్మదిన కేక్ కట్ చేస్తున్న అభిమానులు

మొగల్తూరులో కొత్తపల్లి జన్మదిన వేడుక

మొగల్తూరు : మాజీ మంత్రి, టీడీపీ నాయకుడు కొత్తపల్లి సుబ్బారాయుడు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత వేంకేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గాంధీబొమ్మల సెంటర్‌లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పి.రాంబాబు, తన్నీడి గిరి, గురుజు శ్రీను, ముక్కు పుల్లయ్య నాయుడు, దేశంశెట్టి శ్రీను, జోగి పండు, మేకల పరుశురామ్, కూనపరాజు కృష్ణంరాజు, పోతురెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జయదేవరావు

నిరంతర సాధనతో విజ్ఞానం పెంపు

నరసాపురం : నిరంతర సాధనతో విజ్ఞానం మరింత పెరుగుతుందని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు జయదేవరావు అన్నారు. గురువారం పట్టణంలోని వైఎన్ కళాశాల హెచ్‌ఆర్‌డీ సెంటర్‌లో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రతి విద్యార్థి తనలో దాగి ఉన్న శక్తి సామార్థ్యాలను గుర్తించాలన్నారు. వాటిని సరైన మార్గంలో వినియోగిస్తే సులభంగా విజయాలను సాధించగలమన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. నీతి నిజాయతీతో ఉండే వారికి సమాజంలో ఎప్పుడూ గౌరవం లభిస్తుందన్నారు. చదువుతో పాటు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను కూడా పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఆర్ఎస్ కమార్, వైఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు, సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చిన్నమిల్లి శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ గంధం రామకృష్ణ, మల్లేశ్వరరావు, అందే రమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : నిమ్మల

పాలకొల్లు రూరల్: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం మండలంలోని దిగమర్రు గ్రామంలో ఆర్‌డిఎఫ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ. 3.80 కోట్లుతో దిగమర్రు నుండి కాజా వరకు నిర్మించనున్న సీసీ రోడ్డుకు, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, ఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులు రూ. 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఆర్‌డబ్ల్యుఎస్, ఎస్‌డీపీ నిధులు రూ. 5 లక్షలతో అభివృద్ధి చేసిన మంచినీటి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గ్రామాలను అభివృద్ధి చేయడానికి పలు నిధులు, సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ఎమ్మెల్యే నిమ్మల అన్నారు.

కార్యక్రమాల్లో జడ్పీటీసీలు కోడి విజయలక్ష్మి, బోణం నాని, సర్పంచ్‌లు పెచ్చెట్టి నరసింహారావు, పరువు వెంకట రమణ, గుబ్బల నాగత్రిమూర్తులు, సత్తినీడి రాజా, ఎంపీటీసీలు ఇంటి ప్రసాద్, కొప్పినీడి సర్వేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, యలమంచిలి మండల కార్యదర్శి మాతా రత్నంరాజు, ఏఎంసీ డైరెక్టర్ కవురు మురళీకృష్ణ, ఉప సర్పంచ్ తమ్మినీడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడులు తగ్గించి లాభాల సాగు చేయాలి

యలమంచిలి: పెట్టుబడులు తగ్గించుకుని అధిక లాభాలు పొందేందుకు రైతులు కృషిచేయాలని కేవీకే శాస్త్రవేత్త ఎంవీ కృష్ణాజీ అన్నారు. గురువారం మండలంలోని యలమంచిలి గ్రామంలోని తమ్మినీడి ఉమా నరసింహ కళ్యాణ మండపంలో చంద్రన్న రైతు క్షేత్రంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కృష్ణాజీ ముఖ్యవక్తగా మాట్లాడుతూ కొత్త వంగడాలైన ఎంటీయూ 1229, 1224, 1126, 1184, 1210 రకాలు సాగుచేయడం వల్ల ప్రకృతి వైపరీత్యాలును తట్టుకొని అధిక దిగుబడులు సాధించవచ్చునని, అజోస్పరిల్లమ్, పాస్ఫో బ్యాక్టీరియా వంటి జీవ ఎరువులు రసాయనిక ఎరువులతో పాటు వాడటం వల్ల ఎకరాకు 10 నుంచి 12 కిలోల నత్రజని, భాస్వరం భూమికి లభిస్తుందని చెప్పారు. దోమపోటు నివారణకు పైమెట్రోజిన్, డైనటోఫ్యూరున్ వంటి మందులు పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా సహాయ వ్యవసాయ సంచాలకులు వై సుబ్బారావు, ఏవో డి. జాన్సన్, ఎంపీడీవో ఆర్‌సి ఆనందకుమార్, కె నరసింహాచారి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు టి సత్యశ్రీనివాస్, వ్యవసాయావిస్తరణాధికారి కె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 5, 6 తేదీల్లో సామూహిక ఎలుకల నిర్మూలన

సెప్టెంబర్ 5,6 తేదీల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏవో జాన్సన్ తెలిపారు. మండలంలోని రైతులందరూ ఆయా పంచాయితీల వద్ద ఎలుకల విషపు ఎరను (బ్రమోడయోలిన్) తీసుకోవాలని సూచించారు. 5వ తేదీన తెరచి ఉన్న ఎలుక బొరియలు గుర్తించి వాటిని మట్టితో పూర్తిగా కప్పివేయాలని, 6వ తేదీన తెరచి ఉన్న ఎలుక బొరియలను గుర్తించి ఎలుకల మందు 10 గ్రాముల చొప్పున నూకలతో కలిపి పొట్లాలుగా కట్టి ఆ బొరియల వద్ద ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో రైతులందరూ సామూహికంగా పాల్గొని ఎలుకలను నివారిస్తే పంట దిగుబడి పెరిగి, అధిక లాభాలు సాధించవచ్చని అన్నారు.



చంద్రన్న రైతు క్షేత్రం అవగాహనలో మాట్లాడుతున్న కెవికె శాస్త్రవేత్త ఎంవి కృష్ణాజీ

ఘనంగా వినాయక చవితికి ఏర్పాట్లు

మొగల్తూరు : వినాయకచవితి ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తున్నారు. మొగల్తూరు పంచాయతీ పరిధిలోని కడలివారిపాలెం, సత్రవుపాలెం, కోట, పడమటిపాలెం, ఆ టో యూనియన్ ఆధ్వర్యంలో గాంధీబొమ్మల సెంటర్ వద్ద, లాకువద్ద, పేరుపాలెం, రామన్నపాలెం, పులపర్తివారితోట, కాళీపట్నం, ముత్యాలపల్లి గ్రామాల్లోనూ ఏర్పాట్లు చే శారు. చవితి సందర్భంగా గృహాల్లో ఏర్పాటు చేసే పాలవెల్లికి అవసరమయ్యే పండ్లు, కాయల ధరలు ఆకాశాన్నంటాయి. అధిక మంది మంది మట్టి వినాయక ప్రతిమలనే కొనుగోలు చేశారు. పూల ధరలు ఆకాశాన్నంటాయి. కిలో చామంతి పువ్వులు రూ.600 నుంచి 800లకు విక్రయించారు.



మొగల్తూరులో దుకాణం వద్ద విక్రయాలు



గవరపేట పంచాయితీ వద్ద దంత పరీక్షలు చేస్తున్న దృశ్యం

200 మందికి ఉచిత దంత పరీక్షలు

పాలకొల్లు రూరల్: మండలంలోని గవరపేట గ్రామ పంచాయితీ ఆవరణలో గురువారం భీమవరం విష్ణు డెంటల్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో 15 మంది దంత వైద్యుల బృందం సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు, సలహాలు ఇచ్చారు. అత్యవసర పరీక్షలు అవసరమైన వారికి విష్ణు దంత వైద్యశాలకు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యల్లపు వెంకట రమణ, క్యాంప్ ఇన్‌చార్జి రవికుమార్, రిటైర్డు టీచర్ పివి రాజు తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌లో రెస్టారెంట్ పనులు ఆపాలి

నరసాపురం : నిబంధనలకు విరుద్ధంగా మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌లో ఏపీ టూరిజం నిర్మిస్తున్న రెస్టారెంట్ పనులను తక్షణ నిలుపుదల చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. గురువారం స్థానిక మీరా గ్రంథాలయంలో జరిగిన పార్టీ డివిజన్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ ఆతిథిగా విచ్చేశారు. కోస్టల్ రెగ్యులేటరీ జోన్, సీఆర్‌జడ్ నింబంధనల ప్రకారం సముద్ర తీరానికి 500 మీటర్ల సమీపంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు. వీటిని అతిక్రమించి టూరిజం శాఖ బీచ్‌లో శాశ్వత నిర్మాణాలు చేపట్టడం సరికాదన్నారు. ప్రకృతి విపత్తులు. పర్యావరణాన్ని పరిగణలోకి తీసుకొని పనుల్ని ఆపాలన్నారు. తీరం వెంబడి కోత నివారణకు అడవులను పెంచాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.సత్యనారాయణరాజు, సీపీఎం నాయకులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, మామిడిశెట్టి రామాంజనేయులు, యడ్ల చిటిబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ నాయకులు మంతెన సీతారామ్

గ్రామీణ వైద్యులుగా గుర్తించడం హర్షణీయం

పాలకొల్లు పట్టణ, మండల ఆర్‌ఎంపి, పిఎంపిల సమావేశంలో అధ్యక్షుడు చంద్రరావు

పాలకొల్లు అర్బన్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతున్న ఆర్ఎంపీ, పీఎంపీలను గ్రామీణ వైద్యులుగా ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని పాలకొల్లు పట్టణ, మండల ఆర్ఎంపి, పిఎంపి సంఘ అధ్యక్షుడు కేవీవీ చంద్రరావు అన్నారు. స్థానిక లాకుల వద్ద తన కార్యాలయంలో గురువారం జరిగిన మండల, పట్టణ కార్యవర్గ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులంతా ప్రభుత్వ ఆశయం మేరకు ప్రజల ఆరోగ్యాల పట్ల, వారి సంక్షేమం పట్ల అకింత భావంతో పనిచేయాలని కోరారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా హర్షం తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి నాగబాబు, కోశాధికారి తుమ్మూరి శ్రీనివాస్, సంఘ గౌరవాధ్యక్షుడు కడలి రామయ్య, సభ్యులు పాల్గొన్నారు.



పిఎంపిలు, ఆర్‌ఎంపిల సమావేశంలో మాట్లాడుతున్న సంఘ అధ్యక్షుడు కెవివి చంద్రరావు

గురు బోధ



భక్తి శ్రద్ధలతో చదవాలి

**జొన్నల రామారావు,
రిటైర్డు ఉపాధ్యాయుడు, పాలకొల్లు**

"ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల భక్తి కలిగి, శ్రద్ధగా చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు. సరస్వతీ దేవి, విద్యా గణపతిలను నిత్యం పూజించడం వల్ల ఆధ్యాత్మిక చింతనతోపాటు చదవులోను ముందుంటారు. వినాయక చివితి సందర్భంగా ప్రతి విద్యార్థి గణపతి విగ్రహం వద్ద పుస్తకాలు, పెన్నులు తదితర విద్యా సామాగ్రిని ఉంచి భక్తితో పూజలు చేసి, ప్రసాదం స్వీకరించాలి."

● పాలకొల్లు అర్బన్



దొడ్డిపట్లలో పూజలకు సిద్ధమైన గణనాథులు



విద్యార్థిని మానస తయారుచేసిన పసుపు గణపతి



పాలకొల్లులో విక్రయానికి వివిధ సైజుల్లో మట్టి గణపతి విగ్రహాలు

పాలకొల్లులో భారీ విగ్రహాల ఏర్పాటు

పాలకొల్లు అర్బన్: వినాయక చవితి సందర్భంగా పట్టణం లోని లాకుల వద్దగల రెల్లి వీధిలో 54 అడుగుల భారీ విగ్రహాన్ని వరపుత్ర గణపతిగా రూపొందించారు. ఈ విగ్రహం జిల్లాలోనే పెద్దది అని నిర్వాహకులు తెలిపారు. నిలువెత్తు ఈ విగ్రహానికి శివుడు తల ఒక వైపు, పార్వతీ అమ్మవారి తల మరో వైపు ఉండగా, మధ్యలో గణనాధుడు ఉండటం విశేషం. శుక్రవారం ఉదయం 8 గంటలకు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు రెల్లి యువజన సంఘ అధ్యక్షుడు ధనాల శ్రీనివాస్ తెలిపారు.

● పెద్ద పోస్టాఫీసు వద్ద త్యాగరాజు భవనం ప్రక్కన (4వ వార్డులో) శ్రీ వినాయక యూత్ ఆధ్వర్యంలో 27 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో భాగంగా వినాయకుని జననం తెలియచేస్తూ మట్టితో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ రెండు ప్రాంతాల్లోనూ వర్ధనంకు చెందిన శిల్పి ఇంటి ప్రసాద్ రూపొందించడం విశేషం. ఇంకా పట్టణంలో ఏవీఎస్ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద, హౌసింగ్ బోర్డు రామాలయం వద్ద, బంగారం వ్యాపారులు, బ్రాడీపేటలోనూ, ఎల్ఆర్ పేటలోనూ, శాంతి నగర్, యడ్లబజారు, దేవుని తోట వీధి, బుధవారపు వీధి, చిన్న కాలువ సెంటర్, వీవర్స్ కాలనీ, రామారావుపేట తదితర ప్రాంతాల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించడానికి ఆయా కమిటీలు ఏర్పాటు చేస్తున్నాయి.

పర్యావరణానికి రక్ష పసుపు గణపతి ప్రతిమ

స్థానిక బ్యాంక్ కాలనీకి చెందిన ఆర్కియాలజీ విద్యార్థిని భమిడిపాటి మానస పర్యావరణ పరిరక్షణ కోరుతూ పసుపుతో గణేష్ విగ్రహాన్ని తయారుచేసి పూజించడానికి ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ తాను ఆంధ్రాయూనివర్సిటిలో ఆర్కియాలజీ డిగ్రీ 3వ సంవత్సరం చదువుతున్నానని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాతావరణం, నీటి కాలుష్యం ఏర్పడని పసుపుతో గణేష్ విగ్రహాన్ని తయారుచేశారని తెలిపారు.

●**యలమంచిలి:** మండలంలోని దొడ్డిపట్ల ఆర్యవైశ్య సంఘం సత్యవరపు గుప్త ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని శుక్రవారం నుంచి నవరాత్రులను ఘనంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని కుమ్మరిపాలెం, శిరగాలపల్లి, అడవిపాలెం, కట్టుపాలెం తదితర గ్రామాల్లో గణపతి నవరాత్రులు ఈనెల 25వ తేది నుంచి ప్రారంభం కానున్నాయి. పల్లిపాలెం చిన్నయ్యప్ప రోడ్డులో ఆటో, ట్యాక్సీ, వ్యాన్ ఓనర్స్, డ్రైవర్స్ ఆధ్వర్యంలో వినాయకుని భారీ విగ్రహాలు నెలకొల్పి పూజలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. భక్తులు ఇప్పటికే పూజా సామగ్రిని కొనుగోలు చేసి పూజలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారు.

చుక్కల నంటిన పూజా సామగ్రి ధరలు

పాలకొల్లు అర్బన్: వినాయక చవితి వచ్చిందంటే పిల్లలందరికీ పండుగే. అయితే పత్రి, పండ్లు, పూల ధరలు చుక్కల నంటడంతో సామాన్యులు పూజ జరిపేది ఎలా అని వాపోతున్నారు. పాలవెల్లి రూ. 40 వరకూ విక్రయిస్తున్నారు. ఇక అతి ముఖ్యమైన పంపర పనస కాయ సైజును బట్టి రూ. 60 నుంచి 80 రూపాయల వరకూ విక్రయిస్తున్నారు. అరటి పండ్లు డజను రూ. 50 నుంచి రూ. 75, చామంతులు కిలో రూ. 150లు, బంతి పూలు రూ. 170లు, జాజిపూలు రూ. 1200, మల్లెలు రూ. 1000 ధర పలికాయి. ఇక గణనాథునికి ప్రీతికరమైన పత్రి కట్ట రూ. 25ల వరకూ అమ్ముతున్నారు. గణపతి విగ్రహాలు సైజుని బట్టి రూ. 20ల నుంచి 70ల వరకూ ధర ఉంది. బత్తాయి, మొక్కజొన్న కండెలు, ఆపిల్, నారింజ, జామ, ద్రాక్ష, సీతాఫలం, వెలగ, మారేడు కాయ వంటి వాటితో పాటు చెరుకు ముక్క, కలువ పూలు దరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు ఏదోలా గణపతి పూజలు చేశామనిపించుకునే విధంగా ఉన్న దానిలో కొద్దోగొప్పో కొనుగోలు చేసి గణపతి పూజలు చేయడానికి సిద్ధపడుతున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్లు పంపిణీ

పాలకొల్లు: రాష్ట్ర ప్రభుత్వం, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎంఆర్ వ్యాక్సిన్లను గురువారం స్థానిక బాలికల హైస్కూల్లో 579 మందికి పంపిణీ చేశారు. కన్యకా పరమేశ్వరి మున్సిపల్ బేసిక్ ప్రాథమిక పాఠశాలలో 58 మంది విద్యార్థులకు, కొత్తపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలోని 55 మంది విద్యార్థులకు వ్యాక్సిన్లు వేయించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	లై
శ్రీనివాస మినీ	నిన్నుకోరి
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	నేనే రాజు నేనే మంత్రి
దాసరి మినీ	ఆనందో బ్రహ్మ
మారుతి	జయ జానకి నాయక



ఛాంబర్స్ కళాశాలలో మనం-మన సమాజం పుస్తకాన్ని విద్యార్థులకు అందజేస్తున్న దృశ్యం

ఆలోచింపజేసే మంచి పుస్తకం

'మనం-మన సమాజం' పంపిణీలో వక్తలు

పాలకొల్లు: మంచి పుస్తకం చదివితే మనిషిని ఆలోచింపజేస్తుందని లయన్స్ క్లబ్ సభ్యుడు, ఏఎంసీ డైరెక్టర్ రేపాక ప్రవీణ్ భాను, లయన్స్ సభ్యుడు కొమ్ముల మురళీకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని పలు కళాశాలల్లోను, పాఠశాలల్లోను మనం-మన సమాజం అనే పుస్తకాన్ని పంపిణీ చేశారు. ప్రవీన్‌భాను, మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠ్యాంశాలతో పాటు సమాజంలోని మంచి చెడులను తెలుసుకునేందుకు ఈ పుస్తకం అవసరమని, ప్రతి విద్యార్థి తన లక్ష్యంతోపాటు ఏవిధంగా సమాజంలో నడచుకోవాలనే అంశాలపై పూర్తి విశ్లేషణలతో వివరించిన రచయిత అడ్డాల దానాస్వామినాయుడును అభినందించారు. రచయిత అడ్డాల దానస్వామినాయుడు మాట్లాడుతూ దాతల సహకారంతో 600 పుస్తకాలు ముద్రించి అందజేశామని, మరింత మంది దాతలు సహకరిస్తే మరిన్ని పుస్తకాలు ముద్రణ చేపట్టి విద్యార్థులకు ఉచితంగా అందజేస్తానన్నారు. పట్టణంలోని ఛాంబర్స్ డిగ్రీ కళాశాల, గౌతమి జూనియర్ కళాశాల, ఆదిత్య జూనియర్ కళాశాల, సబితా మహిళా జూనియర్ కళాశాల, శ్రీచైతన్య స్కూల్, ఎల్ఆర్‌పేట మాంటిస్సోరీస్ స్కూల్‌లో పుస్తకాలు పంపిణీచేశారు.



ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ

ప్రైవేట్ విద్యాసంస్థలపై దాడులు అన్యాయం

పాలకొల్లు: గురువారం పట్టణంలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం, బోధనా సిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీబొమ్మల సెంటర్‌లో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘ అధ్యక్షుడు రావూరి అప్పారావు మాట్లాడుతూ ఇటీవల కర్నూలులోని పాఠశాలలో జరిగిన ఉదంతంలో విద్యార్థి సంఘాలు దౌర్జన్యం చేయడం అన్యాయమని తల్లిదండ్రులను పరామర్శించడానికి వెళ్ళిన ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్‌పై పలు విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడం శోచనీయమన్నారు. కార్యదర్శి మద్దాల వాసు ప్రసంగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంకు ర్యాలీగా వెళ్ళి తహసీల్దార్ దాసి రాజుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్‌వీఎస్ పాపారావునాయుడు, జిల్లా ఈసీ మెంబర్ మద్దాల రాంప్రసాద్, గొర్ల శ్రీనివాస్, చల్లా ఆదినారాయణ పాల్గొన్నారు.

రేపటి నుంచి 'సోపానం' ఇంటర్వ్యూలు

పాలకొల్లు టౌన్: 2017-18 సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఈనెల 26వ నుంచి 31 వరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అప్పారావు తెలిపారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న డాక్టర్ బాబ్జీ

మట్టి ప్రతిమల పంపిణీ

పాలకొల్లు అర్బన్: వినాయక చవితి సందర్భంగా పట్టణంలో గురువారం పలు సేవా సంస్థలు వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలన్న లక్ష్యంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో భాగంగా స్థానిక బుధవారపు వీధిలో డ్యాన్సర్ అయినాల సూర్యనారాయణ (అబ్బులు) నేతృత్వంలో ఏర్పాటు చేసిన 1001 మట్టి వినాయక విగ్రహాలను స్వచ్ఛభారత్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి (బాబ్జీ) పంపిణీ చేశారు.

● లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ రామమోహన్‌రావు పాల్గొని 200 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.

●రూరల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రంగమన్నార్‌పేట కార్యాలయంలో మట్టి విగ్రహాలను సంఘ అధ్యక్షుడు వెంకటేష్ వడయర్ పర్యవేక్షణలో క్లబ్ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ విద్యార్థులకు పంపిణీ చేశారు.

● స్థానిక బ్రాడీపేట లక్ష్మీగణపతి ఆలయం వద్ద శ్రీక్షీరారామలింగేశ్వరస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో 300 మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.

● స్థానిక త్యాగరాజు భవన్ సెంటర్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. విగ్రహాలతోపాటు వినాయక వ్రతకల్పం పుస్తకాన్ని కూడా అందించారు.

27న ఆయిల్‌పాం రైతుల సమావేశం

టి.నర్సాపురం: ఈ నెల 27వ తేదీన జరిగే ఆయిల్ పామ్ రైతుల విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని జంగారెడ్డిగూడెం జోన్ నవ భారత్ కంపెనీ ఆయిల్ పామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ తెలిపారు. మక్కినవారిగూడెం సహకార సంఘ ఆవరణలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టి. నర్సాపురం శివాలయం వద్ద గల కళ్యాణ మండపంలో ఆయిల్ పామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. ఈ సమావేశానికి టి. నర్సాపురం, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, గోపాలపురం, పోలవరం, కొవ్వూరు, తాళ్ళపూడి మండలాల్లోని పామాయిల్ రైతులు అందరూ హాజరు కావాలని కోరారు.

గురు బోధ



విద్యార్థులకు ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పాలి

డి.సాయిరామ్, ఉపాధ్యాయుడు
ఎంపీపీ పాఠశాల, ముంజులూరు

"నాలుగు గోడల మధ్యలో ఉండే విద్యకన్నా ఆటపాటలతో కూడిన విద్యనే పిల్లలు ఎక్కువగా ఇష్టపడతారు. ఉపాధ్యాయులు కూడా ఆ దిశగా చర్యలు చేపడితే మంచి ఫలితాలు వస్తాయి. విద్యార్థి సామర్థ్యాన్ని కూడా అంచనా వేయాలి. అప్పుడే చెప్పే పాఠ్యాంశాన్ని సులువుగా అర్థం చేసుకోగలుగుతారు. చిన్న తరగతుల విద్యార్థులు చిన్న చిన్న పదాలను ఎక్కువగా అర్థం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వాటినే పలికించాలి. బోధనా పద్ధతుల్లో మార్పులు వస్తున్నాయి. అలాగే విద్యార్థుల్లోను జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అన్నిటిని దృష్టిలో ఉంచుకుని విద్యాబోధన సాగాలి."

● బుట్టాయగూడెం

చిన్నారులకు స్వల్పగాయాలు

బుట్టాయగూడెం: సీతప్పగూడెం ఎంపీపీ పాఠశాల విద్యార్థులు ఆరుగురు పాఠశాలలోని జారుడు బల్లపైన ఆడుకుంటుండగా జారి కింద పడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వెంటనే వారిని హెచ్‌ఎం చలపతి బుట్టాయ గూడెం క్లస్టర్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. చికిత్స అనంతరం వారు పాఠశాలకు హాజరయ్యారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పోలవరం: పట్టిసీమ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో వ్యక్తి మరణించినట్లు ఎస్‌ఐ కె. శ్రీహరిరావు తెలిపారు. ఈ నెల 21న గూటాల ఎత్తిపోతల పథకం సమీపంలో జరిగిన మోటార్ సైకిల్ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా సుమాల నాగబాబు తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుని కాకినాడలో చికిత్స నిమిత్తం చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడని ఎస్‌ఐ తెలిపారు.

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

బుట్టాయగూడెం	: 9948177877
టి నర్సాపురం	: 9912690499
కొయ్యలగూడెం	: 9948997745
జీలుగుమిల్లి	: 8985603329
పోలవరం	: 9491714898

ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం

ఎమ్మెల్యే మొడియం



నూతిరామన్నపాలెంలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మొడియం

బుట్టాయగూడెం: రానున్న కాలంలో పోలవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని నూతిరామన్నపాలెం, నక్కావారికుంట, కె. బొత్తప్పగూడెం గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ. 12 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు 30 కోట్ల రూపాయల వరకు కేవలం రోడ్ల అభివృద్ధికే ఖర్చు చేశామని, మరో 44 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. . ఏజెన్సీలో ప్రతి గ్రామానికి లింకురోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన, ఇతర పేదలకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం కోసం స్వయం ఉపాధి సోపానం యూనిట్ల స్థాపనకు ఇంటర్వ్యూలు అన్ని మండలాల్లో జరుగుతున్నట్లు తెలిపారు. ఐటీడీఏ ద్వారా వ్యక్తిగత రుణాలు, యూనిట్లను ఇస్తున్నామని తెలిపారు. అర్హులకు గృహాలను మంజూరు చేస్తున్నామని, నిర్మాణాలు కూడా జరుగుతున్నట్టు తెలిపారు. ఆలస్యమైనా అర్హులందరికీ పథకాలు అందుతాయని అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, వైస్ చైర్మన్ నందిన సతీష్, టీడీపీ మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, వైస్ ఎంపిపి సున్నం నాగేశ్వరావు, ఎంపీటీసీ పూనెం బోడయ్య తదితరులు పాల్గొన్నారు.



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సత్కారం

టి.నర్సాపురం: అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులను ప్రజలు గౌరవభావంతో చూస్తారని మక్కినవారిగూడెం జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు జి. ప్రసాద్ అన్నారు. గత ఎనిమిదేళ్లుగా ఉత్తమ సేవలు అందించి బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్ళిన ఉపాధ్యాయులు వై.లూయిసమ్మ, ఎ. రాము, డి. నాగమణి, డి. శ్రీనులను గురువారం జరిగిన ఆత్మీయ అభినందన సభలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ, సర్పంచ్ చిట్టెమ్మ, ఎంపీటీసీ భవాని, పిన్నమనేని మధు, ఆకుల సత్యనారాయణ, కొనకళ్ళ రామారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న రాథోడ్

వ్యాధులు ప్రబలనివ్వద్దు

డిప్యూటీ డీఎంహెచ్‌వో రాథోడ్

పోలవరం: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి గ్రామంలో ముందస్తు చర్యలు చేపట్టాలని డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రాథోడ్ తెలిపారు. గురువారం ఎల్ఎండి పేట పీహెచ్‌సీలో వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో డెంగ్యూ, మలేరియా, కామెర్లు, ప్రబలే అవకాశం ఉందని, అవి వ్యాపించకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని తెలిపారు. అలాగే ప్రసవాలు మొత్తం వైద్యశాలల్లోనే జరగాలన్నారు. శిశువుల సంరక్షణకు రూ.3 వేలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రవితేజ, సుధాకర్, ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

సమరసత సేవా సంస్థ... మట్టి ప్రతిమల పంపిణీ

పోలవరం: పోలవరంలో సమరసత సేవా సంస్థ అధ్యక్షుడు వెంకన్నబాబు ఆధ్వర్యంలో గ్రామంలో పలు చోట్ల మట్టి విగ్రహాలను అందించారు. 300 మందికి విగ్రహాలను పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, అప్పాజీ ఉన్నారు.

చవితి ఉత్సవాలకు ఏర్పాట్లు

కొయ్యలగూడెం: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలో అనేక ఆలయాలు ముస్తాబవుతున్నాయి. పలుచోట్ల ప్రత్యేకంగా పందిళ్ళ వేసి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ప్రధాన సెంటర్ పూజా సామాగ్రి కొనుగోలుదారులతో కిటకిటలాడింది

మరిన్ని రేషన్ షాపులు ఏర్పాటు చేయాలి : ఎంపీపీ

టి.నర్సాపురం: ప్రజల అవసరాలను గుర్తించి మరికొన్ని చౌక దుకాణాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ఆహార సలహా సంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, జడ్పీటీసీ నల్లూరి వెంకటచలపతిరావులు మాట్లాడుతూ మండలంలోని వల్లంపట్ల, వెలగపాడు, వీరభద్రవరం, సాయింపాలెంలో ఒక్కో షాపు ఉండటంతో, షాపునకు గ్రామాలు దూరంగా ఉండటం వల్ల రేషన్ సరుకులు తీసుకోవడానికి లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి అవసరం మేరకు మరికొన్ని చౌక దుకాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సోంబాబు, మండల ఉపాధ్యక్షులు అద్దంకి జగ్గారావు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

వేధింపుల భర్తపై ఫిర్యాదు

టి.నర్సాపురం: ప్రేమించి పెళ్ళి చేసుకొని వేధిస్తున్న యువకుని పై యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె. నాగేంద్ర ప్రసాద్ గురువారం విలేకరులకు తెలిపారు. మండలంలోని అప్పలరాజుగూడెంకు చెందిన పోతరాజు భూలక్ష్మిని అదే గ్రామానికి చెందిన ఎర్రా బాలకృష్ణ ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. కొంత కాలం ఆమెను విస్సన్నపేటలో కాపురం ఉంచాడు. తనను పట్టించుకోవడం లేదని, వేధిస్తున్నాడని భూలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాలకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చోరీ కేసులో యువకుడికి జైలు శిక్ష

టి.నర్సాపురం: ద్విచక్రవాహనం చోరీ కేసులో యువకునికి చింతలపూడి కోర్టు మెజిస్ట్రేట్ జి. రామకృష్ణ జైలు శిక్ష విధించినట్లు ఎస్‌ఐ కె. నాగేంద్ర ప్రసాద్ గురువారం విలేకరులకు తెలిపారు. జూన్ 19న టి.నర్సాపురంలో మోటార్ సైకిల్ అదృశ్యంపై కేసును నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీనిలో భాగంగా వైజాగ్‌కు చెందిన కోవెల పవన్‌ను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పర్చారు. విచారించిన చింతలపూడి కోర్టు జడ్జి బి. రామకృష్ణ పవన్‌కు 5 నెలల జైలు శిక్ష, రూ.1000లు జరిమానా విధించినట్టు ఎస్‌ఐ తెలిపారు.

స్కూటీలను తరలించే కంటైనర్ బోల్తా

జీలుగుమిల్లి: దర్భగూడెం రహదారిపై స్కూటీలను తరలిస్తున్న కంటైనర్ వాహనం బోల్తా పడింది. ఢిల్లీ నుంచి రాజమహేంద్రవరానికు స్కూటీలను తరలిస్తున్న కంటైనర్ డ్రైవర్ గోతుల్ని తప్పించబోగా అదుపుతప్పి బోల్తా పడింది. అప్రమత్తమైన డ్రైవర్ నర్సింగ్, క్లీనర్ ఖాన్ వాహనం నుంచి దూకేశారు. దీంతో ఎటువంటి ప్రమాదం జరగలేదన్నారు. వాహనంలో స్కూటీలు కొన్ని డామేజ్ అయినట్టు భావిస్తున్నారు.



మండల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి : వెలగల

కొయ్యలగూడెం: బీసీలు సామాజిక, ఆర్థిక, విద్యా రంగాలతో పాటు రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలగల దుర్గారావు డిమాండ్ చేశారు. బి.పి. మండల్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి మండల్ కమిషన్ 40 సూచనలు చేస్తే అందులో ఒకటి మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. బీసీల సంక్షేమానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గాడిచర్ల సోమేశ్వరరావు, గోఖలే, ఆంజనేయ రాజు, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.



● క్షేమంగా బయటపడ్డారు..

డ్రైవర్ సమయస్ఫూర్తితో ఆర్టీసీ బస్సుకు పెనుప్రమాదం తప్పింది. జంగారెడ్డిగూడెం నుంచి చింతలపూడి వెళ్తున్న పల్లెవెలుగు ఆర్టీసీ బస్సు గురువారం అదుపు తప్పి రోడ్డు సైడ్ మార్జిన్‌లోకి దూసుకువెళ్ళింది. మండలంలోని అప్పలరాజుగూడెం- బండివారిగూడెం మధ్య ఎదురుగా వస్తున్న కారుకు దారి ఇచ్చే క్రమంలో రోడ్డు మార్జిన్ సరిగ్గా లేకపోవడంతో పాటు వర్షానికి రోడ్డు తడిసి ఉండటం వల్ల ఒక్కసారిగా బస్సు జారి సైడ్ మార్జిన్‌లోకి దూసుకెళ్లింది. ప్రమాదాన్ని గుర్తించిన డ్రైవర్ బి. కోటి బస్సును సడన్ బ్రేక్ వేసి నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులోని 30 మంది ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. డ్రైవర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించడం వల్లే పెనుప్రమాదం తప్పిందని వారు తెలిపారు.

- టి.నరసాపురం



గురు బోధ



విద్యార్థులు ఆంగ్లంపై దృష్టి పెట్టాలి

బి.కాళహస్తీశ్వరుడు, హెచ్ఎం, తణుకు

“ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారుకావాలి. ఇంగ్లీష్ మాధ్యమం విద్యార్థులతో ఇంగ్లీషులోనే మాట్లాడాలి. అలా చేస్తేనే ఇంగ్లీష్‌పై పట్టు సాధించగలరు. విద్యార్థులు కూడా ఇంగ్లీష్ నేర్చుకోవడంపై దృష్టి సారించాలి. భాషా నైపుణ్యంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. అన్ని సబ్జెక్ట్‌లపై పట్టు ఉండేలా తీర్చిదిద్దాలి.”

● తణుకు

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 17వ తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 25న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 19,20 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 25న డెలివరీ ఇస్తారు.ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 19,20 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 25న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	లై
మినీ లక్ష్మి	జయ జానకి నాయక
నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
మినీ నరేంద్ర	వివేకం
శ్రీచిత్ర	అనబెల్
వెంకటేశ్వర	ఆనందో.. బ్రహ్మ
ప్రత్యూష	ఫిదా
ప్రత్యూష మినీ	నక్షత్రం

అత్తిలి :

వెంకట్రామ	ఆనందో బ్రహ్మ
కనకదుర్గ	జయ జానకి నాయక







లంబో ధర

- వినాయక చవితి ఖర్చు చారెడు
- పెరిగిన పూజా సామగ్రి ధరలు
- ఏడాదికేడాదికి పెరుగుదల
- బెంబేలెత్తుతున్న భక్తజనం

తణుకు : లంబోధరుడికి ధరాఘాతం తగులుతోంది.. గణపతికి ఘనంగా పండుగ చేయాలంటే భక్తులు ఆపసోపాలు పడుతున్నారు.. విఘ్నాలు తొలగించే విఘ్నాధిపతికి పూజ చేయాలంటే ఒక్కో కుటుంబం కనీసం రూ.600లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అంత ఖర్చు చేయలేని వారు గణేశా అంటూ కొబ్బరికాయతోనే సరిపెట్టుకుంటున్నారు. చవితి సందర్భంగా కొబ్బరి కాయ నుంచి నారింజకాయ వరకూ ధరలు పెరిగిపోయాయి. నారింజ కాయలు మామూలు రోజుల్లో చాలా తక్కువ ధరలో లభిస్తాయి.అయితే గురువారం మార్కెట్‌లో కాయలు సైజును బట్టి రెండు కాయలు రూ.20లకు విక్రయించారు.ఎలక్కాయలు దూర ప్రాంతాల నుంచి తీసుకురావడంతో ప్రస్తుతం రెండు కాయలు రూ. 10లకు విక్రయిస్తున్నారు. కొబ్బరి కాయ సైజును బట్టి ఒకటి రూ. 20 లకు విక్రయిస్తున్నారు. సీతాఫలాలకు కూడా గిరాకీగానే ఉంది. రెండు సీతాఫలాలు రూ.20లకు విక్రయిస్తున్నారు. 3 కలువపువ్వులు రూ.20ల వరకు విక్రయిస్తున్నారు. పత్రి కట్ట రూ.10లకు విక్రయించారు. పంపర పనాసకాయ కాయ సైజును బట్టి 30 నుంచి మార్కెట్‌లో ఒకటి రూ. 15 నుంచి రూ. 40ల వరకు విక్రయిస్తున్నారు. మారేడుకాయ ఒక్కంటికి రూ. 10ల వరకు అమ్ముతున్నారు. ఇక .బత్తాయి కాయలు గిరాకీగానే ఉన్నాయి. రెండు కాయలు రూ.20లకు విక్రయించారు. ఆపిల్ కాయ ఒక్కంటికి రూ.20ల వరకు ఉంది. తమల పాకులు పూజకు ముఖ్యమైన తమలపాకులు కట్టలు కట్టి అమ్ముతున్నారు. కట్టకు ఐదు నుంచి పది ఆకుల వరకు ఉంటున్నాయి. ఒక్కొక్కకట్టను రూ. 10 నుంచి రూ. 20 వరకు అమ్ముతున్నారు.మొక్కజొన్న ఒక్కొక్క పొత్తు రూ. 5 నుంచి రూ. 10ల వరకు ధర ఉంది.దానిమ్మ రెండు కాయలు రూ. 20 నుంచి రూ. 30ల వరకు అమ్ముతున్నారు. చామంతి పువ్వులు 50 గ్రాములు రూ. 20, బంతిపువ్వులు 50 గ్రాములు రూ. 15లకు విక్రయించారు. ఇలా ఏది చూసిన పోటీపడ్డాయి. ఒక దానిని మించి మరొకటి విక్రయించారు. అయితే అరటి ఆకులు కూడా మార్కెట్‌లో విక్రయించారు. ఇక పాలవెల్లి, వినాయక ప్రతిమ, ఉండ్రాళ్ళకు అవసరమైన నిత్యావసర ధరలు అలాగే ఉన్నాయి. దీంతో భక్తజనం పండుగ చేసుకోవాలంటేనే భయపడుతున్నారు. పూర్వం పాలవెల్లిని అన్ని పండ్లతో అలంకరించి ఘనంగా చేసేవారు.. ప్రస్తుతం ధరల పెరుగుదల నేపథ్యంలో అన్ని పండ్లు కొనుగోలు చేయలేక.. ఒకటి రెండు రకాలతో సరిపెడుతున్నారు.

మట్టి గణపతిని వాడదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

తణుకు: పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను వినియోగించాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు. సూర్యాలయం వీధిలోని పతంజలి ఆయుర్వేదం షాపు వద్ద పతంజలి యోగా కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించాలని మునిసిపల్ మాజీ చైర్మన్, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ముళ్లపూడి రేణుక అన్నారు.రాష్ట్రపతి రోడ్డులోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద, నరేంద్ర సెంటర్ కూడలి, వేల్పూరులో మొత్తం 1008 మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి యువజన సంఘం అధ్యక్షుడు టి.వెంకటరెడ్డి, జవ్వాది అంబిక, మేడపాటి రంగనాథరెడ్డి, సంతోష్ రెడ్డి, టి.నాగిరెడ్డి, కె. వెంకటరెడ్డి, కప్పుల విజయదుర్గాప్రసాద్, వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న చైర్మన్ పరిమి వెంకన్న బాబు

ఎల్ఈడీ లైట్లకు లక్ష విరాళం

తణుకు: ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఎల్ఈడీ లైట్లకు రూ. లక్ష విరాళం అందించడం అభినందనీయమని చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో శ్రీ ఆర్యవైశ్యసేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం తేతలి వై జంక్షన్ వద్ద ఎల్ఈడీ లైట్లు ఏర్పాటుకు రూ. లక్ష విరాళంగా అందజేశారు. చైర్మన్ మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి తణుకు ప్రాంత అభివృద్ధికిసహకరించడం సంతోషమన్నారు.

‘సేవలోనే సంతృప్తి’

తణుకు: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉన్న సంతృప్తి మరొకటి లేదని ఎండీ ముస్తాక్ అన్నారు. స్థానిక రోటరీ క్లబ్‌లో సర్వమత సామరస్యం అనే అంశంపై గురువారం మాట్లాడారు.ఏ గ్రంథం చెప్పినా సర్వమత మానవులపై ప్రేమానురాగాలు చూపాలన్నారు. సమావేశంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కెఎల్ఎన్‌మూర్తి, ఎండీ ఆలీ, నేత్ర వైద్యుడు హుస్సేన్‌అహ్మద్, పారిశ్రామికవేత్త మల్లిన రామచంద్రరావు, కేవీ సుబ్రహ్మణ్యం,రామకృష్ణ పాల్గొన్నారు.



సంపద తయారీ కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ, నాయకులు

చెత్తశుద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే

తణుకు: వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పడవేయకుండా పారిశుధ్య సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు మండలం వేల్పూరులో ఘన వ్యర్థ పదార్థాల నుంచి సంపద తయారీ కేంద్రాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ పారిశుధ్య మెరుగుదలకు పాటు పడాలన్నారు.అనంతరం వినాయక చవితిని పురస్కరించుకుని విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు.మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఆత్మకూరి బుల్లి దొరరాజు,ఉపసర్పంచ్ రెడ్డి నరేంద్ర ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు వల్లూరి వెంకట రామ్మోహన్,కార్యదర్శి ఎ.కృష్ణంరాజు పాల్గొన్నారు.

నేడు ఉమన్ ఈ క్వాలిటీ డే

తణుకు అర్బన్ : ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో శుక్రవారం ఉమన్ ఈ క్వాలిటీ డే నిర్వహిస్తామని కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజీ ఎనలిస్ట్ డాక్టర్ పద్మ పోతుకూచి విచ్చేస్తారని తెలిపారు.

రుణాలకు ఇంటర్వ్యూలు

తణుకు అర్బన్: ప్రభుత్వ రుణాలను నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ పరిమి వెంకన్న బాబు అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. శుక్రవారం కార్పొరేషన్ బ్యాంక్, డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ , ఇండియన్ బ్యాంక్ శాఖలకు దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్, తోట సూర్యనారాయణ,కలగర వెంకట కృష్ణ, షాహిదా బేగం,నాని, దేవర కొండ సూర్య నారాయణ, టి.చంద్రశేఖరరావు,మేనేజర్లు పాల్గొన్నారు.

వేల్పూరు రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

తణుకు : వేల్పూరు రోడ్డు విస్తరణ పనులకు సహకరిస్తున్న వ్యాపార వాణిజ్య నివాసదారులకు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.తణుకులోని వేల్పూరు రోడ్డు విస్తరణ పనులు, డ్రెయినేజీ నిర్మాణ పనులు గురువారం పరిశీలించి మాట్లాడారు. ట్రాఫిక్ నియంత్రణకే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించామన్నారు. మునిసిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు మాట్లాడుతూ ముందు డ్రెయినేజీ నిర్మించి జనవరి తరువాత పూర్తిస్థాయి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాతపూడి మారుతీరావు, సొరపల్లి శ్రీనివాసు, డీఈఈ సీహెచ్ చంద్రశేఖరరావు, ఏఈ ఈశ్వరరెడ్డి, టీపీవో ఝాన్సీ రాణి, టీపీఎస్ వెంకయ్య పాల్గొన్నారు.

జై కొట్టారు గణేశా

అత్తిలి / ఇరగవరం : పల్లెపల్లెనా వినాయక చవితి ఉత్సవ సందడి ఆరంభ మైంది.ఈ సందర్భంగా గణపతి ఆలయాలు సుందరంగా ముస్తాబయ్యాయి. అత్తిలి గణేష్ చౌక్ సెంటర్‌లో వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు.అదే విధంగా పెద్ద వంతెన వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద ఏర్పాట్లు చేశారు. ఇరగవరం మండలం పలు గ్రామాల్లో సందడి వాతావరణం నెల కొంది.ఇరగవరం, రేలంగి, తూర్పువిప్పర్రు, ఓగిడి, అయితంపూడి, కాకిలేరు, కంతేరు, కత్తవపాడు గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేశారు. మండలంలో సుమారు 35 నుంచి 40 వరకు విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. అత్తిలిలో సుమారు 50 వరకూ విగ్రహాలు ప్రతిష్ఠించనున్నట్టు సమాచారం.


అత్తిలిలో విగ్రహ ఏర్పాటు

ఎకో గణేశా.. ఓకే నయ్యా...

తణుకు : మట్టి గణపతే.. మహా గణపతి.. ఈ నినాదం చాలా మంది మదిని తాకింది. దీనిలో భాగంగా పలువురు మట్టి విగ్రహాలు పంపిణీ చేయగా.. కొంత మంది మట్టి విగ్రహాలపై అవగాహన ర్యాలీ చేశారు. ఇరగవరం మండలం కె.ఇల్లిందలపర్రులో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా లయన్స్ క్లబ్ పైడిపర్రు, తేతలి ఆధ్వర్యంలో మట్టి "వినాయకున్ని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదంతో జడ్పీ హైస్కూలులో సమావేశం నిర్వహించారు. మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి తెచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.దువ్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో తాడేపల్లిగూడెం డీవైఈవో కామర్సు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, పట్టణ కాపు యువత ఆధ్వర్యంలో రాష్ట్రపతి రోడ్డులో గురువారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వంటెద్దు సత్యవాణి, చీర్ల వెంకటేశ్వరరావు, జవ్వాది అంబికా, చిట్టూరి శ్రీనివాసరావు, హెచ్ఎం పీటీవీఎల్ ఆచార్యులు, ఉపాధ్యా యులు షరీఫ్, బి. చంద్రశేఖర్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ బసవా రామకృష్ణ, తూర్పు విప్పర్రు సర్పంచ్ ఆకేటి నరసింహరావు, గంధం పెదరంగ పాల్గొన్నారు.


మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న నాయకులు


ఎకో ప్రతిమలపై అవగాహన ర్యాలీ చేస్తున్న విద్యార్థినులు

120 విగ్రహాల ఏర్పాటు...

తణుకుటౌన్: గణపతి నవరాత్రులకు తణుకు నియోజ కవర్గం సిద్ధమైంది. వారం రోజుల నుంచి గ్రామాల్లో , పట్టణాల్లో విఘ్నేశ్వర ఆలయాలు వద్ద పచ్చని పందిళ్ళతోనూ, విద్యుత్‌కాంతులతో ఆలయాలను ముస్తాబు చేశారు. అత్తిలి మెయిన్ సెంటర్, తణుకు వెంకటేశ్వర థియేటర్ వద్ద భారీ విగ్రహాలు ఏర్పాటు చేశారు. తణుకు కొచ్చెర్లవారి వీధిలో భారీ విగ్రహం ఏర్పాటు చేశారు. తణుకు పరిధిలో 50 , ఇరగవ రంలో 30,అత్తిలిలో 38 విగ్రహాల ఏర్పాటుకు పోలీసులకు అర్జీలు పెట్టుకున్నారు. సుమారుగా తణుకు నియోజక వర్గంలో 120 విగ్రహాలు ఏర్పాటు చేసినట్టు సమాచారం.

కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం : సీఐ

నియోజకవర్గ పరిధిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం. విగ్రహాల అనుమతులకు దరఖాస్తులు చేసుకున్నవారందరికీ అనుమతులిచ్చాం.రెండేసి, మూడేసి విగ్రహాలకు ఒక్కొక్క కానిస్టేబుల్ చొప్పున బీట్ వేశాం. ఉత్సవ కమిటీ నిర్వాహకులు కనీస నిబంధనలు పాటించాలి. ఉత్సవాలు జరిగే చోట ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలి.

ఉచిత వైద్య సేవ

తణుకు : పట్టణ ఏరియా ఆసుపత్రి లో అన్ని సేవలు అందించడానికి ప్రతీ రోజూ వైద్యులు అందుబాటులో ఉంటారు. 24 గంటలు వైద్య సేవలందుతాయి. ఎక్కడా లేని విధంగా ఏసీ వార్డులు కూడా ఉన్నాయి. గర్భిణీ స్త్రీల వార్డులతో పాటు లేబర్ వార్డుల్లో కూడా ఏసీలను ఏర్పాటు చేశారు. ప్రతీ రోజూ కనీసం 300 మంది రోగులకు వైద్య సేవలు పొందుతారు. వంద మంది ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్లుగా ఉంటారు. ఆసుపత్రిలోని సాధారణ వైద్య పరీక్షలు చేస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెడాల్ కంపెనీ ద్వారా అన్నిరకాల పరీక్షలను ఉచితంగా చేస్తున్నారు. ఈ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాలసిస్ సేవలు కూడా అందుతాయి. అయితే నామమాత్రపు ఫీజు ఉంటుంది. ఆసుపత్రిలో అదనపు సేవలకు 08819 222175 నెంబర్‌లో సంప్రదించాలి.

డాక్టర్	ప్రత్యేకత
1. వి. అరుణ	గైనకాలజిస్ట్
2. కెవీ శ్రీలక్ష్మి	గైనకాలజిస్ట్
3. సోమసుందరరావు	జనరల్ సర్జన్
4. ఆర్. అనిల్ బాబు	జనరల్ మెడిసిన్
5. ఎస్.శ్రీనివాస్	ఈఎన్‌టీ
6. రాఘవేంద్రరావు	ఆర్థోపెడిక్
7. పిఎస్ఎన్.రాజు	ఫిడియాట్రిక్స్
8.ఎస్.రాజేశ్వరి	ఫిడియాట్రిక్స్
9. రాధిక	డెంటల్
10. మనోరంజన్	ఆప్తమాలజిస్ట్ (మంగళ,గురు, శనివారం)

సమాచారం

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్	102
మొబైల్ వైద్య సేవ	104
అంబులెన్స్	108
పోలీస్ స్టేషన్	100
ఫైర్ స్టేషన్	101
చైల్డ్ లైన్	1098
హైవే అంబులెన్స్	------

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి : ముప్పాళ్ల

తణుకు: అగ్రిగోల్డ్ ఆస్తుల వేలం ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ ,ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న చేపట్టిన రాష్ట్ర వ్యాప్త చైతన్యయాత్ర 9వ రోజు గురువారం తణుకులో ప్రవేశించింది. దీనిలో భాగంగా ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాల వద్దకు బాధితులు, ఏజెంట్లు తరలివ చ్చారు. కళాశాల వద్ద నుంచి భారీ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి డేగ ప్రభాకర్ మాట్లాడుతూ ఏజెంట్లు,బాధితులు ఆత్మహత్యలు చేసుకోవద్దని ఐక్యంగా ఆందోళన చేస్తే ప్రభుత్వమే దిగొస్తుందన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ వచ్చే నెల 17లోగా అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు.అలా జరగపోతే అనంతపురంలో జరిగే భారీ బహిరంగ సభలో ఉద్యమ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.దీనిలో భాగంగా పట్టణంలో భారీ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు, లోక్‌సత్తా నాయకుడు శ్రీని వాసరావు,సీపీఐ నాయకుడు కామన భీమారావు, సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, నాయకులు కోరాడ సుధీర్‌బాబు, బొద్దాని కృష్ణకిషోర్,నామన వెంకటేశ్వరరావు, పంతం నాగేశ్వరరావు, వై. నాగలక్ష్మి, చలపతిరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

గట్లపై కంది మొక్కలు నాటండి : ఏవో

అత్తిలి: వరిసాగులో ఎరువులు, పురుగుమందులు వాడకం తగ్గించి నాణ్యమైన దిగుబడులు సాధించాలని ఏఎంసీ మాజీ ఛైర్మన్ దాసం బాబ్జి అన్నారు. ఉరదాళ్ళపాలెంలో గురువారం నిర్వహించిన చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.చేలగట్లపై కంది మొక్కలు నాటాలన్నారు. ఏవో గంగాధర్ మాట్లాడుతూ భూసార పరీక్షలు ఆధార ంగా ఎరువుల వాడాలన్నారు. ఎంపీటీసీ తాతయ్య పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

తణుకు : రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని సర్పంచ్ కోట నాగేశ్వరరావు అన్నారు. తేతలి 14 వార్డులో గురువారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు.సీఎం ప్రత్యేక నిధులు, ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.15 లక్షలతో రోడ్డు నిర్మిస్తామన్నారు.


జాతీయ రహదారిపై సర్వే నిర్వహిస్తున్న ఎంవీఐ శ్రీనివాసరావు

ప్రమాదాల నివారణపై సర్వే

తణుకు: హైవేపై ప్రమాదాల నివారణకు ప్రధాన కూడ ళ్ళలో సర్వే నిర్వహిస్తున్నామని ఎంవీఐ శ్రీనివాసరావు చెప్పారు. ఏపీ స్టేట్ రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ఆధ్వ ర్యంలో గత నాలుగు రోజులగా సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఆయా కూడళ్ళలో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు రికార్డింగ్ చేస్తామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు సేఫ్టీ సభ్యుడు రమేష్ రాజు,ఎంవీఐలుకె.ప్రవీణ్,విజయరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

265 మందికి ఇంటర్వ్యూలు

ఇరగవరం : ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గొర్రె కొండలరావు నాయుడు అన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సోపాన రుణాలకు 265 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వంక సోమసూర్యచంద్రరావు, ఆంధ్రాబ్యాంక్ మేనేజర్, స్పెషల్ అధికారి ధనుంజయరావు, ఏడుకొండలు, బొల్లా రాము (దత్తుడు) పాల్గొన్నారు.


ఇంటర్వ్యూలకు హాజరైన దరఖాస్తుదారులు

సోపాన రుణాలకు 40 మంది ఎంపిక

అత్తిలి: స్వయం ఉపాధి సోపానం పథకంలో వివిధ కార్పొరేషన్లకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు గురువారం మండల కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 111 మంది అభ్యర్థులు హాజరుకాగా 40 మంది ఎంపికైనట్టు ఎంపీడీవో విజయరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేడపాటి కృష్ణకుమారి,మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

176 మందికి సోపాన ఇంటర్వ్యూలు

తణుకు : తణుకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సోపాన రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. తణుకు మండలం మండపాక గ్రామానికి చెందిన 176 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు, ఎంపీడీవో జి.రమణ, ఎంపీటీసీ పేకేటి రాంబాబు, సర్పంచ్ ధనాల లక్ష్మి పాల్గొన్నారు.

28న పండిత పురస్కార సభ

తణుకు అర్బన్: నన్నయ భట్టారక పీఠం ఆధ్వర్యంలో రామకృష్ణ సేవా సమితిలో ఈ నెల 28వ తేదీన గమిని వెంకటేశ్వర్లు స్మారక పండిత పురస్కార సభ నిర్వహించనున్నట్టు నిర్వాహకులు గురువారం తెలిపారు.



గురు బోధ



ఆలోచనలకు తగ్గట్టు విద్యాబోధన

శివరామయ్య, ఈవీఎం
మునిసిపల్ పాఠశాల హెచ్ఎం

విద్యార్థి ఆలోచనలకు అనుగుణంగా వారి స్థాయికి తగిన విధంగా విద్యాబోధన చేయడం వల్ల వారు మరింతగా రాణించే అవకాశాలు ఉంటాయి. విద్యార్థులకు కృత్య పద్ధతి (ప్రాక్టికల్స్) రూపంలో బోధన చేయడం వల్ల పాఠ్యాంశాల పట్ల వారిలో గ్రహణశక్తి మరింతగా పెరుగుతుంది. ఉపాధ్యాయులు కూడా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ కు అనుగుణంగా విద్యాబోధన చేయాలి. ఉపాధ్యాయుడు, విద్యార్థుల నిష్పత్తి 1:30 నిష్పత్తిలో కృత్యాధార బోధన చేయడంవల్ల ఫలితాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

● తాడేపల్లిగూడెం టౌన్

రేపు ఉచిత ధ్యానశిక్షణ

తాడేపల్లిగూడెం టౌన్ : పవన్ పిరమిడ్ ధ్యానకేంద్రం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు షిర్డీ సాయి కల్యాణ వేదిక సమీపంలోని ధ్యానకేంద్రం వద్ద ఉచిత ధ్యానశిక్షణ, ధ్యానబోధ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు నారాయణరాజు, విజయలక్ష్మీ దంపతులు తెలిపారు. సీనియర్ పిరమిడ్ మాస్టర్ చీరాలకు చెందిన శివకుమారి ధ్యానబోధ కార్యక్రమం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

జీఆర్ రెడ్డి నేత్రవైద్యశాలలో ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ప్రారంభం

తాడేపల్లిగూడెం టౌన్ : ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు సంస్థలు, వైద్య నిపుణులు ముందుకు రావాలని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో జీఆర్ రెడ్డి నేత్రవైద్యశాలలో ఎన్టీఆర్ ఆరోగ్య సేవా పథకాన్ని మంత్రి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యశాల చైర్మన్ డాక్టర్ జీఆర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి మాణిక్యాలరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తాడేపల్లిగూడెం కేంద్రంలో ఆధునిక నేత్రవైద్యశాలను నెలకొల్పిన డా. జీఆర్ రెడ్డి, డా. సందీప్‌రెడ్డిలను అభినందించారు. అతిథిలు మాజీ ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు , వాసవీ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారావు, వ్యాపారవేత్తలు నంద్యాల కృష్ణమూర్తి, గమిని సుబ్బారావు, డాక్టర్లు పట్నాల సత్యశ్రీనివాస్, ఏపీఎం సుబ్బరాజు, ఎంవీ రమణరావు, బోస్, ప్రముఖులు ఈతకోట తాతాజీ, పాలూరి వెంకటేశ్వరరావు, గట్టిం మాణిక్యాలరావు, నరిశే సోమేశ్వరరావు పాల్గొన్నారు.

చవితి సందడి..

కళకళలాడిన మార్కెట్..చుక్కలంటిన పండ్లు, పూలు



పూలను కొనుగోలు చేస్తున్న దృశ్యం



మార్కెట్‌లో రద్దీ

తాడేపల్లిగూడెం అర్బన్ : వినాయక చవితిని పురస్కరించుకుని మార్కెట్‌లో అరటి పండ్లు,పూల ధరలకు రెక్కలొచ్చాయి. వరలక్ష్మీ వ్రతం కంటే ఇప్పుడు వీటి ధరలు మరింత ప్రియమయ్యాయి. చామంతులు కిలో రూ.400, బంతులు కిలో రూ.80, కనకాంబరాలు బారు రూ.140, మల్లెలు రూ.750, జాజులు రూ.700ల చొప్పున విక్రయిస్తున్నారు. అరటిపండ్లు డజను రూ.60 నుంచి 70ల వరకు విక్రయించారు. యాపిల్ ఒకటి రూ.15-20, వెలగపండు రూ.10, మారేడు రూ.10, మొక్కజొన్న రూ.10-15, నారింజ ఒకటి రూ.5, బత్తాయి రూ.10, వినాయకుడి విగ్రహాలను సైజును బట్టి రూ.5ల నుంచి వేలల్లోనే ధర పలికింది. శుక్రవారం వినాయకచవితి సందర్భంగా మార్కెట్ అంతా కొనుగోలుదారులతో కళకళలాడింది. సాయంత్రం ట్రాఫిక్‌కి అంతరాయం కలిగింది. వినాయక విగ్రహాలను ట్రక్కులపై గ్రామీణ ప్రాంతాలకు మేళతాళాలతో తీసుకువెళ్ళడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.



మార్కెట్‌లో వినాయక ప్రతిమలు

చవితి వేడుకలకు సర్వంసిద్ధం

తాడేపల్లిగూడెం టౌన్ : పట్టణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించేందుకు పందిళ్లు ముస్తాబయ్యాయి. గూడెం పరిధిలోని అన్ని వార్డుల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకు ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మాజీ ఎమ్మెల్యే యాలి నాని ఆధ్వర్యంలో ఏలూరు కాల్వ వద్దనున్న వినాయక ఆలయం వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బ్రహ్మానందరెడ్డి మార్కెట్ ప్రాంతంలోని వినాయకుడి గుడి ఆవరణలో, స్థానిక శివాలయం, శివాలయం రోడ్డులోని అమ్మవారి గుడివద్ద, బీవీఆర్ కళాకేంద్రంలో బుద్దాల రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రామారావుపేట, చలంచర్ల వారి వీధి, కొండయ్య చెరువు ప్రాంతం, ఐదే ప్రాంతంలో మరో చోట, 11వ వార్డు, సాలిపేట, శేషమహల్ థియేటర్ ప్రాంతంలో, డీఎస్ చెరువు వద్ద, 6వ వార్డు మామిడితోటలలో మరో రెండుచోట్ల, తదితర ప్రాంతాల్లో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది కేవలం వినాయకుడి విగ్రహాలను మాత్రమే కాకుండా వివిధ ఆకృతుల్లో ఉన్న శివపార్వతులతో కూడిన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం విశేషం. గణేష్‌నగర్, రామచంద్రరావుపేట, వీకర్స్‌కాలనీ, పశుపతిరావునగర్ తదితర ప్రాంతాల్లో కొందరు మూడు రోజులు, మరికొందరు ఐదు రోజులు, ఇంకొందరైతే వారం, తొమ్మిది రోజులపాటు పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలో మునిసిపల్, పోలీస్, రెవెన్యూ విభాగాల నుంచి కొన్ని హెచ్చరికలు ఉన్నప్పటికీ ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చవితి వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు సంసిద్ధులయ్యారు.



పట్టణంలో భారీ వినాయకుడు

మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

మంత్రి మాణిక్యాలరావు



జ్యోతి ఎడ్యుకేషన్ ఆవరణలో మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్న మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం టౌన్ : రసాయనాలతో కూడిన రంగు విగ్రహాల నిమజ్జనం కారణంగా కేన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని దేవాదాయ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీలో వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరిశే సోమేశ్వరరావు, గోసంరక్షణా సమితి శ్రీనివాస్, గట్టిం మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

పరిచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అని గూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వై.మురళీకృష్ణ అన్నారు. స్థానిక 29వ వార్డులోని పేరిచర్ల నివాసగృహం వద్ద వినాయక మట్టి ప్రతిమల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కౌన్సిలర్ కోట రాంబాబు, బోళ్ల రాము, ఎల్ మధుబాబు, వెంకట్, సూరిబాబు, వినయ్, రాంబాబు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో..

గోయెంకా మహిళా డిగ్రీ కళాశాలలో మందస్తు వినాయక చవితి వేడుకలను గురువారం నిర్వహించారు. కళాశాలలో సేకరించిన మట్టితో విద్యార్థినులు వినాయక విగ్రహాలను తయారుచేసి, వాటికి మొక్కులు అమర్చారు. ప్రిన్సిపాల్ జేవీ జయంతి కుమారి, తెలుగు అధ్యాపకురాలు ఎంఎన్‌వీ సూర్యకుమారి, అధ్యాపకులు కిరణ్‌సాయి, సుబ్రహ్మణ్యం, రత్నకుమారి, మృదుల తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మాణిక్యాలరావుకు ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ వినతి

తాడేపల్లిగూడెంఅర్బన్ : పర్యావరణ పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి మాణిక్యాలరావుకు వినతిపత్రం అందించారు. క్యాంపు కార్యాలయంలో గురువారం వాకర్స్ ప్రతినిధులు మంత్రిని కలిసి పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గణపతి ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎయిర్‌స్ట్రిప్ వాకర్స్ అధ్యక్ష, కార్యదర్శులు బీఎ రాజేంద్ర, కార్యదర్శి అనిల్, మాజీ అధ్యక్షుడు రాగిరెడ్డి నాగవర ప్రసాద్, బాకా వెంకటేశ్వరరావు, నరసింహామూర్తి, కుమారస్వామి, జీఎల్‌జీ రావు, తదితరులు ఉన్నారు. అనంతరం మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్‌కి, పట్టణ సీఐ ఎంఆర్ఎల్ఎస్ఎస్ మూర్తికి కూడా వినతిపత్రాలు అందించారు.

'కాపులను అణగదొక్కే కుట్ర'

తాడేపల్లిగూడెం అర్బన్ : రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ కాపునాడు నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం సాయంత్రం వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. వినాయకచవితిని పురస్కరించుకుని పట్టణ ప్రజలకు పండ్లు, పత్రి అమ్ముతూ తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాపునాడు నాయకులు నరిసే సోమేశ్వరరావు, మాకా శ్రీనివాసరావు, గుండుబోగు నాగులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కాపులను మోసం చేసి అధికారంలోకి వచ్చారని, రిజర్వేషన్ కల్పిస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చి మూడు, నాలుగు సంవత్సరాలు అవుతున్నా కన్నెత్తి చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముద్రగడ ఈ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా పాదయాత్ర చేపడితే అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. కాపులను అణగదొక్కే కుట్ర తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిందని ఆరోపించారు. కార్యక్రమంలో కాపునాడు నాయకులు, కాపు యువత నాయకులు పాల్గొన్నారు.

పోటీతత్వం అలవర్చుకోవాలి

తాడేపల్లిగూడెం టౌన్ : విద్యార్థులు పోటీ ప్రపంచంలోకి అడుగుపెట్టేముందు వివిధ ప్రాంతాల్లో జరిగే క్విజ్, వక్తృత్వ పోటీల్లో పాల్గొని పోటీతత్వం పెంచుకోవాలని విజెట్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు పేర్కొన్నారు. స్థానిక కాలేజీలో ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో పలు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ రాజు మాట్లాడుతూ పోటీ పరీక్షలతో పోటీతత్వాన్ని పెంచుకుని తప్పిదాలు ఏమైనా ఉంటే సరిదిద్దుకుంటూ జీవిత గమ్యాన్ని విజయవంతంగా పూర్తిచేసుకోవాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయా పోటీపరీక్షల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు, విజయ్, గాయత్రి, రేఖ తదితరులకు ఎంబీఏ విభాగాధిపతి కేవీ సత్యప్రకాష్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కృష్ణాపురం వద్ద చవితి పందిరి



కడియద్దలో ఉత్సవ పందిరి



పెంటపాడు కాలేజ్ సెంటర్‌లో వినాయక మందిరం

జైజై గణేశా...

గ్రామాల్లో చవితికి సర్వం సిద్ధం.. ఘనంగా వేడుకలకు ఏర్పాట్లు

తాడేపల్లిగూడెం రూరల్ : వినాయక చవితి వేడుకలకు మండలంలోని గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. చలువ పందిళ్ళ, చంకీదండలు, విద్యుత్ దీపాలతో గణనాథుడి వేదికను సుందరంగా అలంకరించారు. ఇప్పటికే పోలీస్ అధికారులు నిర్వాహకులకు ప్రత్యేకంగా నిర్వహణపై కౌన్సెలింగ్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చినతాడేపల్లి, కడియద్ద, నీలాద్రిపురం, పెదతాడేపల్లి, పట్టింపాలెం, మాధవరం, జగన్నాథపురం, నవాబుపాలెం, కృష్ణాయపాలెం, కుంచనపల్లి, కొండ్రుప్రోలు, నందమూరు, ఆరుళ్ళ, మారంపల్లి తదితర గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించనున్నారు. నవాబుపాలెం, కృష్ణాయపాలెం, కొత్తూరు, ఆరుగొలను, అమృతపురం, అప్పారావుపేట తదితర గ్రామాల్లో శుక్రవారం గణనాథుల ఊరేగింపు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

పెంటపాడు మండలంలో...

పెంటపాడు : వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలో వినాయక మందిరాలు అందంగా ముస్తాబైయ్యాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మందిరాలలో శుక్రవారం నిర్దేశించిన ముహూర్త సమయానికి వినాయకుడి ప్రతిమలను ప్రతిష్ఠించనున్నారు. వినాయకుడి ప్రతిమలకు కూడా డిమాండ్ బాగా పెరిగింది. గణపతి ఆకృతి, సైజ్‌ను బట్టి ధరలను నిర్దేశించి అమ్మకాలు జరుపుతున్నారు. కొనుగోలు చేసిన వినాయక ప్రతిమలను యువత కేరింతల నడుమ వారి ప్రదేశాలకు తరలిస్తున్నారు.



ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు మునిసిపల్ అధికారులు, పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనికోసం పట్టణంలోని బస్టాప్‌ల వద్ద సిమెంట్ దిమ్మలను బస్‌లను నిలుపుదల చేసేందుకు స్టేజ్‌లాగా ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని తాలూకా కార్యాలయ కూడలి వద్ద, శేషమహల్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, తణుకు రోడ్డు బస్టాండ్ వద్ద, ఏలూరు రోడ్డు బస్టాప్ వద్ద ఈ సిమెంట్ దిమ్మలను ఏర్పాటు చేశారు. దీంతో బస్సులు వాటి లోపలికి వెళ్లి ప్రయాణికులను ఎక్కించుకునేందుకు వీలు ఏర్పడింది.

- తాడేపల్లిగూడెం రూరల్

సమన్వయంతో రైతుల అభ్యున్నతికి కృషి చేయాలి

పెంటపాడు నీటి సంఘం డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ వెంకట త్రినాథ్

పెంటపాడు నీటిసంఘం నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం



ప్రమాణస్వీకారం చేసిన నీటిసంఘం సభ్యులను పూలదండతో సత్కరించిన డీసీ బూరుగుపల్లి వెంకట త్రినాథ్ తదితరులు

పెంటపాడు : అధికారులు, నీటిసంఘం నాయకులు సమన్వయంతో పనిచేసి రైతుల అభివృద్ధికి కృషి చేయాలని పెంటపాడు నీటి సంఘం డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ బూరుగుపల్లి వెంకట త్రినాథ్ అన్నారు. గతంలో పెంటపాడు నీటిసంఘం అధ్యక్షుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్న పాలూరి నాగేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అనంతరం జరిపిన ఎన్నికలలో నూతన నీటిసంఘం అధ్యక్షుడిగా బండారు వెంకట్రావు (పెంటపాడు), ఉపాధ్యక్షుడిగా మూతి నరాంబాబు (ఉమామహేశ్వరం), డీసీ ఉపాధ్యక్షుడిగా పడవల మహాంకాళిరావు (దొంతవరం) నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పెంటపాడు ఇరిగేషన్ కార్యాలయంలో త్రినాథ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఇరిగేషన్ డిఈ నాయక్, జేఈ సుధాకర్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులకు జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న, ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి, మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు దాసరి సతీష్‌కుమార్, నీటిసంఘం అధ్యక్షులు, ఇరిగేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో రాజారావు

యాంత్రీకరణతో అధిక లాభాలు

ఏవో రాజారావు

తాడేపల్లిగూడెం రూరల్ : యంత్రాల ద్వారా వ్యవసాయం చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి బి.రాజారావు పేర్కొన్నారు. మాధవరంలో చంద్రన్నరైతు క్షేత్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందవచ్చని వివరించారు. సర్పంచ్ కౌలూరి పరిమళ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న యంత్రాలు, విత్తనాలను సద్వినియోగించుకుని వ్యవసాయంలో లాభాలు గడించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మిశెట్టి చుక్కయ్య, ఎంపీటీసీలు పసల వెంకటలక్ష్మి, మాదాసు వరలక్ష్మి, టీడీపీ జిల్లా కార్యదర్శి బాలం కృష్ణ, పసల కొండయ్య, మాదాసు ముత్యాలరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాము సూర్యారావు

మహాత్ముల ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

ఎమ్మెల్సీ రాము సూర్యారావు

పెంటపాడు : మహాత్ముల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. డీఆర్ గోయింకా ప్రభుత్వ కళాశాలలో మూడురోజులుగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విపత్తులపై శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్యాంబాబు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా కలిగి ఉండాలన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆపదలో ఉన్న ప్రజలకు తమవంతు సహకారం అందించాలన్నారు. ప్రిన్సిపాల్ శ్యాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటూ క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జట్లపాలెం రోడ్డులో మొక్కలను నాటుతున్న ఎంపీపీ వెంకటేశ్వర్లు

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు

పెంటపాడు : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం అలవర్చుకోవాలని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు అన్నారు. పెంటపాడు నుంచి జట్లపాలెం వెళ్ళే రహదారిలో గురువారం వెలుగు ఆధ్వర్యంలో 400 మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు దాసరి సతీష్‌కుమార్, ఎంపీటీసీ పాశం బులివెంకటరమణారావు, వెలుగు సీసీ బి.విజయభవాని, గ్రామసంఘం అధ్యక్షురాలు మునిపల్లి ధనలక్ష్మి, సి.ఎ టి.సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు 656 మంది హాజరు

పెంటపాడు : మండల పరిషత్ కార్యాలయం గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల నిమిత్తం ఇంటర్వ్యూలకు వచ్చిన అభ్యర్థులతో పోటెత్తింది. ప్రత్తిపాడు నుంచి 300 మంది, అలంపురం నుంచి 165, వల్లూరుపల్లి నుంచి 191 మంది మొత్తం 656 మంది అభ్యర్థులు హాజరైనట్టు ఎంపీడీవో మల్లికార్జునరావు తెలిపారు. అలంపురం ఆంధ్రా బ్యాంక్, ప్రత్తిపాడు ఎస్‌బీఐ మేనేజర్లు శంకర్రావు, ఎన్.రజిత ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, ఈవోపీఆర్డీ ఎస్‌వీ రమణారావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో, బ్యాంకు అధికారులు

స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు

తాడేపల్లిగూడెం రూరల్ : కార్పొరేషన్‌ల ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం బ్యాంకు అధికారులు మండల పరిషత్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొత్తూరు, ఆరుగొలను, కృష్ణాయపాలెం, నవాబుపాలెం, దండగర్ర గ్రామాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనార్టీ, వికలాంగ కార్పొరేషన్‌లకు దరఖాస్తు చేసుకున్న 600 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూలను ఎంపీడీవో రామాంజనేయశర్మ, తాడేపల్లిగూడెం ఆంధ్రాబ్యాంకు మేనేజర్ వేణుగోపాల్, ఈవోపీఆర్డీ రవికుమార్, సూపరింటెండెంట్ రవిప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ భరత్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	: 99854 11547
,, అర్బన్	: 9912838999
,, టౌన్	: 9966977066
,, రూరల్	: 7386843577
పెంటపాడు	: 9989983579

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	జయజానకి నాయక
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	లై
శ్రీపద్మజ	నక్షత్రం



గురు బోధ



పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యంపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి

కట్టా వెంకటేశ్వరరావు,
సైన్స్ టీచర్, ఏలూరుపాడు హై స్కూల్

పర్యావరణ పరిరక్షణ.. జీవ వైవిధ్యం ప్రాధాన్యంపై విద్యార్థులు సమగ్రమైన అవగాహనను పెంపొందించుకోవాలి. అందుబాటులో ఉన్న వివిధ రకాల మార్గాల ద్వారా సమాచార సేకరణ, నైపుణ్యాలతో ప్రాజెక్టులు నిర్వహించి వాటిలో గ్రహించిన విషయాలను అందరికీ తెలియజేసే సామర్థ్యాన్ని సంపాదించాలి. ఇలాంటివాటి ద్వారా ప్రయోగాత్మక పరిశీలనా శక్తి, సృజనాత్మకత విద్యార్థుల్లో పెరుగుతాయి. ఇది విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగేందుకు ఎంతగానో ఉపకరిస్తుంది. గొప్ప గొప్ప శాస్త్రవేత్తలంతా చిన్న చిన్న ప్రయోగాలతోనే మొదలుపెట్టి మానవాళికి ఉపయోగపడే ఎన్నో గొప్ప విషయాలను కనిపెట్టిన సంగతి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి. నేర్చుకున్న విజ్ఞాన శాస్త్ర విషయాలను అందరికీ ఉపయోగపడేలా చూడాలి.

● కాళ్ళ

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ : 9397139966
పాలకోడేరు : 9866283848
ఉండి : 9493476701
ఆకివీడు : 9440364437
,, రూరల్ : 9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఆనందోబ్రహ్మ
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	మాయా మాల్



జక్కరంలో విజయగణపతి ఆలయం వద్ద ఏర్పాట్లు



ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రతిమ



విజయగణపతిస్వామి



ఆలయం వద్ద హోమ గుండాలు ఏర్పాటు చేస్తున్నచిత్రం

విజయగణపతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

● ఆలయ కలశ స్థాపన సందర్భంగా ప్రత్యేక హోమాల నిర్వహణకు సన్నాహాలు

కాళ్ళ : జక్కరం గ్రామంలో విజయగణపతి ఆలయం వద్ద వినాయకచవితి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం నుంచి వినాయకచవితి సందర్భంగా కలశస్థాపన ప్రత్యేక పూజలు అత్యంత ఘనంగా జరగనున్నాయి. కూనపరాజు రామజోగి జగన్నాథ వరప్రసాదరాజు దంపతులచే స్వామివారికి పూజా కార్యక్రమాలు జరుగుతాయి. 26న స్వామివారికి పూజా కార్యక్రమాలతో పాటు 54 హోమగుండాలతో శ్రీలక్ష్మీగణపతి హోమం నిర్వహిస్తారు. 27న స్వామివారికి మహన్యాసపూర్వక అన్నాభిషేకం నిర్వహిస్తారు. పొత్తూరి నాగరాజు దంపతులు, మునగాల శ్రీనివాస్ దంపతులచే సిద్ధి, బుద్ధి సమేత గణపతి కల్యాణం వైభవంగా నిర్వహించనున్నారు. కల్యాణం అనంతరం స్వామివారి పసుపు, కుంకుమ, అక్షింతలు, ప్రసాదం భక్తులకు అందిస్తారు. 28న స్వామివారికి అభిషేకంతో పాటు లక్ష గరికపూజలు నిర్వహిస్తారు. 29న స్వామివారికి పూజలతో పాటు చిన్నారులచే కోలాటం నిర్వహిస్తారు. 30వ తేదీన స్వామివారికి పూజా కార్యక్రమాలతో పాటు పంచామృతాలతో అభిషేకం, విచిత్ర వేషధారణ, బాణాసంచా కాల్పులతో, మంగళవాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు నిర్వహించి, సెప్టెంబర్ 1వ తేదీన అఖండ అన్నసమారాధన నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం తెలిపారు.



మంత్రులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే శివ

కాకినాడలో ఎమ్మెల్యే శివ ప్రచారం

పాలకోడేరు : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున మంత్రులు పితాని సత్యనారాయణ, అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే శివరామరాజు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న ప్రచారానికి విశేష స్పందన లభించిందని ఎమ్మెల్యే శివరామరాజు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని 13వ వార్డులో ఎమ్మెల్యే శివరామరాజు ఆ పార్టీ కార్పొరేటర్‌గా నిలబడిన అభ్యర్థిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ టీడీపీ ఎంతో క్రమశిక్షణ కలిగి రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు కలిగించినా రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు.

ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

పాలకోడేరు : మండల కేంద్రమైన పాలకోడేరులోని మండల పరిషత్ కార్యాలయంలో స్వయం ఉపాధి సోపానం రుణాలకు మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో ఆయా బ్యాంకు మేనేజర్లు లబ్ధిదారులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. పాలకోడేరు, కుముదవల్లి గ్రామాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌లకు సంబంధించి అభ్యర్థులకు బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరత్నం, బ్యాంకు మేనేజర్లు, ఆయా గ్రామ నాయకులు పాల్గొన్నారు.



కాళ్ళ సంత మార్కెట్లో చవితి ఉత్సవాలకు ఏర్పాట్లు

గ్రామాల్లో మండపాల ఏర్పాటు

కాళ్ళ : విఘ్నాలు తొలగించే వినాయకుని ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు గ్రామగ్రామాన భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల్లో పలుచోట్ల ఏర్పాటు చేసి మండపాలను వివిధ అలంకరణలతో, విద్యుత్‌తోరణాలతో సుందరంగా సిద్ధం చేస్తున్నారు. ఈసారి ఇళ్ళల్లో మట్టితో తయారు చేసిన చిన్నవినాయక ప్రతిమలను పూజించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. వీధుల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో భారీ విగ్రహాలను నెలకొల్పేందుకు ఉత్సవ కమిటీలు తయారీదారులకు ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చి తీసుకువచ్చారు. రకరకాల ఆకృతుల్లో ఉన్న విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. వర్షాల రాకతో వినాయక ఉత్సవాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు పందిర్ల పై టార్పాలిన్‌ల ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. మండల కేంద్రమైన కాళ్ళ, సీసలి, ఏలూరుపాడు, జువ్వలపాలెం, పెదఅమిరం, జక్కరం తదితర గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా చలువ పందిర్లు వర్షాలకు తడవకుండా ఏర్పాటు చేస్తున్నారు.

పేకాట స్థావరాల పై దాడి

● భారీగా నగదు స్వాధీనం.. పలువురి అరెస్టు

పాలకోడేరు : వేంద్ర గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరం పై దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రూ.32వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. వేంద్ర గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న ఎస్ఐ వెంకటేశ్వరరావు పాలకోడేరు పోలీసులతో గురువారం దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి నగదును స్వాధీనం చేసుకున్నామని, వారి పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

దొడ్డనపూడిలో 8 మంది అరెస్ట్..

కాళ్ళ : కాళ్ళ పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలోనే దొడ్డనపూడి కచ్చాగరువు వద్ద ఒక పాకలో పేకాట ఆడుతున్న వ్యక్తులను గురువారం కాళ్ళ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ నాగరాజు ఆదేశాల మేరకు పేకాట స్థావరం పై దాడి చేసి 8 మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.46,100 నగదు, రెండు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. అదే సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పేకాటరాయుళ్ళు యథేచ్ఛగా ఆరుబయటే ఆడుతున్నారు. 8మంది పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని కాళ్ళ ఎస్ఐ ఎం రాజ్‌కుమార్ తెలిపారు.



కాళ్ళలో వినాయక పూజకు వివిధ రకాల పండ్లు విక్రయిస్తున్న వ్యాపారులు

చుక్కల్లో పూలు, పండ్ల ధరలు

కాళ్ళ : వినాయకచవితి వేడుకలకు ఉపయోగించే పండ్ల ధరలు ఈసారి మాత్రం ఎక్కువగానే పెరిగాయి. డజను పళ్ళు ఏ రకమైనా రూ.100 లెక్కనే విక్రయించారు. ఎలక్కాయ, బత్తాయి, నారింజ, మారేడు పండ్లన్నీ ఒక్కొక్కటి రూ.10 నుంచి రూ.12 వరకు ఉంది. మిగతా పండ్లు కూడా ఎక్కువ ధరలే పలుకుతున్నాయి. గత ఏడాది కంటే రూ.3 నుంచి రూ.5 వరకు ధరలు పెరిగాయి. తప్పనిసరి పరిస్థితుల్లో సామాన్య ప్రజలు వినాయక పూజా సామాగ్రికి సంబంధించి పండ్లను కొనుగోలు చేశారు. వినాయక మట్టి విగ్రహాలు కూడా కొనుగోలు చేసి వాటితోనే పూజలు నిర్వహించేందుకు భక్తులు సిద్ధమయ్యారు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

● ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్

కాళ్ళ : మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని కాళ్ళ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్ అన్నారు. కాళ్ళలో గురువారం నాడు ఉచిత మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శివరామరాజు సూచనల మేరకు కాళ్ళ మండల తెలుగుయువత ఆధ్వర్యంలో సుమారు 100 ఉచిత మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించడం మన సంప్రదాయమన్నారు. వాటిని నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణానికి ఎటువంటి హాని కలుగదన్నారు. కాళ్ళ మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎరుబండి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి మేకా వెంకన్నబాబు మాట్లాడుతూ ప్లాస్టరాఫ్ పారిస్ విగ్రహాలకు ఉపయోగించే రసాయనాల వలన వాయు, జలకాలుష్యం ఏర్పడుతుందన్నారు. అటువంటి వాటి స్థానంలో ఎటువంటి రంగులు వేయకుండా ఉన్న మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాటి వెంకటనాగేశ్వరరావు, బండి మహంకాళి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు ఉన్నారు.



కాళ్ళలో మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్

లయన్స్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

ఉండి: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. గురువారం ఉండి పెద్దవంతెన సెంటర్‌లో లయన్స్‌వారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఒక పక్కన వర్షం వస్తున్నా వారు పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మట్టి ప్రతిమలను ప్రజలకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు భూపతిరాజు హరి నాథ్‌రాజు, కాగిత మహంకాళి, కన్నెగంటి రూత్‌కళ, వెంకటేశ్వరరాజు, రంగరాజు, వెంకట సుబ్బరాజు, రామారావు, అర్జునుడు, శ్యామ్‌లాల్, చంటి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




కట్లా-బొచ్చె	రూ.104=00	**వనామి రొయ్య ధర కేజీలో**	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.450=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.420=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.370=00
రూప్‌చంద్	రూ. 82=00	60 కౌంట్	రూ.340=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.310=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.280=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.270=00
ఫంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.250=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

రూ. 10 నాణాలు చెల్లవా..?

ఆకివీడు: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పది రూపాయల కాయిన్స్ చెల్లవంటుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల స్థానిక రైల్వే స్టేషన్‌లో రైల్వే టిక్కెట్ కోసం న్యాయవాది చేబ్రోలు శ్రీనివాసరావు పది రూపాయిల కాయిన్స్ ఇవ్వగా టిక్కెట్ మాస్టారు పడవంటూ వాటిని తిరస్కరించడంతో సూపరింటెండెంట్ నందన్ దగ్గరకు వెళ్ళి విషయం వివరించారు. అయితే తమ దగ్గర బ్యాంకు అధికారులు తీసుకోవడంలేదని వారు సమాధానమిచ్చారు. ప్రభుత్వాలు పది రూపాయల కాయిన్స్ ఖచ్చితంగా తీసుకోవాల్సిందేనని ఓ పక్క చెపుతున్నా ఇలా ప్రభుత్వ సంస్థల సిబ్బంది కూడా వాటిని తిరస్కరిస్తుండటంతో వాటిని ఏం చేయాలో అర్థం కావడంలేదని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ హెచ్చరికలను సైతం ఎవరూ ఖాతరు చేయని పరిస్థితి ఉంది. ఈ విషయాలపై ఇప్పటికే పలు మార్లు పత్రికలు వెల్లడించినా.. అధికారులు మారుతున్నాయని చెపుతున్నా వ్యాపారస్థులు ఆలోచనాలు-అభిప్రాయాలు మార్చుకోకపోవడంతో వినియోగదారులు గొల్లుమంటున్నారు. ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.



ఆకివీడులో రైల్వే టికెట్ కౌంటర్ వద్ద ప్రయాణికుడు రూ. 10 నాణెమిస్తే తిరస్కరిస్తున్న సిబ్బంది

ఉపాధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

● **లబ్ధిదారులకు ఉండి ఎంపీపీ లక్ష్మి పిలుపు**

ఉండి: స్వయం ఉపాధి లబ్ధిదారులంతా ప్రభుత్వం అందిస్తున్న రుణాలను తీసుకుని సరైన దిశలో వినియోగించి అభివృద్ధి చెందాలని ఉండి ఎంపీపీ దలియా లక్ష్మి అన్నారు. ఉండి మండల పరిషత్ హాలులో గురువారం యండగండి ఆంధ్రా బ్యాంక్ పరిధిలోని యండగండి, ఉణుదుర్రు గ్రామాలకు చెందిన స్వయం ఉపాది సోపానం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. సుమారుగా 115 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ లక్ష్మి మాట్లాడుతూ పేదప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేకంగా రుణాలను అందిస్తోందన్నారు.



ఉండి మండల పరిషత్ హాలులో ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

ఈ రుణ సదుపాయాన్ని అర్హులైన వారంతా తీసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎండీవో రెడ్డియ్య, ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ శేషగిరిరావు, యండగండి సర్పంచ్ చికిలే విజయకుమారికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 20 వరకూ ఆక్వా జోన్‌పై అభ్యంతరాల స్వీకరణ

ఆకివీడు: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర గ్రామాల్లో ఆక్వా కల్చర్ సాగు విస్తీర్ణం సర్వేనెంబర్లు సేకరించి ఆక్వాజోన్‌లను నిర్ణయించడం జరుగుతుందని మత్స్య శాఖ అభివృద్ధి అధికారి వానపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఆకివీడు తహసీల్దార్ కార్యాలయంలో మంచినీటి ఆక్వా కల్చర్ మండల స్థాయి కమిటీ సమావేశం జరిగింది. సత్యనారాయణ, తహసీల్దార్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామంలో ఆక్వా, వ్యవసాయం ఎంత సాగు జరుగుతుందో సెప్టెంబరు 20వ తేదీలోపు వివరాలు సేకరించడం జరుగుతుందని, పంచాయతీ కార్యాలయాలు, పత్రికలకు అక్టోబరు 10న వివరాలు తెలుపుతామన్నారు. 20వ తేదీ వరకూ అభ్యంతరాలు స్వీకరించి 25న తుది జాబితా జిల్లా అధికారులకు పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ సునీల్, వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఏఈ, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ముద్రగడ నిర్బంధం అన్యాయం

ఆకివీడు: కాపు ఉద్యమనేత ముద్రగడను ముప్పై రోజుల నుంచి పాదయాత్రకు అనుమతి ఇవ్వకుండా గృహ నిర్బంధం చేయడం దుర్మార్గమని రాధా-రంగ మిత్రమండలి నిర్వాహకుడు నిమ్మల నాగు అన్నారు. గురువారం స్థానిక గాంధీజీ సెంటర్‌లో ప్లకార్డులతో నిరసనలు తెలియచేశారు. నాగు మాట్లాడుతూ పాదయాత్రకు బయలుదేరకుండా నిర్బంధించి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యానికి భవిష్యత్తులోతగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు. ఎన్నిరోజులైనా తమ పోరాటం ఆపేది లేదన్నారు. పాదయాత్రకు అనుమతి ఇచ్చే వరకూ శాంతియుతంగానే పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మోటుపల్లి రాజు, నిమ్మల ద్వారకా, నాగేంద్ర, చుండూరి బోగారావు, జి.మణితేజ, బండారు వెంకటరత్నం నాయుడు, గోపిశెట్టి ప్రసన్న, పుప్పాల టింకూ, గంటా సాయి, తలారి రవి, రాము, పాపారావు తదితరులు ఉన్నారు.



ఉండి పెద్దవంతెన సెంటర్‌లో విక్రయిస్తున్న వినాయక ప్రతిమలు

మార్కెట్‌లో వినాయక చవితి సందడి

ఉండి: వినాయకచవితిని పురస్కరించకుని ఉండి సెంటర్‌లో చవితి సామాగ్రి దుకాణాలను వ్యాపారస్తులు ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కూడా వెరవకుండా పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలతో పెద్దవంతెన సెంటర్ కళకళాడింది. వినాయకచవితి సామాగ్రి నిమిత్తం ప్రజలు వచ్చి తమకు కావలసిన సరంజామా కొనుగోలు చేసుకుని వెళ్ళారు. చిన్న ప్రతిమలు రు.40 నుంచి రు.100, 200, 500 దాకా ఉన్నాయి. చిన్నారులు పెద్దసంఖ్యలో విగ్రహాలను తరలించారు.

మట్టి ప్రతిమల ఉచిత పంపిణీ

ఉండి: ఉండిలోని చంద్రకాంత్ స్వచ్ఛంద సేవాసంస్థ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. గురువారం ఉండి ప్రధాన సెంటర్, జర్నలిస్ట్ కాలనీ, యానాదుల కాలనీ, అగ్రహారం తదితర ప్రాంతాలలో ఈవిగ్రహాలను అందించారు. పర్యవరణాన్ని కాపాడాలని సంస్థ అధ్యక్షుడు నాగచంద్రకాంత్ పృథ్వి కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మణికుమార్, దుగ్గిరాల కల్యాణి, గురువల్లి కిషొర్, యర్రా తేజ, యర్రానవీన్, విఘ్నేష్, అశోక్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి: బీజేపీ నేత పెదబాబు

ఆకివీడు: వినాయకచవితి పండుగకు వినాయకుడి మట్టి ప్రతిమలను మాత్రమే వాడాలని బీజేపీ మండల ప్రతినిధి నేరెళ్ళ పెదబాబు అన్నారు. వినాయకచవితి సందర్భంగా గురువారం స్థానిక వెంకటలక్ష్మి థియేటర్ దగ్గర ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలు అందజేసి మాట్లాడారు. విషపూరితమైన రంగులతో తయారుచేసిన వినాయకుని బొమ్మలు వాడడం వలన నీటి-వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. అంతేకాకుండా ప్రజల ఆనారోగ్యానికి గురయ్యే అవకాశముందన్నారు.

రూ.1.79 కోట్లతో పెదకాపవరంలో చురుగ్గా అభివృద్ధి పనులు ...

● **డీసీ చైర్మన్ తోట ఏడుకొండలు**

పెదకాపవరం(ఆకివీడురూరల్): పెదకాపవరం గ్రామం లో రూ.1.79 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం చేస్తున్నట్టు ఆకివీడు డీసీ చైర్మన్ తోట ఏడుకొండలు తెలిపారు. రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి దత్తత గ్రామం కావడంతో గ్రామంలోని ప్రతీ వీధి సీసీ రహదారిగా నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంపీ నిధులు, ఎన్‌ఆర్ ఈజీఎస్ నిధులు, ఎమ్మెల్యే శివ సహకారంతో గ్రామంలో రహదారులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతగా రూ.74 లక్షలతో గ్రామం లోని అంతర్గత సీసీ రహదా రులు నిర్మిస్తున్నామని గంటల రాయుడు పేట నుంచి కుందుగూడెంకు రూ.25లక్షలతో రహదారి నిర్మిస్తున్నట్లు తెలిపారు. తోట కృష్ణయ్య వీధి, హరిజనపేటకు వెళ్ళే వీధి, గొల్ల గూడెం రహదారి, రాజులపేట రహదారులకు రూ.20 లక్షలతో సీసీ రహదారులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. చినకాపవరం-పెదకాపవరంలో ఆర్ అండ్ బీ రహదారి నుంచి ఎస్సీ పేట మీదుగా పెదకాపవ రం- కొల్లేరు ఆర్ అండ్ బీ రహదారికి కలిపే బైపాస్ రహదారిని సీసీ రోడ్డు గా నిర్మించేందుకు రూ. 60 లక్షలు నిధులు మంజూర య్యాయని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే శివ రూ. 20లక్షలు, ఎంపీ తోట సీతారామ లక్ష్మి రూ.40లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ. 15లక్షలతో పంచాయితీ భవన నిర్మాణం జరుగుతోందని తెలిపారు. కమ్యూని టీ హాలు నిర్మాణానికి రెండో విడతగా రూ. 52లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. మొదటి విడత నిధు లు రూ. 50లక్షలతొ భవనం బేస్ మెంట్, శ్లాబ్ నిర్మా ణం జరిగిందని, రెండో విడత నిధులతో గోడలు, టైల్స్, ఎలక్ట్రికల్ వర్క్, డైనింగ్ హాలు నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎంపీ తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే శివ సహకారంతో గ్రామం లోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతు న్నాయని తెలిపారు.



సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డీసీ చైర్మన్ ఏడుకొండలు

నేటి నుంచి కన్యకాపరమేశ్వరి
వర్తక సంఘం వజ్రోత్సవాలు

గణపవరం: గణపవరంలోని కన్యకాపరమేశ్వరి వర్తక సంఘం వజ్రోత్సవాలు ఈనెల 25,26,27 తేదీల్లో నిర్వహిస్తామని సంస్థ అధ్యక్షులు ఆర్‌వియస్‌రాజు తెలిపారు. శుక్రవారం ఆధ్యాత్మిక కార్యక్రమం, వినాయక వ్రతం, సాయంత్రం ఆచార్య రవీంద్రచే ఆధ్యాత్మిక ప్రవచనం జరగనున్నాయి. 26న ఏకపాత్రాభినయాలు నిర్వహిస్తారు. అనంతరం వజ్రోత్సవ పురస్కార గ్రహీతలకు సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 27న స్వచ్ఛ భారత్‌పై వ్యాసరచన తదితర పోటీల్లో పాల్గొన్నవారికి కూడా ప్రశంసాపత్రాలు అందిస్తారు.

గురు బోధ



ప్రకృతి ప్రియుడు గణపతి

రుద్రపాక శివ శ్రీనుశర్మ, అర్చకులు

"ఆది దేవుడైన గణపతి దేవుడు ప్రకృతి ప్రియుడు. ప్రకృతిలో లభించే పత్రిని ఆయన పూజకు ఉపయోగిస్తాం. తద్వారా ప్రతీఒక్కరూ తమ చుట్టూ ఉండే పరిసరాలను పర్యవేక్షించుకోవాలనే భావన పెంపొందుతుంది. భగవంతుడుకి మనం ప్రసాదాన్ని భక్తితో సమర్పించాలనేది గణపతిపూజ విశిష్టత. మట్టి వినాయకుడిని పూజించడం వల్ల విశిష్ట ఫలితాలు పొందవచ్చు."

● నిడమర్రు

వైసీపీ నేతపై హత్యాయత్నానికి ఖండన

గణపవరం: నంద్యాలలో వైసీపీ నేత చక్రపాణిరెడ్డిపై హత్యాప్రయత్నాన్ని గురువారం గణపవరంలో సమావేశమైన వైసీపీ నేతలు ఖండించారు. ప్రభుత్వం హత్యారాజకీయాలను అణచివేయడంలో ఘోరంగా విఫలమవుతుందని గణపవరం, నిడమర్రు మండల వైసీపీ అధ్యక్షులు దండురాము, సంకుసత్యకుమార్‌లు ఆరోపించారు. చక్రపాణిరెడ్డిపై హత్యాప్రయత్నాన్ని ఖండించాలన్నారు.

సినిమా గైడ్

గణపవరం :	
మహాలక్ష్మి	ఆనందో బ్రహ్మ
కుమారి	అర్జున్
భీమడోలు :	
శ్రీనివాస	జయ జానకి నాయక



ఉంగుటూరులో గణేశ్ విగ్రహాన్ని తరలిస్తున్న యువకులు



గణపవరంలో పూజా సామగ్రి అమ్మకాలు



నారాయణపురంలో మట్టి ప్రతిమలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

గణనాథుడి పూజకు వేళాయె

గణేశ్ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు
ఆకాశాన్నంటిన పూజా సామగ్రి ధరలు
మట్టి వినాయక ప్రతిమలకు పెరిగిన ఆదరణ

ఉంగుటూరు: మండలంలో వినాయకచవితి ఏర్పాట్లకు వేదికలు సిద్ధమవుతున్నాయి. నారాయణపురంలో గణపతి వర్తకసంఘం ఆధ్వర్యంలో, కైకరం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో జరిగే వినాయకచవితి ఉత్సవాలకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద ప్రతిమలు ఏర్పాటుచేయడంతోపాటు స్వామివారికి నిత్యపూజలు నిర్వహిస్తారు. అన్నిగ్రామాల కూడాళ్ళలో వినాయకచవితి ఏర్పాట్లకు విద్యార్థులు, యువకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసందర్భంగా ప్రతీరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయా నిర్వాహక కమిటీలు తెలిపాయి.

గణపవరం: గణపవరం మార్కెట్‌లో వినాయకచవితి సందడి చోటుచేసుకున్నది. మార్కెట్‌లో పూజా సామగ్రిని కొనుగోలు చేసేందుకు ప్రజలు, పిల్లలు భారీగా మార్కెట్‌కు తరలి వచ్చారు. గణపవరం మార్కెట్‌ల్లో ముఖ్యంగా పత్రి, బత్తాయి, మారేడు, వెలగకాయలు, జొన్నపొత్తులు, కలవ పూలు పెద్దఎత్తున కొనుగోలుచేశారు. అరటిపండ్లు, పూల దుకాణాలు కిటకిటలాడాయి. కలవపూలను గత నాలుగురోజుల నుంచి మారుమూల గ్రామాల నుంచి సేకరించి హైదరాబాద్ టూరిస్ట్ బస్సుల్లో రవాణా చేశారు. గణపవరం సెంటర్ కూడలిలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నల్లిరవి మట్టివిగ్రహాలు వాడాలని అవగాహన కల్పించారు.

భీమడోలు :
వినాయక చవితి ఉత్సవాలకు మండలంలో ఆలయాలు ముస్తాబయ్యాయి. చవితి వేడుకలను నిర్వహించేందుకు భీమడోలు, గుండుగొలను, పూళ్ళ, కొల్లేరు గ్రామాల్లో వీధివీధినా ప్రత్యేక అలంకరణలతో గణనాథుడి ఉత్సవాలు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. చవితి పూజలు నిర్వహించేందుకు పత్రి, పూజా సామగ్రి ధరలు ఆకాశాన్నంటాయి.



మట్టి వినాయకుడి ప్రతిమలు తయారు చేస్తున్న సాధనా స్కూల్ విద్యార్థులు

నిడమర్రు: గణపతి ఉత్సవాలకు మండలం ముస్తాబైంది. యువకులు చందాలు వేసుకుని 5అడుగుల నుంచి 15అడుగుల వరకు వినాయకుడి విగ్రహాలను తమ ప్రాంతాల్లో నెలకొల్పి గణపతి నవరాత్రులు చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈసంవత్సరం మండలంలోని ప్రత్యేకంగా పెదనింద్రకొలనులో 15 అఉడుగల విగ్రహం నెలకొల్పుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. చానమిల్లిలో ఎప్పటిలాగే ప్రత్యేకంగా కుంకుడికాయలతో గణపతి విగ్రహాన్ని తయారు చేశారు. శుక్రవారం వినాయకచవితి సందర్భంగా మార్కెట్‌లో పూజా సామగ్రి, పత్రి ధరలు ఆకాశాన్నంటాయని భక్తులు వాపోతున్నారు..

మట్టి వినాయక విగ్రహాల ప్రదర్శన

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం నారాయణపురం జిల్లాపరిషత్‌పాఠశాలలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపేరుతో మట్టివినాయకులను తయారు చేశారు. వివిధ ఆకృతుల్లో తయారుచేసిన విగ్రహాలను ఈ సందర్భంగా పాఠశాలలో ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి, లైబ్రేరియన్ దుర్గాప్రసాద్, సిహెచ్ శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిడమర్రు: వినాయక చవితి రోజు మట్టి వినాయకుడిని పూజించాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని సాధనా స్కూల్‌డైరెక్టర్ వెంకటేశ్వరరావు (బాబు) అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో మట్టి గణపతి ప్రతిమలు తయారుచేసే పద్ధతి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యకమిటీ సభ్యులు నడింపల్లి అనిల్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

వంతుల వారీగా తాగునీటి సరఫరా

రెండు ప్రాంతాల సమస్యకు పరిష్కారం



అధికారులతో చర్చిస్తున్న టీడీపీ నేత లచ్చిరాజు

గణపవరం: గణపవరంలోని ఇందిరమ్మకాలనీ వాసులకు చిన్నరామచంద్రపురం ప్రజలకు వివాదాస్పదంగా మారిన తాగునీటి సమస్యకు తెరపడింది. గురువారం చిన్నరామచంద్రపురంలోని లక్ష్మీదేవి ఆలయం వద్ద రెండు ప్రాంతాల వారితో సమావేశం నిర్వహించారు. ఈ ఉమ్మడి సమావేశంలో ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ హరినాధరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి వై.కిషోర్, టీడీపీ జిల్లాఉపాధ్యక్షులు నంద్యాల మదన్‌మోహన్ లచ్చిరాజు, మండలపరిషత్ ఉపాధ్యక్షులు సరిపల్లె శ్రీనివాసరాజు, ఎంపీటీసీలు ఉన్నమట్ల సునీత తదితరులు పాల్గొన్నారు. ఇటీవల ఇందిరమ్మకాలనీలోని ఓవర్‌హెడ్‌ట్యాంకు నుంచి చిన్నరామచంద్రపురం వాసులకు పంచాయతీ ఏర్పాటు చేస్తున్న పైపులైన్ ద్వారా నీటిసరఫరాను అడ్డుకున్నారు. తమకు తాగునీటి సమస్య ఏర్పడుతుందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రెండు ప్రాంతాలవారు ఆందోళనలు చేశారు. దీనితో ఉభయ ప్రాంతాల వారితో సమావేశమై వంతులవారీ విధానంగా పూర్తిస్థాయిలో తాగునీటిని ఇస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో సమస్య పరిష్కారమైంది.



బస్సుపాస్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

బస్‌పాసులు పంపిణీ

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం రాచూరు గ్రామంలో దాత మందా శ్రీనివాసరెడ్డి ఆర్థికసాయంతో 102మంది విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కెవి రమణ, ఆర్టీసీ తరపున దొంతల విజయ్‌కుమార్, దాత మందా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాల ర్యాలీ



భీమడోలు జంక్షన్‌లో స్కూల్స్ యాజమాన్యల మానవహారం

భీమడోలు : భీమడోలులో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ర్యాలీ నిర్వహించాయి. గ్రామంలో ప్రధాన రహదారుల గుండా పాదయాత్ర చేపట్టి తమ డిమాండ్‌లను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. భీమడోలు జంక్షన్‌లో ఈ మేరకు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు, ద్వారకాతిరుమల, నల్లజర్ల జోన్‌లకు సంబంధించిన విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నాయి.

పాపోలు ఫౌండేషన్ వితరణ

నిడమర్రు: అడవికొలను నెం.2 ప్రాథమిక పాఠశాల ఆవరణలో పాపోలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సుమారు రూ.6వేలు విలువైన నోట్‌పుస్తకాలు, డైరీలు, చాపలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి చించినాడ సత్యకుమార్, ఎంఈవో నరసింహమూర్తి, ప్రధానోపాధ్యాయులు మద్దావెంకటరత్నం, ఎస్‌ఎంసీ చైర్మన్ బి. శ్రీను, ఉపాధ్యాయులు పావనీ, లక్ష్మీదుర్గ, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ఉంగుటూరు: ఈనెల 26న చేబ్రోలులో మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పీఎంపీ వైద్యులు కోలా పూరి ప్రసాద్ తెలిపారు. స్థానికంగా ఉండే ప్రజలంతా ఈ ఉచిత ఈసీజీ, గుండెవ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రేషన్ సమస్యలు పరిష్కరించాలి

గణపవరం: చౌక దుకాణాల్లో అన్నిరకాల సరుకులు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని గణపవరం మండల ఆహార సలహాకమిటీ సభ్యులు కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ రేషన్‌షాపుల్లో వేలిముద్రలు పడకపోవడం, రేషన్‌షాపుల్లో నగదు చెల్లిస్తున్నా బ్యాంకు అకౌంట్‌ల్లో నగదు కట్‌అవుతున్నట్లు మేసేజ్‌లు వస్తున్నాయన్నారు. బియ్యంతో పాటు పప్పులు,ఆయిల్,పంచదార అన్ని సరుకులు ఇవ్వాలన్నారు. సమావేశంలో సివిల్‌సప్లై డిటి సాయికృష్ణ, ఆర్‌ఐ సంధ్యాకుమారి, ఏసీటీవో ప్రసాద్, ఎంఈవో పి.శేషు తదితరులు పాల్గొన్నారు.